


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం  : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

26-6-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 147 పేజీలు: 12 వెల: 6.50


జులైలో రష్యా పర్యటనకు ప్రధాని మోడీ

అమెరికాలో బద్దలైన డ్యామ్: నాలుగు రాష్ట్రాల్లో వరదలు

5లో





మంగళవారం కుప్పంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబు, హాజరైన అశేష ప్రజానీకం

# రాష్ట్రాన్ని గాడిలో పెడతా

## అమరావతిని నం.1సిటీ చేస్తా
## ఒకేసారి 150 అన్నక్యాంటీన్లు తెరుస్తాం
## కూటమి విజయం చరిత్రాత్మకం
## కుప్పం బహిరంగసభలో సీఎం చంద్రబాబు

**కుప్పం, జూన్ 25 ప్రభాతవార్త :** ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజల కోసం తాను ఏకష్టమైనా పడతానని, రాష్ట్రాన్ని గాడిలో పెడతానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా సిఎం చంద్రబాబునాయుడు మంగళవారం కుప్పం బస్టాండులో జరిగిన భారీ బహిరంగసభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజలు తమకు ఇచ్చింది అధికారం కాదని, బాధ్యత అన్నారు. అరాచక పార్టీ వైఎస్సార్సీని ఇంటికి పంపేందుకు తెదేపా, జనసేన, బిజెపిలు జట్టుకట్టి కలసి పోరాడామని ఎన్డీయేలో భాగస్వామ్యమై రాష్ట్ర ప్రజల భవిష్యత్తు రాయబోతున్నామన్నారు. 2024 ఎన్నికలు చరిత్రాత్మకమన్నారు. రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం వచ్చిందని 57శాతం ఓట్లతో వార్ వన్‌సైడ్ అయిందన్నారు. ఉద్యోగులు, మహిళలు పెద్ద ఎత్తున ఓట్లేశారన్నారు. 164మంది ఎమ్మెల్యేలు, 21మంది ఎంపిలు వైఎస్సార్సీని చిత్తుచిత్తుగా ఓడించారన్నారు. అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశ విదేశాలనుంచి వచ్చి ఎన్ఆర్ఐలు తమ సొంత డబ్బులు ఖర్చుపెట్టుకుని తమను గెలిపించారన్నారు.ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం >>2

# తప్పని పోటీ

## లోక్‌సభ స్పీకర్ బరిలో ఇద్దరు

### ఎన్డీయే: ఓం బిర్లా, విపక్షం: కె.సురేష్

## ఎన్నిక నేడే

### ఏకగ్రీవ ఎన్నికను అంగీకరించని విపక్షం
### విపక్షాల డిప్యూటీ స్పీకర్ డిమాండ్‌ను తిరస్కరించిన ఎన్డీయే



ఓంబిర్లా



కె.సురేష్

**న్యూఢిల్లీ,జూన్ 25:** దశాబ్దాల పార్లమెంటరీచరిత్రలో మొదటిసారిగా స్పీకర్ పదవికి జరిగే ఎన్నికలో పోటీజరుగుతోంది. ఇండియా కూటమి ఎన్డీయే కూటమి నేతలమధ్య జరిగిన చర్చలు విఫలం కావడంతో ఇండియా కూటమి స్పీకర్ పదవికిపోటీ చేయాలని నిర్ణయించింది. వరుసగా ఎని మిదిసార్లు ఎంపిగా గెలిచిన కేరళ దళితనేత మావెలికార ఎంపి కోడికున్నిల్ సురేష్ మంగళవారం తన నామినేషన్‌ను దాఖలుచేసారు. ఎన్డీయే తరపున 2019లో స్పీకర్‌గా పనిచేసిన ఓంబిర్లాయే మళ్లీ తన నామినేషన్ దాఖలు చేసారు. బిర్లా స్పీకర్ ఎన్నిక 26వ తేదీ జరుగుతుంది. ఏకగ్రీవంగా ఎన్నిక చేయాలన్న ఎన్డీయే కూటమి కృషికి ఇండియా కూటమి ఈసారి అడ్డుకట్టవేసింది. సురేష్‌ను పోటీకి దించడంద్వారా స్పీకర్ ఎన్నికలో పోటీ అనివార్యం అని స్పష్టం చేసింది. స్పీకర్ అభ్యర్థిగా ఓంబిర్లా నామినేషన్ సమయంలో హోంమంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఇతర కేంద్ర మంత్రులు వెంటరాగా దాదాపు పదిసెట్ల నామినేషన్ దాఖలు చేసారు. అలాగే ఇండియా కూటమి అభ్యర్థి సురేష్ మూడుసెట్ల నామినేషన్లు వేసారు. అయితే బిజెపి ఆధ్వర్యంలోని కూటమి మెజార్టీ ఉండటంతో బిర్లా విజయం స్పష్టమయినదే అయినప్పటికీ పోటీచేయాలని నిర్ణయించింది. ఎన్డీయే కూటమికి 293 స్థానాలుండగా ఇండియా కూటమికి 232 స్థానాలున్న సంగతి తెలిసిందే. అందువల్లనే ఇపుడు ఎన్డీయే అభ్యర్థి గెలుపు లాంఛనమేనని తేలింది. అయినప్పటికీ రాజ్యాంగ బద్ధంగా తమకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలని ఇండియా కూటమి డిమాండ్‌చేసింది. చిట్టచివరి నిమిషం వరకూ వేచి చూసామని, అయితే ఎలాంటి స్పందన రాలేదని అందువల్లనే పోటీచేయాల్సి వస్తోందన్నారు. నామినేషన్లు దాఖలు చేసిన తర్వాత సురేష్ మాట్లాడుతూ ఈ నిర్ణయం తనది కాదని, పార్టీ హైకమాండ్ చెప్పినట్లు నడుచుకుంటానని తెలిపారు. డిప్యూటీ స్పీకర్‌పదవి విపక్షానికిఇచ్చే సాంప్రదాయం కొనసాగుతోంద,ఇ అయితే బిజెపి ఇందుకు సిద్ధంగా లేదని అన్నారు. 11.50 గంటలవరకూ వేచి చూసామని ఎలాంటి స్పందన రాలేదని అందువల్లనే పార్టీ ఆదేశం మేరకు నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి పియూష్‌గోయల్ మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్‌పదవిని విపక్ష పార్టీకి ఇవ్వాలన్న సాంప్రదాయం ఎక్కడా లేదని గతంలో ఎప్పుడూ జరగలేదని విపక్ష ఆరోపణను >>2

# ఉద్యోగులు నా కుటుంబసభ్యులే

## దేశం మెచ్చేలా పంచాయతీరాజ్ వ్యవస్థకు సొబగులు, ఉద్యోగసంఘ నేతలతో డిప్యూటీ సిఎం పవన్ భేటీ

**అమరావతి, జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతదేశం మెచ్చేలా, జాతి మొత్తం ఆంధ్రప్రదేశ్‌వైపు తిరిగి చూసేంత అద్భుతంగా రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థను తీర్చిదిద్దాలనే లక్ష్యంతోపని చేద్దామని, దీనికి తాను కంకణబద్ధుడినై పనిచేస్తానని డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ అన్నారు. నా ఒక్కడి వల్లనే ఈ మహాక్రతువు పూర్తికాదని, ఉద్యోగుల సహకారం, సూచనలు నాకు చాలా అవసరం అని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలు పతనం అయ్యాయని, వాటిని తిరిగి గాడిలోపెట్టటం సాధారణ విషయం కాదన్నారు. అయినా ప్రజలకు ఉపయోగపడేలా వ్యవస్థలను మళ్లీ జీవంపోసేలా బలమైన సంకల్పంతో పని చేస్తానని ఉద్ఘాటించారు. మంగళవారం తన నివాసంలో డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖలకు చెందిన ఉద్యోగసంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలు అందించారు. శాఖల్లోని సమస్యలు, గత ప్రభుత్వంలో రావాల్సిన బకాయిలు, వారి పదోన్నతులు, ఇతర శాఖాపరమైన అంశాలను పూర్తిస్థాయిలో పవన్‌కళ్యాణ్‌కు నివేదించి, వాటి వివరాలను ప్రత్యేకంగా తెలియజేశారు. వీటిని ఆసాంతం విన్న డిప్యూటీ సిఎం పవన్ వాటిని ప్రత్యేకంగా నోట్ చేసుకున్నారు.

వ్యవస్థలను ఎంత తీవ్రంగా దెబ్బతీశారో శ్వేత పత్రాల ద్వారా వెల్లడిస్తామని తెలిపారు. వినతి పత్రాలను స్వీకరించిన అనంతరం పవన్ మాట్లాడారు. గత ప్రభుత్వం పాలనలో రాష్ట్రాన్ని ఎంత తీవ్రంగా దెబ్బతీశారనేది, వ్యవస్థలను ఎంత నాశనం చేశారనే విషయాలను కీలక శాఖల్లోని వాస్తవాలను ప్రజల ముందుపెట్టేందుకు శాఖ వారీగా శ్వేతపత్రాలు విడుదల చేస్తామని అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలోవిప్లవాత్మక మార్పులు తీసుకురావటానికి అహర్నిశలు కృషిచేస్తామని అన్నారు. ఎంతో ఇష్టంతోనే ఈ కీలకమైన శాఖలను తీసుకున్నానని, వ్యవస్థ మొత్తం అద్భుతంగా పనిచేసేలా ముందుకు తీసుకెళ్తానని అన్నారు. సరైన నాయకత్వం లేకపోతే వ్యవస్థలు ఎలా నాశనం అవుతాయో గత ప్రభుత్వం పాలకులు ప్రజలకు స్పష్టంగా తెలియజేశారని అన్నా రు. మళ్లీ వ్యవస్థలను గాడిలోపెట్టేందుకు అవి పూర్తిగా ప్రజల కోసం పనిచేసేలా తయారు చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేద్దామని అన్నారు.

**వింటాను.. ఆలోచిస్తాను. పరిష్కారం చూపుతాం:** ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని, వారికి తాను ప్రత్యేకంగా గౌరవం ఇస్తానని డిప్యూటీ సిఎం పవన్ పేర్కొన్నారు. నేను ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకునే అని, మీ సమస్యలన్నీ నాకుతెలుసు అని అన్నారు. ఒకటో తేదీన జీతం రాకపోతే ఎంతకష్టమో కూడా అర్థం చేసుకోగలను అని అన్నారు. నేను ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాత్రికి రాత్రి అద్భుతాలు చేసేస్తానని అని చెప్పనని,ఉద్యోగుల వేదన వింటానని, వారి సూచనలను స్వీకరి >>2



మంగళవారం డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను కలిసిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు

# టెట్‌లో 58.4% మందికి అర్హత

## త్వరలోనే మరో టెట్: మంత్రి లోకేష్



**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ టెట్ ఫలితాలను రాష్ట్ర మానవ వనరుల అబివృద్ధిశాఖా మంత్రి నారా లోకేశ్ విడుదల చేసారు. ఈ పరీక్షలో క్వాలిపై అయిన వారికి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.మెగా డీఎస్సీకి టెట్ అర్హత, 20శాతం వెయిటేజీ ఉండటంతో రాష్ట్ర వ్యాప్తంగా 2.35లక్షల మందికిపైగా అభ్యర్థులు వీటి కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూసారని నారాలోకేష్ తెలిపారు. తమ ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీకి సన్నద్ధమవుతున్న అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు.ఈ టెట్‌లో అర్హత సాధించని వారు నిరాశకు లోనుకావొద్దన్నారు.వీరంతా కొత్తగా బీఈడీ,డీఎడ్ పాసైన అభ్యర్థులతో పాటు అతి త్వరలోనే నిర్వహించబోయే టెట్‌కు ,మెగా డీఎస్సీ దరఖాస్తు చేసుకొవచ్చని లోకేశ్ సూచించారు.ఫిబ్రవరి 27నుంచి మార్చి >>2



## జులై 3వ వారంలో అసెంబ్లీ

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జూలై మూడవ వారంలో జరుగున్నాయి,ఇందుకు సంబంధించి వివిధ ప్రభుత్వరంగ సంస్థల నుంచి కీలక సమాచారాన్ని ప్రభుత్వం అధికారుల నుంచి తీసుకుంటుంది.16వ అసెంబ్లీ తొలి సమావేశాలు రెండు రోజుల పాటు ఇటీవల జరిగాయి.ఈ సమావేశాల్లో శాసనసభ్యుల ప్రమాణ స్వీకారం. >>2

## ప్రతిపక్ష హోదా కల్పించండి

### స్పీకర్‌కు జగన్ లేఖ



**విజయవాడ,జూన్25, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో తమ పార్టీకి ప్రతిపక్షహోదా కల్పించాలంటూ వైఎస్సాఆర్ కాంగ్రెస్ అధ్యక్షుడు,మాజీ సీఎంజగన్ స్పీకరు అయ్యన్నపాత్రుడికి లేఖ రాసారు. ప్రతిపక్ష హోదా ఉన్నప్పుడే సభా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చట్టబద్ధ భాగస్వామ్యం ఉంటుందన్నారు.ఈ విషయాన్ని స్పీకరు పరిశీలించాలన్నారు. అసెంబ్లీ ప్రమాణ స్వీకారకార్యక్రమం జరిగిన >>2

# అమరావతిలో అభివృద్ధి పనులు వేగవంతం



## మంత్రి పి.నారాయణ

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి ప్రాంతంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. దాదాపు పూర్తయ్యే స్థితిలో ఆగిపోయిన పనులు వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు.ఇటీవల ఈ ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పర్యటించినట్లు తెలిపారు.ఎక్కడ ఏయే స్థితిలో అభివృద్ధి పనులు ఆగాయో గుర్తించామన్నారు.ఆయన మంగళవారం మీడియాకు విడుదల చేసిన సమాచార పత్రంలో జ్యుడిషియల్, ఐఏఎస్ అధికారుల నివాస భవన నిర్మాణాల పూర్తికి ఇంజినీర్లతో అంచనా వేయిస్తున్నామన్నారు.ఇప్పటికే ఆ దిశలో అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అసంపూర్తిగా నిలిచిపోయిన భవన నిర్మాణాలను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేవించినట్లు వెల్లడించారు. అంచనాలు పూర్తయ్యాక సీఎంతో మరోసారి సమావేశమై పనులు ప్రారంభిస్తామని >>2

# వలంటీర్ల రాజీనామాలపై కౌంటర్ దాఖలు చేయండి

## ప్రభుత్వం, ఇసికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ వాలంటీర్లు తమ వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలపై దాఖలైన వ్యాజ్యంలో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ), రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.వాలంటీర్ల రాజీనామాలను ఆమోదించవద్దంటూ ఏపీ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంలో రాష్ట్ర హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణ మోహన్ ఉత్తర్వులిచ్చారు.తదుపరి విచారణను జులై 22కు వాయిదా వేసినట్లు ప్రకటించారు. ఏపీలో మే 13న పోలింగ్ ముగిసే వరకు వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలను ఆమోదించకుండా రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసేలా ఈసీని ఆదేశించాలని కోరుతూ భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ అధ్యక్షుడు రామ చంద్రయాదవ్ ఏప్రిల్ 22న >>2

# ప్రతి ఎకరానికి నీరందాలి

## రాష్ట్ర జలవనరుల అభివృద్ధిశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

### రైతాంగానికి మేలుజరిగేలా అత్యవసర పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టండి
### జలవనరుల శాఖ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం



**సచివాలయం,జూన్ 25,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వ్యవసాయానికి సంబంధించి సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పంట కాల్వల శివారు ప్రతి ఎకరానికి నీరు అందేలా అధికారులంటూ క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.ప్రస్తుత వర్షాకాలంలో ముంపు సమస్య ఎదురు కాకూడదన్నారు.అన్నదాతకు మేలు జరిగేలా కాల్వలు,డ్రైన్లలో అవసరమైన ప్రక్షాళన పనులను యుద్ధప్రాతిపదికన 10రోజుల్లో మొదలు పెట్టేలా సమాయత్తం కావాలన్నారు. సచివాలయంలో మంగళవారం మంత్రి తన చాంబర్‌లో జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్,సలహాదారులు ఎం.వేంకటేశ్వరరావు, ఇంజనీర్ ఇన్ చీఫ్ నారాయణరెడ్డిలతో కలసి శాఖకు సంబంధించిన ఉన్నత ఇంజినీరింగ్ అధికారులు,అన్ని జిల్లాల ఎస్ఈలతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షచేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్ళ ప్రభుత్వ నిర్ ్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు,కాల్వలు,డ్రైన్లు, ఏటి గట్లు వంటి పనులు అస్తవ్యస్తంగా తయారయ్యా యన్నారు.ఆనాడు ఎన్టీ రామారావు,నేటి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నీటి పారుదల శాఖకు అధిక ప్రాధాన్యతనిస్తూ పరిపాలన సాగించార న్నారు.ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎలాంటి కష్టనష్టాలు ఎదురుకాకుండా పంట కాల్వలు, మురుగు, డ్రైన్లలో ప్రక్షాళన పనులు 10రోజుల్లోగా చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధంచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రధానంగా తూటు, గుర్రపు డెక్క, మట్టి తొలగింపు పనులు చేపట్టాలన్నారు. ఈ ఏడాది ఈ పనులు చేపట్టాలంటే ఏప్రిల్ నాటికే ప్రతిపాదనలు,మేనెలలో టెండర్లు ఖరారు జరిగితే వేసవిలో పనులు జరిగి ఉండేవని, వీటిపై ఎందుకు దృష్టిపెట్టలేదని అధికారులను మంత్రి ప్రశ్నించారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చిన్నపాటి వర్షానికి వేలాదిఎకరాల పంట పొలాలు ముంపుకు గురై రైతాంగం ఆర్థికంగా నష్ట పోయిందన్నారు. ఏటిగట్లు బలహీన ప్రాం తాల్లో అవసరమైన సామాగ్రిని సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు.రాష్ట్రంలో పోలవరంతోపాటు ఇతరప్రాజెక్టులు,ఎత్తిపోతల పథకాలు గత ప్రభుత్వ నిర్లక్ష్యంవలన విధ్వంసానికి గురయ్యాయన్నారు. ప్రధానంగా అన్నమయ్య, ఫిం >>2



# విపక్షనేతగా రాహుల్

## ఖర్గే నివాసంలో భేటీ అయిన ఇండియా కూటమి నేతలు

**న్యూఢిల్లీ,జూన్ 25:** లోక్‌సభలో విపక్షకూటమి నేతగా రాహుల్‌గాంధీని ఇండియా కూటమి ఎంపిక చేసింది. కూటమి నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీనేత సోనియాగాంధీ, ప్రొటెం స్పీకర్ భర్తృహరి మెహతాబ్‌కు లేఖద్వారా పంపించినట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కెసి వేణుగోపాల్ తెలిపారు. అంతకుముందు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే నివాసంలో ఇండియా >>2



మంగళవారం న్యూఢిల్లీలో ఖర్గే నివాసంలో జరిగిన ఇండియా కూటమినేతల భేటీ

# తప్పని పోటీ

>> తిప్పికొట్టారు. నామినేషన్ల దాఖలుకు మధ్యాహ్నం వరకూ మాత్రమే గడువు ఉండటంతో బిజెపి విపక్ష నేతలతో చర్చలుప్రారంభించింది. ఏకాభిప్రాయంతో స్పీకర్‌గా ఓం బిర్లాను ఎన్నికచేసేందుకు కృషిచేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు ఈ బాధ్యతలతో ముందుకెళ్లారు. ఇండియా బ్లాక్ నాయకులను కలిసి చర్చించారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఏకాభిప్రాయంకోసం సంప్రదింపులు జరిపారు. అయితే డిప్యూటి స్పీకర్ పదవి తమకు ఇవ్వాలని పట్టుబట్టారు. మళ్లీ నిర్ణయం చెపుతామని ఫోన్ పెట్టేసిన రక్షణమంత్రి మళ్లీచేయలేదని అందుకే నామినేషన్ వేసామన్నారు. సభలో మంచి సాంప్రదాయం కోసం డిప్యూటి స్పీకర్ పదవిని ప్రతిపక్ష ఎంపికి ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. మోడీ రెండోసారి ప్రభుత్వంలో ఈపోస్టును భర్తీచేయలేదు. బిజెపి మిత్రపక్షం ఎఐఎడిఎంకె ఎంపి తంబిదురైకి ఈ పదవిని కట్టబెట్టింది. అయితే ఈసారి బిజెపికి విపక్ష నేతలతో జరిగిన సమావేశం ఆశించిన ఫలితాలివ్వలేదు. ఇండియా కూటమి నేతలు మాత్రం బిర్లా అభ్యర్థిత్వాన్ని మద్దతిచ్చేందుకు తాము సిద్ధమేనిన అయితే తమకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలని షరతు విధించింది. ఇండియా కూటమి డిమాండ్‌కు బిజెపి సిద్ధంగా లేదని అందువల్లనే డిప్యూటీ స్పీకర్‌పై నిర్ణయాన్ని తర్వాత ప్రకటిస్తామని చెప్పడంతో ఇక పోటీ అనివార్యం అయింది. ఏకాభిప్రాయ సాధనకు ఎన్డీయే కట్టుబడి కృషిచేసిందని, అయితే విపక్ష రాజకీయాల్లో ఒత్తిడి పెరిగిందని సీనియర్‌నేతలు అన్నారు. కాంగ్రెస్‌పార్టీలో కెసి వేణుగోపాల్; తమిళనాడు డిఎంకెనుంచి టిఆం బాలులు డిప్యూటి పదవిపై పట్టుబట్టారని తెలుస్తోంది. అయితే బిజెపి ఇందుకు విముఖత వ్యక్తంచేసింది. విపక్షంలో చిత్తశుద్ధిలేదని ఏకాభిప్రాయసాధనకు కలిసి రాలేదని ఆరోపించారు.

**పోటీపట్ల తృణమూల్ కాంగ్రెస్ అసంతృప్తి**

లోక్‌సభ స్పీకర్ పదవికి కాంగ్రెస్ పోటీచేయడంపై తృణమూల్ కాంగ్రెస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. స్పీకర్ పదవికి పోటీ చేయాలన్న అంశంపై ఇండియా కూటమి తమను సంప్రదించలేదని, ఏకపక్షంగా సురేష్ చేత నామినేషన్ దాఖలుచేయించిందని, ఈనిర్ణయంపై ఎలా స్పందించాలో పార్టీహైకమాండ్ నిర్ణయిస్తుందని పార్టీ ప్రకటించింది. మమ్మల్ని ఎవ్వరూ సంప్రదించలేదు. ఎలాంటి చర్చలు జరపలేదు. దురదృష్టవశాత్తూ ఏకపక్షంగా నిర్ణయించారని పార్టీ ఎంపి అభిషేక్ బెనర్జీ అన్నారు. లోక్‌సభలో రాహుల్ గాంధీతో మాట్లాడుతున్న అభిషేక్ ఈ విషయమై మాత్రం చర్చించలేదనిచెప్పారు. బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తృణమూల్‌కాంగ్రెస్‌కు ఇటీవలికాలంలో ఇండియా కూటమితో అంతంతమాత్రంగానే సత్సంబంధాలు కొనసాగుతున్నాయి. బెంగాల్ ఎన్నికల్లో సీట్ల పంపకం విషయంలో ఏర్పడిన తేడాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చేందుకు బయటినుంచి మాత్రమే మద్దతిస్తామని ప్రకటించారుకూడా. ఇపుడు అదే వైఖరి స్పీకర్ ఎ న్నికలో కూడా కొనసాగుతోంది. తృణమూల్‌కాంగ్రెస్‌ను సంప్రదించకపోవడంపై టిఎంసి అసంతృప్తితో ఉన్నట్లు నేతలు పేర్కొన్నారు.

# రాష్ట్రాన్ని గాడిలో పెడతా

>> చేస్తే ఇదే గతి పడుతుందని పేర్కొన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రాన్ని దోచుకుని నాశనం చేశారన్నారు. అలాంటి ఐదేళ్ల తన రాజకీయ జీవితంలో ఎన్నడూ చూడలేదని పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనలో అరాచకాలు, రౌడీయిజం, దోపిడీలు చేశారని చివరకు తనను సైతం జైలులో పెట్టారన్నారు. తాను ఏ తప్పు చేయలేదని తాను ఎవరికీ భయపడేది లేదన్నారు. తనకు ఎవరిపై కోపం లేదన్నారు.

**కష్టాలు ఉన్నాయని పారిపోను.. మనో సంకల్పంతో ముందుకెళ్తా :** వైఎస్సార్సీ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిందని అప్పులు విపరీతంగా ఉన్నాయని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మోయలేని భారం ఉందని అయితే కష్టాలు ఉన్నాయని తాను పారిపోనని మనో సంకల్పంతో ముందుకు వెళ్తానని పేర్కొన్నారు. వివిధ ప్రభుత ్వ శాఖల్లో అప్పుల వివరాలు తీస్తున్నామని ఆర్థికస్థితిగతులు, పోలవరం, సాగునీటి రంగం, అమరావతి, మద్యం విక్రయాలు, మైనింగ్ తదితరాలపై ఏడు శ్వేత పత్రాలను త్వరలోనే విడుదల చేస్తామన్నారు. ఇచ్చిన మాట మేరకు సిఎంగా మొదటి సంతకం 16347 పోస్టుల భర్తీకై మెగా డిఎస్సీ నిర్వహణకోసం పెట్టానన్నారు. తొందరలోనే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. అలాగే పెన్షన్లను పెంచామని జూలై 1వతేది రాష్ట్రంలో ఉన్న 65.35లక్షల మందికి 7వేల రూపాయలు పెన్షన్ సొమ్మును సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటింటికేపంపిణీ చేస్తామని పేర్కొన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అమలు చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఓ కుట్ర అని రైతుల భూములపై జగన్ వేసుకున్న బొమ్మలుతీసేసి పాసు పుస్తకాలు అందిస్తామన్నారు.రాష్ట్రంలో గంజాయి సాగుపై ఉక్కుపాదం మోపుతామని పేర్కొన్నారు.

**సూపర్‌సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తా :** సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తానని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. రాజధాని నగరం అమరావతిని నెంబర్‌వన్ సిటీ చేస్తానన్నారు. వైష్ణవి అనే యువతి ఎకరా పొలం అమ్మి 25లక్షలు అమరావతి నిర్మాణంకు విరాళంగా అందించిందని మంచి బ్రతికే ఉందనేందుకు ఇది నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ఒకేసారి 150 చోట్ల అన్న క్యాంటీన్లను అతిత్వరలో ప్రారంభిస్తామని ముమ్ముందు వాటి సంఖ్య మరింత పెంచుతామన్నారు. రాష్ట్ర ప్రజల ఆదాయం పెంచే బాధ్యత తనది అన్నారు. ప్రజల కోసం తాను కష్టపడతానని, తాను సాధారణ వ్యక్తిగా ఉంటానని పేర్కొన్నారు. ప్రపంచంలో తెలుగుజాతి పిల్లలు నెంబర్‌వన్‌గా ఉండాలనేది తమ ఆకాంక్ష అన్నారు. 1997లో తాను తెచ్చిన డ్వాక్రా సంఘాలు దేశానికే ఆదర్శమయ్యాయన్నారు. ఆడపిల్లల్ని ఆర్థికంగా పైకి తెచ్చి ప్రపంచానికే ఆదర్శం చేస్తానన్నారు. రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉండాలన్నదే తన ఆలోచన అన్నారు. ప్రజల కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమేనన్నారు. ఎన్డీయే గెలుపుకు యువత విశేషంగా కృషి చేసిందన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనదేనన్నారు. తాను నిత్య విద్యార్థిని అని మంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తానని పేర్కొన్నారు. కాగా జోరు వానలోను సిఎం చంద్రబాబునాయుడు తన ప్రసంగం కొనసాగించగా ప్రజలు సైతం అంతే ఉత్సాహంలో వర్షంలో తడుస్తూనే సిఎం ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, థామస్, భానుప్రకాష్, గురజాల జగన్మోహన్, ఆదిమూలం, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేతలు గౌనివారి శ్రీనివాసులు, డా॥ సురేష్‌బాబు, గోపీనాథ్, మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, సికె బాబు, గాంధీ, చల్లాబాబురెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు సిఆర్ రాజన్ తదితరులు పాల్గొన్నారు.

# టెట్‌లో 58.4% మందికి అర్హత

>>6వరకు నిర్వహించిన టెట్‌కు 2,35,907 (88.90 శాతం) రాసారు. రెండు ప్రశ్నా పత్రాలుగా నిర్వహించిన ఈ పరీక్షల్లో 1,37,904 (58.4) శాతం మాత్రమే అర్హత సాధించినట్లు అధికారులు వెల్లడించారు. పేపర్-1ఎ(ఎస్జీటీ రెగ్యూలర్)కు 1,13,296 మంది హాజరయ్యారు. 78,142మంది (66.32శాతం) అర్హత సాధించారు. పేపర్-1బి(ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్)కు 1700మంది దరఖాస్తు చేసుకున్నారు. 790(46.7శాతం) మంది క్వాలిఫై అయ్యారు. పేపరు2ఎ(ఎస్ఏరెగ్యూలర్)కు 1,19,500 మందిహాజరయ్యారు. వారిలో 60,846(50.96 శాతం) మాత్రమే అర్హత సాధించారు. పేపరు-2బి(స్పెషల్ ఎడ్యుకేషన్)కు 1,411 మంది హాజరు అయ్యారు. 1125 మంది(79.73) అర్హత సాధించారు. ఈ టెట్‌లో అర్హత సాధించని వారి కోసం మరో టెట్ కచ్చితంగా ఉంటుందని తెలిపారు. గతంలో తమ ప్రభుత్వం నిర్వహించినట్లుగానే నిర్దిష్ట కాలవ్యవధిలో టెట్‌ను నిర్వహిస్తామన్నారు. త్వరలో మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదల చేస్తామన్నారు. ఎన్నికలల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తామని స్పష్టం చేసారు. టెట్‌లో అర్హత సాధించిన వారికి ఎక్స్ వేదికగాను నారా లోకేష్ అభినందనలు తెలిపారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:25/06/24

DAY - SINGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 859521
2nd Prize Rs.7000/- 01592
3rd Prize Rs.3500/-
14880 28486 28750 28918 33678
35511 39463 55077 96227 98259
4th Prize Rs.200/-
0512 3084 3520 3547 4363 4930 6097
7476 7931 9903
5th Prize Rs.100/-
0367 0933 1088 1145 1804 2137 2902
4049 8155 8484
6th Prize Rs.50/-
0357 1755 3130 4699 6131 7648 9259
0661 1823 3335 4704 6234 7955 9291
0782 1936 3504 4774 6327 8117 9302
0825 1973 3517 4814 6435 8297 9478
0909 2145 3701 4982 6437 8325 9516
0959 2152 3725 4987 6562 8410 9534
0985 2224 3779 5248 6634 8464 9557
0992 2342 3794 5303 6704 8471 9679
1072 2428 3911 5325 7103 8503 9727
1082 2531 3956 5471 7128 8735 9898
1093 2759 3992 5678 7149 8858
1103 2947 4055 5754 7276 8892
1369 2984 4305 5844 7383 8916
1676 3106 4521 5940 7458 8940
1751 3114 4527 5982 7606 9199

DAY - KUIL SERIES Dr No:245
1st Prize Rs.100000/- 846940
2nd Prize Rs.7000/- 64268
3rd Prize Rs.3500/-
03252 13508 14238 15114 23801
48061 53373 55377 80572 98854
4th Prize Rs.200/-
0102 1507 2911 3069 3169 3403 5317
8158 8670 9925
5th Prize Rs.100/-
0315 2621 3049 3188 3310 3426 4286
7142 9306 9759
6th Prize Rs.50/-
0125 1320 3027 4463 6293 7248 9160
0243 1369 3129 4747 6307 7458 9251
0258 1441 3269 4771 6308 7487 9460
0286 1513 3424 5116 6321 7892 9498
0294 1565 3595 5170 6330 7966 9652
0401 1582 3598 5379 6352 8156 9758
0543 1793 3837 5409 6522 8293 9811
0597 1953 3958 5497 6534 8364 9837
0604 2261 4020 5649 6651 8434 9943
0743 2281 4027 5688 6705 8499 9954
0817 2340 4036 5775 6974 8568
1046 2366 4138 5795 7028 8582
1088 2403 4294 6255 7123 8990
1184 2767 4312 6262 7161 9059
1278 2872 4348 6291 7200 9068

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:25/06/24

DAY - ROSA SERIES Dr No:245
1st Prize Rs.100000/- 986159
2nd Prize Rs.7000/- 87710
3rd Prize Rs.3500/-
04909 17164 28866 34618 50844
53392 62724 69810 72535 81933
4th Prize Rs.200/-
0328 1135 2831 2984 3324 3799 4072
4282 8021 9575
5th Prize Rs.100/-
0280 0364 1353 2575 2622 2742 5249
5431 5583 6803
6th Prize Rs.50/-
0005 1412 2605 3939 5354 7073 9089
0455 1573 2875 4040 5374 7136 9108
0517 1626 2889 4051 5562 7176 9294
0619 1627 2901 4053 5569 7850 9331
0772 1628 3128 4374 5727 7862 9432
0904 1701 3185 4561 5768 7956 9453
0962 1741 3202 4595 5839 7976 9630
0967 1773 3240 4670 5943 7998 9702
1147 2149 3248 4784 5996 8130 9765
1166 2384 3255 4827 6106 8182 9818
1167 2422 3313 4832 6453 8438
1213 2449 3433 4957 6670 8556
1232 2466 3764 5050 6829 8681
1283 2584 3776 5079 6912 8827
1336 2601 3808 5217 6941 8886

DAY - DEAR SERIES Dr No:245
1st Prize Rs.100000/- 332877
2nd Prize Rs.7000/- 24669
3rd Prize Rs.3500/-
06110 10409 13766 14555 36175
51449 59328 66197 74734 91713
4th Prize Rs.200/-
0296 2453 3278 3436 5037 6381 7758
8043 9183 9999
5th Prize Rs.100/-
0739 1049 1744 2047 3004 3707 3761
4982 8299 8999
6th Prize Rs.50/-
0029 1372 3015 4690 6184 7444 9045
0229 1392 3308 4828 6301 7475 9068
0394 1408 3445 4980 6319 7623 9083
0424 1437 3448 4988 6372 7647 9143
0541 1469 3513 5288 6436 7726 9466
0717 1609 3675 5348 6470 7790 9610
0748 1645 3733 5500 6667 7829 9627
0842 2008 3854 5522 6682 8093 9673
0846 2257 3995 5711 6712 8167 9887
0906 2588 4057 5904 6809 8263 9916
0915 2687 4229 5943 6850 8280
0940 2708 4253 6065 6913 8589
0955 2805 4261 6077 6986 8667
0971 2924 4288 6080 7342 8724
1371 2962 4556 6118 7427 8795

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:25/06/24

DAY - THANGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 159331
2nd Prize Rs.7000/- 38263
3rd Prize Rs.3500/-
09795 19841 46007 58517 61534
71110 76079 80272 86666 99811
4th Prize Rs.200/-
0137 0678 1618 4281 5741 6037 7063
7363 7874 8532
5th Prize Rs.100/-
0060 0361 5196 5481 5690 6002 6716
7622 7749 9064
6th Prize Rs.50/-
0334 1749 3392 5061 6851 8318 9303
0346 2024 3415 5073 7222 8323 9349
0410 2265 3463 5098 7231 8391 9363
0574 2348 3538 5211 7234 8436 9439
0583 2434 3608 5263 7253 8673 9461
0833 2480 3613 5323 7268 8778 9678
0964 2527 3772 5637 7398 8794 9700
0986 2920 3809 6012 7663 8828 9721
1007 2928 3886 6088 7761 8841 9802
1025 3100 3929 6096 7870 8848 9825
1182 3128 4394 6246 7898 8929
1191 3159 4558 6336 7941 8961
1279 3180 4587 6372 7965 9008
1327 3219 4908 6630 8081 9025
1405 3390 4946 6761 8306 9044

DAY - VAIRAM SERIES Dr No:104
1st Prize Rs.50000/- 449225
2nd Prize Rs.7000/- 82683
3rd Prize Rs.3500/-
06137 10466 11227 17215 23684
48130 54218 58864 87958 94673
4th Prize Rs.200/-
2294 4461 5160 5220 5708 6120 6389
6689 6892 9419
5th Prize Rs.100/-
1177 1384 2052 2383 3897 4184 6351
8945 8954 9823
6th Prize Rs.50/-
0052 1652 3220 4884 6112 7525 9004
0105 1725 3229 5047 6133 7710 9048
0135 1739 3297 5071 6149 7859 9137
0306 1906 3326 5219 6305 7967 9310
0398 2142 3422 5358 6325 8118 9477
0510 2150 3425 5366 6558 8204 9537
0531 2184 3552 5400 6644 8327 9576
0534 2243 3619 5497 6727 8559 9659
0808 2266 3697 5562 6893 8628 9668
0810 2475 4045 5572 6899 8640 9834
0834 2627 4210 5621 6919 8684
1306 2754 4573 5864 7028 8693
1317 2807 4596 5906 7297 8747
1446 2873 4854 5946 7301 8773
1605 2934 4861 5958 7348 8876

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:25/06/24

DAY - NALLANERAM SERIES Dr No:245
1st Prize Rs.50000/- 268685
2nd Prize Rs.7000/- 09913
3rd Prize Rs.3500/-
02812 19727 29338 31898 39475
39557 45872 58091 66843 84726
4th Prize Rs.200/-
2016 3308 4319 4721 5085 7329 7993
8264 8785 9083
5th Prize Rs.100/-
1264 3186 3931 4217 6832 6858 6966
7748 7830 8377
6th Prize Rs.50/-
0196 1608 2772 4708 6218 7792 9321
0316 1625 2773 4743 6294 7997 9410
0440 1726 2930 4820 6325 8022 9480
0637 1768 2945 5023 6674 8335 9486
0643 1818 3094 5173 6736 8402 9500
0656 1868 3279 5194 6838 8439 9518
0925 1870 3515 5212 6975 8481 9633
0969 1997 3550 5285 7333 8553 9636
0976 2145 3691 5355 7344 8616 9688
1020 2155 3715 5467 7456 8681 9881
1137 2241 3957 5502 7459 8925
1278 2346 4259 5624 7548 8993
1279 2434 4440 5746 7713 9001
1383 2485 4441 5856 7731 9032
1421 2690 4619 6182 7758 9176

DAY - MANI SERIES Dr No:104
1st Prize Rs.50000/- 173493
2nd Prize Rs.7000/- 99921
3rd Prize Rs.3500/-
01577 06776 14422 20248 20434
35370 55411 84705 84706 92165
4th Prize Rs.200/-
1827 2037 2350 6316 7236 7437 7639
8666 9114 9814
5th Prize Rs.100/-
0979 1069 3940 3982 4322 4481 6245
7666 8204 9856
6th Prize Rs.50/-
0036 1997 3001 4014 5337 7159 8676
0048 2013 3229 4034 5387 7347 8777
0100 2046 3376 4042 5393 7564 8830
0761 2124 3391 4071 5434 7614 8939
0773 2126 3424 4095 5453 7793 9062
0808 2181 3489 4106 5661 8017 9335
0837 2373 3504 4209 5951 8171 9588
1105 2376 3538 4586 6194 8180 9688
1552 2379 3587 4723 6281 8222 9891
1613 2450 3620 4801 6284 8334 9955
1693 2452 3626 4908 6314 8380
1858 2484 3692 4995 6339 8427
1873 2644 3811 5042 6531 8476
1912 2667 3831 5110 6543 8562
1957 2756 3887 5216 6738 8669

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:25/06/24

DAY - KUMARAN SERIES Dr No:245
1st Prize Rs.50000/- 726804
2nd Prize Rs.7000/- 49783
3rd Prize Rs.3500/-
02554 23220 41784 58480 67763
70851 73620 78116 85439 88622
4th Prize Rs.200/-
0384 1943 2493 4914 5055 5835 7127
7466 8567 9825
5th Prize Rs.100/-
0051 0446 1569 2599 3559 4435 6225
6691 7079 8400
6th Prize Rs.50/-
0015 1199 2245 3741 5262 6865 8942
0115 1263 2293 3801 5393 6894 9039
0273 1410 2691 3843 5503 6907 9076
0368 1543 2760 3894 5518 7035 9221
0374 1565 2915 4223 5962 7169 9241
0557 1716 2918 4508 6028 7373 9510
0610 1745 3136 4521 6209 7478 9679
0620 1796 3153 4702 6226 7606 9685
0633 1933 3198 4837 6262 7775 9705
0788 1937 3199 4875 6362 7820 9728
0954 2044 3277 5017 6466 8067
1035 2058 3285 5127 6503 8194
1050 2095 3424 5155 6569 8709
1149 2113 3562 5183 6609 8736
1188 2185 3587 5187 6644 8794

DAY - VISHNU SERIES Dr No:245
1st Prize Rs.50000/- 538618
2nd Prize Rs.7000/- 63537
3rd Prize Rs.3500/-
00147 09064 27800 31773 66324
66573 73432 80488 83417 93479
4th Prize Rs.200/-
0125 0832 2891 3901 6178 6482 8212
8812 8880 8936
5th Prize Rs.100/-
0046 0321 1028 2841 3403 6431 6887
7235 8496 9535
6th Prize Rs.50/-
0051 1555 3106 4299 5389 6905 8699
0081 1574 3180 4462 5411 6911 8756
0083 1726 3351 4469 5502 6961 8925
0132 1749 3425 4536 5766 7008 9078
0306 1812 3467 4546 6209 7289 9254
0475 1909 3633 4848 6253 7504 9590
0708 1961 3652 4989 6277 7605 9772
0750 2397 3657 5078 6300 7653 9777
0906 2425 3664 5116 6490 7703 9879
1053 2445 3692 5143 6653 7802 9914
1070 2558 3794 5210 6693 7876
1078 2813 3803 5257 6748 7970
1431 2874 3926 5264 6805 8097
1475 2916 3928 5336 6821 8263
1540 3022 4223 5340 6866 8579

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:25/06/24

SWARNALAXMI SERIES Dr No:245
1st Prize Rs.50000/- 728205
2nd Prize Rs.7000/- 52668
3rd Prize Rs.3500/-
17472 28705 39532 41614 52212
63229 74209 85372 85877 96143
4th Prize Rs.200/-
0147 1139 2721 3998 4687 5196 6949
7675 8636 9132
5th Prize Rs.100/-
1888 2392 2647 5289 5392 7090 7129
8758 9441 9524
6th Prize Rs.50/-
0013 1572 2960 4216 5959 7570 8961
0266 1811 2975 4220 6277 7637 9047
0650 2025 2988 4274 6287 7736 9136
0760 2109 3068 4343 6397 7779 9249
0774 2193 3080 4623 6560 7848 9483
0813 2207 3090 4692 6590 7962 9713
0996 2255 3332 4728 6591 8044 9734
1053 2260 3379 4857 6756 8212 9844
1068 2431 3492 5150 6762 8220 9849
1084 2517 3644 5208 6860 8464 9869
1119 2553 3723 5444 6913 8634
1235 2764 3741 5733 6980 8696
1246 2792 3858 5829 7315 8697
1292 2847 3916 5919 7342 8763
1567 2908 4173 5926 7488 8944

DAY - LION SERIES Dr No:104
1st Prize Rs.50000/- 638888
2nd Prize Rs.7000/- 62511
3rd Prize Rs.3500/-
16649 27767 38519 49165 49816
51455 62830 73235 84857 95402
4th Prize Rs.200/-
0068 0588 3866 5098 5686 6144 6648
6989 7285 9073
5th Prize Rs.100/-
0665 1921 2056 2100 3027 3557 5632
7920 8259 8457
6th Prize Rs.50/-
0037 1742 3168 4714 6487 7682 8903
0097 1769 3422 4817 6759 7769 9035
0178 1977 3619 4936 6877 7772 9574
0339 2002 3625 5167 7071 7811 9590
0475 2019 3647 5320 7231 7903 9652
0610 2160 3793 5374 7288 7984 9705
0632 2181 3848 5375 7294 8318 9782
0655 2378 3926 5386 7366 8334 9796
0804 2516 4225 5518 7367 8343 9995
1065 2649 4244 5524 7460 8386 9997
1297 2676 4298 5669 7516 8540
1302 2778 4411 5706 7521 8626
1356 2849 4539 6096 7525 8680
1643 2850 4612 6321 7559 8730
1688 3100 4642 6453 7603 8898

# ఉద్యోగులు నా కుటుంబసభ్యులే

>> స్తానని అన్నారు. మొదట మీ బాధలు ఆసాంతం వినేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. అప్పటికపుడు పూర్తి చేసేసమస్యలు ఉంటేయుద్ధ ప్రాతి పదికన స్పందిస్తానని తెలిపారు.

**ఎపి జేఏసి అమరావతి వినతి:** కొత్త జిల్లాలకు సంబంధించి డిఎల్పీఓ పోస్టులను ప్రతి జిల్లాకు పూర్తిస్థాయిలో ఇవ్వాలని, పంచాయతీ డివిజనల్ అధికారి లేదా దానికి తగిన హోదా కలిగిన అధికారులతో వాటిని భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిక్ట్ అండ్ డివిజనల్ పంచాయతీ ఆఫీసర్స్ అసోసియేషన్ అమరావతిసభ్యులు కోరారు.

# ప్రతి ఎకరానికి నీరందాలి

>> చా, గండ్లకమ్మ, పులిచింతల ప్రాజెక్టులను పట్టించుకోకపోవడంతో అవి ధ్వంసమైన విషయం తెలిసిందే అన్నారు. సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రాజెక్టుల వద్ద రిజర్వాయర్ వద్ద మరమ్మత్తు పనులు చేపట్టాలని మంత్రి సూచించారు. నదుల అనుసంధానం ద్వారా కరువు రహిత రాష్ట్రంగా సస్యశ్యామలమయ్యే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి కార్యాలయంలో పాత్రికేయ సమవేశంనిర్వహించి రైతు శ్రేయస్సు కోసం ప్రభుత్వం తీసుకోబోతున్న చర్యలను వివరించారు. దవళేశ్వరం, నాగార్జు నసాగర్, శ్రీశైలం నుంచి విడుదల చేసే నీటిని దుర్వినియోగం చేసుకోవడానికి ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, అన్నదాతకు సేవ చేసే మహాభాగ్యం నీటి పారుదల శాఖకు ఉన్న ఒక అద్భుతమైన అవకాశం అని మంత్రి రామానాయుడు పాత్రికేయులకు స్పష్టంచేశారు.

# అమరావతిలో అభివృద్ధి పనులు వేగవంతం


>> వివరించారు. ముందుగా చెప్పినట్లుగానే ఒక నిర్దిష్ట వ్యవధిలో నగర నిర్మాణం జరుగుతుందన్నారు. రాజధా నిలో చాలా చోట్ల రహ దారులను తవ్వేశారు. భవనాల్లో విలువైన వస్తువులు చోరీ అయ్యాయి. వీటిని సమకూర్చాలి. మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలి. ఆ దిశగా ప్రయత్నాలు మొదలయ్యాయి' అని అన్నారు. గత వైకాపా ప్రభుత్వం మూసివేసిన అన్న క్యాంటీన్లను వంద రోజుల్లో పునరుద్దరిస్తామని నారాయణ వెల్లడించారు. తొలి దశలో 183, రెండో దశలో మరో 20 క్యాంటీన్లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. పాడైన క్యాంటీన్ల మరమ్మతులు, ఫర్నీచర్ సమీకరణకు అధికారులకు ఆదేశాలి చ్చామని తెలిపారు. సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తూ తమ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందన్నారు.

# వలంటీర్ల రాజీనామాలపై కౌంటర్ దాఖలు చేయండి

>> హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసారు. పిటిషనర్ తరపు న్యాయవాది పీవీజీ ఉమేశ్‌చంద్ర వాదనలు వినిపిస్తూ.. మూకుమ్మడి రాజీనామాలు నిష్పాక్షిక ఎన్నికల ప్రక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతాయన్నారు. గత ప్రభుత్వంలోని మంత్రులు తమను బలవంతంగా రాజీనామాలు చేయించారని వాలంటీర్లు స్వచ్ఛం దంగా ముందుకొచ్చి రాణాల్లో తాజాగా ఫిర్యా దులు చేస్తున్నారని వివరించారు. మూకుమ్మడి రాజీనామాల వ్యవహారాన్ని తేల్చాలని కోరారు. దీనిపై ప్రభుత్వ, ఈసీల వైఖరి కోరాలని అన్నారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి కౌంటర్‌దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, ఈసీలను ఆదేశిస్తూ విచా రణను జులై 22కివాయిదా వేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 62,571 మంది వాలంటీర్లు రాజీనామా చేశారని ఏప్రిల్ 24న జరిగిన విచారణ సందర్భంగా ఈసీ హైకోర్టుకు వివరించింది. అయితే మిగిలిన వారిని ఏమీ చేస్తారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించినట్లు న్యాయవాదులు అం దించిన సమాచారం.

# విపక్షనేతగా రాహుల్

>> కూటమి నేతలంతా సమావేశం అయ్యారు. ప్రతిపక్ష నేతగా రాహుల్‌ని ఎంపికచేయడంతోపాటు స్పీకర్ ఎన్నికనేపథ్యంలో బుధవారంచేపట్టనున్న కార్యాచరణపైనా సమగ్రచర్చలు జరిపారు. లోక్‌సభ స్పీకర్ అంశంలో అధికారప్రతిపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరక సభాపతి ఎన్నిక అనివార్యమైన నేపథ్యంలోప్రతిపక్ష కూటమినంతా ఏకతాటిపైకి తీసుకురావాల్సి నఅవసరం ఏర్పడింది. ఈనేపథ్యంలోనే ప్రతిపక్షనేత బాధ్యతలను రాహుల్ స్వీకరించారు. ఢిల్లీలో నిర్వహించిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ అధిష్టానం ఇప్పటికే ఆయన్ని లోక్‌సభలోప్రతిపక్ష నేతగా ఎంపికచేసినప్పటికీ రాహుల్ తననిర్ణయాన్ని వెల్లడించలేదు. తాజాగా ఇండియా కూటమి నేతలంతా రాహుల్‌పేరును బలపరచడంతో ఆయన బాధ్యతలు స్వీకరించేందుకు ముందుకువచ్చారు.



మంగళవారం కుప్పంలో సిఎం చంద్రబాబుకు చెక్కు అందిస్తున్న డ్వాక్రా మహిళలు

# అమరావతి నిర్మాణానికి 4.50 కోట్ల విరాళం

## సిఎం చంద్రబాబుకు చెక్కు అందించిన డ్వాక్రా మహిళలు

**కుప్పం, జూన్ 25 ప్రభాతవార్త :** రాజధాని అమరావతి నగరం నిర్మాణానికి చితూ ్తరు జిల్లాలోని డ్వాక్రా సంఘాల మహిళలు భారీ విరాళం అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంగళవారం మహిళా సంఘాల తరపున 4.50కోట్ల రూపాయల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా డ్వాక్రా మహిళలను సిఎం చంద్రబాబు అభినందించారు. అమరావతి పేరు అంటేనే ఓ బలం ఉందని డ్వాక్రా సంఘాలు భారీ ఎత్తున విరాళం అందించడం పట్ల వారిని అభినందించారు.

అలాగే రామకుప్పం మండల టిడిపి అధ్యక్షుడు ఆనందరెడ్డి రూ.5 లక్షలు, కుప్పంమండల టిడిపి అధ్య క్షుడు ప్రేమ్ కుమార్ రూ.1లక్ష విరాళాలను సిఎం చంద్రబాబుకు అందజేశారు.

# జులై 3వ వారంలో అసెంబ్లీ

>> స్వీకారం, స్పీకరు ఎన్నిక జరిగాయి. ప్రభుత్వం జూలై నెలాఖరులోపు పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్ట వలసి ఉంది. గత ప్రభుత్వం మూడు నెలలకు ఓటాన్ అకౌంటు మాత్రమే ప్రవేశపెట్టింది. ఈ ఆర్థిక ప్రణాళిక గడువు జూలై నెలాఖరుతో ముగియనుంది. కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని తాజా బడ్జెట్‌కు రూపకల్పన చేయనున్నారు.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఉపసంహరణ, అన్నా క్యాంటీన్లు పునరుద్ధరణతో సహా పలు ఇతక బిల్లులను కుడా ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం ఎన్నికల్లో కీలకంగా వాగ్దానం చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మూడు సిలెండర్లు. 18 ఏళ్ల దాటిన ప్రతి ఆడపిల్లకు వారి ఖాతా నెల, నెల ఆర్థిక ప్రోత్సాహం, పెంచిన పెన్షను ఇతరంశాలపై ఈ సమావేశంలో బిల్లులు ప్రవేశ పెట్టి, ఆమోది స్తారు. ఈ సభలో అధికార ఎన్డీఏ కూటమికి 164మంది ఎంఎల్ఏలు, వైకాంగ్రెస్‌కు 11మంది శాసనసభ్యులు ఉన్నారు. సభలో వైకాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా లభించనందున ఆ పార్టీ ఎంఎల్ఏలు సాధారణ సభ్యులుగా పరిగణించబడతారు.

# ప్రతిపక్ష హోదా కల్పించండి

>> తీరు తీవ్ర ఆక్షేపణీయం అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రుల తరువాత తనకు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఇవ్వడాన్ని ఆయన ఆక్షేపించారు.. తమకు విపక్ష హోదా ఇవ్వరాదని ముందే నిర్ణయించుకున్నారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి, మంత్రుల తరువాత తనతో ప్రమాణం చేయించడం అసెంబ్లీ నియమావళికి విరుద్ధమని లేఖలో జగన్ పేర్కొన్నారు. విపక్షంలో ఎక్కువ సీట్లు ఉన్నవారికే ప్రతిపక్షహోదా ఇవ్వాలని చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారన్నారు. అంతే తప్ప, ప్రతిపక్ష హోదా శాతం సీట్లు ఉండాలని ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేసారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంతో పాటు స్పీకరు కుడా శత్రుభావంతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చచ్చేదాకా కొట్టాలంటూ స్పీకరు మాట్లాడిన వీడియోలు వైరల్ అవుతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తాము అసెంబ్లీలో తాము గొంతు విప్పి మాట్లాడే పరిస్థితులు లేవని భావిస్తున్నామన్నారు. స్పీకరుగా ఎన్నికైన తరువాత అసెంబ్లీ వెలుపల తమరు మాట్లాడిన మాటలు పరిశీలించుకో వాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి నిబంధన పాటించలేదన్నారు. లోక్‌సభలో 1984లో తెలుగుదేశం పార్టీకి 543స్థానాలకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 30సీట్లు గెలుచుకుంది. సభలో 10శాతం సీట్లు లేకపోయినప్పటికి అప్పుడు ఆ పార్టీకి చెందిన పర్వతనేని ఉపేంద్ర ప్రతిపక్షనాయకుడు చేసారన్నారు. శాసన చట్టసభ నియామవళిని అనుసరించి తమకు ప్రతిపక్ష హోదా కల్పించాలని జగన్ స్పీకరు తన లేఖలో కోరారు. ఇక ఏపీ అసెంబ్లీలో 175సీట్లుండగా అధికారంలో ఉన్న కూటమి పక్షాలకు 164 సీట్లు ఉన్నాయి. ఇందులో 21 సీట్లు జనసేనకు. 8 బిజెపికి ఉంది. మిగిలినవి టీడీపీకి ఉన్నాయి. వైకాంగ్రెస్‌పార్టీకి 11 సీట్లు ఉన్నాయి. మొత్తం సీట్లలో 10శాతం అంటే 18 సీట్లు లేనందున వైకాంగ్రెస్ పార్టీ సభ్యులు సాధారణ శాసన సభ్యులుగా పరిగణించబడతారని శాసనసభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు. ఇదే అంశాన్ని స్పీకరు అయ్యన్న పాత్రుడు ప్రస్తావించారు. ఈ క్రమంలో తమకు ప్రతిపక్ష హోదా కల్పించాలని కోరుతూ వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ లేఖ రాసారు.

## వారం - వర్జ్యం

తేది : 26-06-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
పంచమి రా. 8.56,
ధనిష్ఠ మ. 1.04,
వర్జ్యం రా. 7.50-9.20,
దు.ఉ. 11.52-12.45,
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.7.00-7.40
రాహుకాలం : మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక ప్రగతి సాధిస్తారు. పాత బాకీలు వసూలవుతాయి. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు మిత్రుల సహాయంతో తొలగుతాయి.

**మిథునం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆకస్మిక ధనలాభం. నూతన వస్తు సేకరణ

**కర్కాటకం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి ముఖ్యసమాచారం అదుతుంది.

**సింహం:** ఋణబాధలు తొలగుతాయి. ఆర్థిక పరిస్థితి అనుకలంగా వుందును. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. స్వల్ప ధనలాభం పొందుతారు.

**తుల :** ప్రముఖుల పరిచయాలు. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.

**ధనుస్సు:** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమై ప్రశాంతత పొందుతారు.

**మకరం:** మిత్రుల నుండి ఎదురైన వత్తిడులు కొంత వరకు తొలగుతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కుంభం:** క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుందును.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## డా.బైరెడ్డి శబరికి ప్రధాని నరేంద్ర మోడీ అభినందనలు

**నంద్యాల, జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డా.బైరెడ్డి శబరికి ప్రధాని నరేంద్రమోదీ అభినందనలు, తన అశీస్సులు తెలిపారు. ఈసందర్భంగా ప్రధాని నరేంద్రమోధీని ఎంపీ డా.బైరెడ్డి శబరి కలిసి తన ఆశీస్సులు తీసుకున్న సందర్భంలో నంద్యాల పార్లమెంటు యొక్క విశిష్టతను వివరిస్తు నంద్యాల పార్లమెంటు నుండి ఎంపీ లుగా ఎన్నికైనా నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతిగా, పివి నరసింహారావు ప్రధాన మంత్రిగా, పెండెకంటి వెంకటసుబ్బయ్య కేంద్రమంత్రిగా, రాష్ట్రాల గవర్నర్లుగా, ఉత్తమ పార్లమెంటరి యన్‌గా గుర్తింపు తెచ్చారని వివరించాగా డా.శబరి కూడ అదేస్థాయిలో రాణించాలని, తన సంపూర్ణ సహకారం నంద్యాల పార్లమెంటులోని ప్రజలందరికి ఉంటుందని ప్రధాని మోధీ శబరికి భరోసా నిచా ్చరు. ఈసందర్భంగా బైరెడ్డి శబరితో పాటు ఆమె భర్త డా.శివచరణ్‌రెడ్డి, తండ్రి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, తల్లి బైరెడ్డి భారతమ్మ, చిన్నాన బైరెడి ్డ విష్ణువర్ధన్‌రెడ్డి, చెల్లెలు బైరెడ్డి శర్వానిలు ప్రధాని నరేంద్ర మోధీని కలిసిన వారిలో ఉన్నారు.

# పోలో మని పనులు : పూర్తి కాక అగచాట్లు

## మూడేళ్లు గడుస్తున్నా పునాదులు దాటని వరదరాజస్వామి ఆలయం

### మొండిగోడలకే పరిమితమైన కుమారస్వామి కొండ పనులు

**శ్రీకాళహస్తి,జూన్ 25 ప్రభాతవార్త : శ్రీకాళ హస్తీశ్వరాలయం సారధ్యంలో గత పాలకులు పోలోమని అభివృద్ధి పనులంటూ ఉన్న కట్టడాలను కూల్చి కొత్త కట్టడాలకు శ్రీకారం చుట్టారు.మాస్టర్ ప్లాన్ అమలుకు సంబంధించి పట్టించుకొని పాలకులు దేవాదాయశాఖ నిధులను మంచినీళ్ళ ప్రాయంగా కేటాయించిన పాలకులు ఆ పనులను పూర్తి చేయించటంలో వెనుబడ్డారు.కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవటంతో మొండిగోడలు దర్శనమిస్తున్నాయి. అవసరం లేని పనులకు లక్షలకు లక్షలు కేటాయిం చారు. రూ.34లక్షలు అస్మదీయ కాంట్రాక్టర్ చెల్లించి ఏడాదిన్నరగా ప్రారంభించక తాళాలు తగిలించిన దృశ్యాలు చర్చనీయాంశంగా మారింది.** శ్రీకాళహస్తీశ్వరాలయం రూపు రేఖలు తీర్చి దిద్దాలని మరో పాతికేళ్ళకు వచ్చే భక్తుల సౌకర్యాల కల్పనకు 2016-17లో నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మాస్టర్ ప్లాన్‌ను రూపకల్పన చేసారు.ఇందుకు 3.54 ఎకరాల భూసేకరణ గావించారు. సుమారు 125ఇళ్ళను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు రూ.100కోట్లు వెచ్చించారు. మొదటి దశ పనులకు 84కోట్లతో టెండర్లను సిద్ధం చేసారు. 2019 ఎన్నికల్లో ప్రభుత్వం మారింది. అన్ని రివర్స్ అయ్యాయి. అందులో శ్రీకాళహస్తీశ్వరుని మాస్టర్ ప్లాన్‌కూడా మరో 'కన్సల్టెన్సి'కి' అప్పగించారు. ఐదేళ్ళ పాటు ఆ కన్సల్టెన్సి పరిశీలనలకే పరిమితమైంది. దాంతో శ్రీకాళహస్తీశ్వరుని మాస్టర్ ప్లాన్ అమలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు మారింది.

**మూడేళ్ళలో రూ.కోట్ల పనులు: మాస్టర్ ప్లాన్ మూలకు:**



అర్థాంతరంగా పనులు ఆగిన ఆలయాలు

శ్రీకాళహస్తీశ్వరాలయం మూడేళ్ళలో రూ.కోట్ల పనులు చేపట్టారు. పనులన్నీ టెండర్ల ముసుగులో అస్మదీయులకు పంచిపెట్టారు. శివయ్య నిధులను పప్పు బెల్లాల్లా ఒకరిద్దరు కంట్రాక్టర్ల ముసుగులో దండుకున్నారు. పోలో మని పనులు చేసారు.అయితే మాస్టర్ ప్లాన్‌కు సంబంధించిన పనుల గురించి 'కన్సల్టెన్సి' ముసుగుతో ప్రభుత్వం ఐదేళ్ళ పాటు కాలయాపన చేసింది. రాష్ట్రంలోని ఏ దేవాలయంలో కూడా అభివృద్ధి పనులు చేపట్టలేదు. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయం సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దటానికి రూపకల్పన చేసిన మాస్టర్ ప్లాన్‌మూల పడింది.

**మొండిగోడలతో దర్శన మిస్తున్న అభివృద్ధి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన శిల్పి పనులను గత పాలకులు అస్మదీయులకు అందించారు.పట్టణ నడిబొడ్డులో ఉన్న కట్టడాలు దిష్టిబొమ్మల్లా దర్శన మిస్తుంటే పరిశీలకులు చర్చించుకుంటున్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన బిక్షాలగాలిగోపురం సమీపంలో వాహనాల మండపం పదేళ్ళుగా సాగుతూనే ఉంది. అయితే ఆ కాంట్రాక్టర్‌పై ఇంజనీరింగ్‌శాఖ ఎలాంటి చర్యలు తీసుకోదు. కారణమేమిటో ముక్కంటీశునికే ఎరుక. ఇక మొదట రూ.నాలుగుకోట్ల ప్రతిపాదనలతో ప్రారంభమై రూ.7కోట్లతో టెండర్లు పిలిచిన పనులను ఓ కాంట్రాక్టర్ పేరుతో ఏ మాత్రం అనుభవం లేని ఓ ఆస్మదీయునికి అప్పగించారు.

## ఆ ఛానళ్ల ప్రసారాలు పునరుద్ధరించండి

### ఢిల్లీ హైకోర్టు కీలక ఉత్తర్వులు

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నిలిపివేసిన కొన్ని చానళ్ళ ప్రసారాలను పునరుద్దారించాలంటూ ఢిల్లీ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది.భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను ఎవరు అడ్డుకోజాలరని న్యాయస్ధానం స్పష్టం చేసింది.బ్లాక్ చేసిన చానళ్ళను వెంటనే పునరుద్దరించి, ప్రసారం చేయాలని ఆదేశిం చింది. 15 మంది ఎంఎస్‌ఓలకు ఆదేశాలు జారీ చేపింది.ఢిల్లీ హైకోర్టు తీర్పుపై జాతీయ స్దాయి మీడియా సంఘాలు హర్షం వ్యక్తం చేసాయి. ఎన్‌బిఎఫ్, ఎన్‌బీడీఏ ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను స్వాగతించాయి. ఎన్‌డిఏ కోర్టు తీర్పును స్వాగ తిస్తూ ఏ అంశాలు ప్రసారం చేయాలన్న దానిపై న్యూస్ ఛానళ్ళకు స్వతంత్ర ఉంటుందన్న విషయాన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలని హితవు పలికింది. మీడియా స్వేచ్ఛలో ఎలాంటి జోక్యాలు ఉండరాదని స్పష్టం చేసింది.

# 11 రోజులు పవన్ వారాహి దీక్ష



వారాహి అమ్మవారి దీక్షాదుస్తుల్లో పవన్ కల్యాణ్

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 11 రోజుల పాటు వారాహి అమ్మవారి దీక్షకు సిద్ధం అవుతున్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి వారాహి అమ్మవారి దీక్షను పవన్ కల్యాణ్ చేపట్టనున్నారంటూ జనసేన ప్రకటించింది. ఈ నెల 26వ తేదీ నుంచి 11 రోజులపాటు దీక్షలో ఉండనున్నారు.దీక్షా సమయంలో పాలు, పండ్లు, ద్రవాహారం తీసుకుంటారు. అయితే, గత ఏడాది, జూన్ మాసంలో వారాహి విజయ యాత్ర చేపట్టారు పవన్ కల్యాణ్. ఆ యాత్ర సందర్భంలోనూ వారాహి అమ్మవారికి పూజలు నిర్వహించి దీక్ష చేపట్టారు. ఇక వారాహి విజయ యాత్ర విజయవంతం కావడమే కాదు..ఆ యాత్ర సంకల్పం కూడా నెరవేరింది. ప్రతిపక్షాల ఓట్లు చీలకుండా చూస్తానని ప్రకటించిన పవన్ కల్యాణ్. అదే తరహాలో టీడీపీ-జనసేన-బీజేపీ ఒకే తాటిపైకి రావడానికి కీలకంగా పనిచేశారు. ఇక, కూటమి గెలుపుకోసం ఆయన శక్తి వంచన లేకుండా కృషి చేశారు. కూటమి విజయంలో వారాహి విజయ యాత్ర కీలక భూమిక పోషించిందని చెబుతారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి తిరుగులేని విజయాన్ని అందుకోవడం జనసేన పోటీ చేసిన (21 అసెంబ్లీ, రెండు పార్లమెంట్) అన్ని స్థానాల్లో విజయ కేతనం ఎగరవేయడంతో ఆ పార్టీ శ్రేణులు ఫుల్ జోషల్‌లో ఉన్నారు. ఇదంతా వారాహి అమ్మవారి వల్లే సాధ్యమైందని నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలోనే పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ 11 రోజుల పాటు దీక్ష చేపట్టాలని నిర్ణయానికి వచ్చారు.దీక్ష కాలంలోను పవన్ ప్రభుత్వ కార్యక్రమాలన్నింటిలోను పాల్గొం టారు. దీక్షలోనే ఆయన వచ్చే రెండు, మూడు రోజుల్లో పిఠాపురం వెళ్ళే అవకాశం ఉందంటున్నారు.

## తెలుగు రాష్ట్రాల పర్సనల్ విభాగం అధికారులకు పదోన్నతులు

**గుంతకల్లు రైల్వే, జూన్ 25 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వేజోన్‌లో పని చేస్తున్న సిబ్బంది వ్యవహారాల (పర్సనల్) విభాగం అధికారులకు పదోన్నతులు కల్పించి స్థానచలనం గావిస్తు సంబంధిత ఉన్నతాధి కారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుం విజయవాడ డివిజన్ సీనియర్ డిపిఓగా పని చేస్తున్న కట్టా ఆనంద్‌ను రాయనపాడు (గుంటుపల్లి) డిప్యూటీ చీఫ్ పర్సనల్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో ప్రస్తుతం రాయనపాడు వ్యాగన్ వర్క్‌షాప్‌లో వర్క్‌షాప్ పర్సనల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఎజెవి ప్రకాష్‌కుమార్‌ను జెఎ హోదాలో పదోన్నతి కల్పించి విజయవాడ సీనియర్ డిపిఓగా నియమించారు. అలాగే తిరుపతి క్యారేజ్ రిపేర్ వర్క్‌షాప్‌లో డబ్ల్యూఓగా పని చేస్తున్న వి.అరుణ్‌కుమార్‌ను డిప్యూటీ సిపిఓ పదోన్నతి కల్పించి అక్కడే సర్దుబాటు చేస్తారు. సికింద్రాబాద్‌లోని రైల్వే నిర్మాణాల విభాగం సీనియర్ పర్సనల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న డి.మాలతీకి కూడా జెఎ గ్రేడ్ హోదాలో పదోన్నతి కల్పించినట్లు పేర్కొన్నారు.

# వెలుపల క్యూలైన్లో సర్వదర్శనం భక్తులకు సకల సదుపాయాలు

## - ఇఒ శ్యామలరావు రాకతో మెరుగైన సౌకర్యాలు



**తిరుమల,జూన్ 25ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి క్షణకాల దర్శనం కోసం భక్తితో తిరుమలకు చేరుకుని వెలుపల క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షించే సామాన్యభక్తులకు సకల సదుపాయాలు కల్పించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానమ్ చర్యలు తీసుకుంది. క్యూలైన్లలో ఎండ వేడికి ... వర్షానికి తడిసినా భక్తులకు కనీస సౌకర్యాలైన తాగునీరు.పాలు, మజ్జిగ, అల్పాహారం నిరంతరాయంగా అందించేలా శ్రీవారి సేవకులను ఉపక్రమించారు.వైద్యసదుపాయాలు కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో గత రెండు రోజులుగా సర్వదర్శనం కోసం కిలోమీటర్ల తిరుమలకు దూరంగా వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు వసతులు మెరుగయ్యాయి. టిటిడి నూతన ఇఒగా జె.శ్యామలరావు బాధ్యతలు చేపట్టిన వారంరోజులకు భక్తుల సౌకర్యాలపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి మెరుగుపడేలా చూశారు. వెంకన్న దర్శనమ్ కోసం భారీగా భక్తులు తరలివస్తుండటంతో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు క్యూలైన్లు నిండిపోయి వెలుపల క్యూలలో బారులు తీరుతున్నారు. వేలసంఖ్యలో భక్తులు ఉండటంతో వారికి సౌకర్యాలు అరకొరేనని ఇఒ తన పర్యవేక్షణలో కనుగొన్నారు. ఇప్పుడు సౌకర్యాలు మెరుగుపడటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇఒ శ్యామలరావు తనిఖీల్లో భక్తులకు కనీస సౌకర్యాలు అందడం లేదని తెలుసుకున్న విషయం విదితమే. దేశం నలుమూలల నుండి ఏడుకొండల స్వామి దర్శనానికి తరలివస్తున్న ప్రతి భక్తునికి సంతృప్తికర దర్శనమ్ చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు ఆయన పనితీరు సాగిస్తున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తే ఆలయం వెలుపల కిలోమీటర్ల దూరం క్యూలైన్లు బారులు తీరి భక్తులు గంటల తరబడి నిరీక్షిస్తుండటం తెలిసిందే. సాధారణరోజుల్లోనే లక్షమందివరకు భక్తులు కొండపైకి వస్తుండగా వారాంతం ,వరుస సెలవుల రోజుల్లో ఈ రద్దీ మరింతగా పెరుగుతుంది. తిరుమలలోని వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లలో 62కంపార్టుమెంట్లు నిండిపోతున్నాయి. ఒక్కోకంపార్టుమెంట్‌లో 400మంది లెక్కన 25వేలమంది వరకు భక్తులు కూర్చునేందుకు సౌకర్యంగా ఉంటుంది. ఆ తరువాత వచ్చిన సామాన్యభక్తులు ఏటిసి, నారాయణగిరి ఉద్యానవనాల వరకు విస్తరించిన క్యూలైన్లలో నుండి ఆలయంలోనికి చేరుకొంటున్నారు. సర్వదర్శనానికి రద్దీరోజుల్లో, వారాంతంరోజుల్లో ఏకంగా 30నుండి 40గంటలు నిరీక్షించాల్సిన పరిస్థితులు వున్నాయి. మంగళవారం తిరుమలలో భక్తుల రద్దీ మోస్తరుగా ఉండటంతో సర్వదర్శనానికి 12గంటలు సమయం కేటా యిస్తున్నారు. సాయంత్రంవరకు 47వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు.

## మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డిని కలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి చిన్నా



**జగ్గయ్యపేట, జూన్ 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మాజీమున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ (చిన్నా) కడప వెళ్ళి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని కలుసుకున్నారు.

మర్యాద పూర్వకంగా కలుసుకున్నానని, జగన్మోహనరెడ్డి తనపై మక్కువతో ఆత్మీయత చూపారని మంగళవారం చిన్నా తెలిపారు.

## రాష్ట్ర టెంట్‌హౌస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక

**అద్దంకి , జూన్ 25 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెంట్‌హౌస్ ఆసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశంలో మంగళవారం విజయవాడలోని ఆషా ఫంక్షన్‌లో హాలులో జరిగింది. ఈ సమావేశానికి 25 జిల్లాలనుండి సభ్యులు హాజరు అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యవర్గ త్వరలో ప్రమాణస్వీకారం చేయనున్నట్లు సెక్రటరీ సుబ్బారావు ప్రకటించారు.

కార్యవర్గ నూతన అధ్యక్షులుగా విజయవాడకు చెందిన బాషాను, వైస్ ప్రెసిడెంట్‌గా వైజాగ్‌కు చెందిన సిహెచ్ సుబ్బారావు, సెక్రటరీగా నెల్లూరుకు చెందిన శాంతి హైరర్ ్స వెంకటేశ్వరరావు,

జాయింట్ సెక్రటరీగా బాపట్ల జిల్లా అద్దంకి పట్టణానికి చెందిన భాస్కర్ సప్లైయిర్స్ అధినేత గార్లపాటి శ్రీనివాసరావును ఎన్నుకొన్నట్లు ఆయన పెర్కొన్నారు. త్వరలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

# జగ్గయ్యపేటలో డయేరియా అదుపులోఉంది

## మున్సిపల్ ఆర్‌డి నాగ నరసింహారావు

**జగ్గయ్యపేట, జూన్ 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో డయేరియా కేసులు అదుపులోవున్నాయని మున్సిపల్ ఆర్‌డి సిహెచ్ నాగ నరసింహారావు అన్నారు. మంగళవారం జగ్గయ్యపేటకు విచ్చేసిన ఆర్‌డి నాగ నరసింహారావు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారు ఉపయోగిస్తున్న తాగు నీరు గురించి, తీసుకుంటున్న ఆహారం వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎం సుహాసిని గత మూడు రోజులుగా బాధితులకు అందిస్తున్న వైద్యసేవలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారన్నారు. మంగళవారం ఐదుగురు ఆసుపత్రి నుండి డిశ్చార్జి అయ్యారని ఇంకా 11 మంది చికిత్స పొందుతున్నారన్నారు. పట్టణంలో అక్కడక్కడ మంచినీటి పైపుల లీకేజి కారణంగా కొన్నిచోట్ల కలుషిత నీరు వస్తుందన్న ఫిర్యాదులు వస్తున్నాయని, ఇంజనీరింగ్ అధికారులు యుద్ధప్రాతిపదికన పైపుల మరమ్మ తులు చేయాలని ఆదేశించినట్లు చెప్పారు.



మంచినీటి నమూనాలలో క్లోరిన్‌శాతాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ ఆర్‌డి నాగ నరసింహారావు

ప్రజలు ఆర్‌ఓ వాటర్‌ప్లాంట్ల నుండి క్యాన్స్ ద్వారా సరఫరా అవుతున్న నీటిని వాడుతున్నట్లు చెప్పారని, పట్టణంలోని ఆర్‌ఓ ప్లాంట్లను తనిఖీచేయనునా ్నమని అన్నారు. పట్టణంలో పరిసరాల పరిశుభ్రత అవసరమని, అలాగే ప్రజ లు కూడా కాచి చల్లార్చిన మంచినీటినే తాగు నీరుగా ఉపయోగించుకోవాలని సూచిం చారు. డయేరియాతో బాధపడుతున్న వారిలో ఎక్కువ మంది మాంసాహారం భుజించటం, రోడ్డు మార్జిన్లలో పానీపూరి, నూడిల్‌స, తినుబం డారా లు తినటం వలన కూడా వాంతులు, విరోచనాల బారినపడ్డారన్నారు. 27 కేసులు నమోదైఉండగా వారిలో 18 మంది పూర్తి స్వస్థతతో డిశ్చార్జ్



డయేరియాతో చికిత్స పొందుతున్న బాధితులను పలకరించి ఉపయోగించిన మంచినీటి గురించి ప్రశ్నిస్తున్న మున్సిపల్ ఆర్‌డి నాగ నరసింహారావు, కమిషనర్ మల్లేశ్వరరావు

అయ్యారన్నారు. అనంతరం మున్సిపల్ మంచినీటి రిజర్వాయర్లను పరిశీలించి మున్సిపల్ సమావేశ మందిరంలో సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు, డిఇఇ ఉలిసి శివకోటేశ్వరరావు, ఏఇ హనుమంతరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కొండూరి దుర్గాప్రసాద్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## భక్తులకు పారదర్శకంగా వసతి సేవలు



**తిరుమల,జూన్ 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు పారదర్శకంగా వసతి సేవలు అందించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు వసతి కల్పనవిభాగం అధికారులను ఆదేశించారు. తిరుమ లలో ఎన్ని గదులు అందుబాటులో ఉన్నాయి, ఎంతమంది యాత్రికులకు వసతి కల్పించవచ్చనే వివరాలు రాబ ట్టారు. మంగళవారం గోకులం అతిదిగృహంలో ఇఒ శ్యామలరావు జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, డిప్యూటీ ఇఒలు పి.హరీంద్రనాధ్, భాస్కర్, ఓఎస్‌డి నాయక్, ఐటి విభాగం శేషారెడ్డి, సందీప్‌రెడ్డి, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి తది తరు లుతో కలసి గదులు భక్తులకు అందించే విధానం తెలుసు కున్నారు. పదేపదే వసతి పొందుతున్న వారి వివరాలు, గదులు సక్రమంగా ఖాళీ చేయకపోవడం, ఇతర సమస్య లపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

**- టిటిడి ఇఒ శ్యామలరావు**

## శ్రీవారికి మొక్కులు తీర్చుకున్న గాయని సుశీల

**తిరుమల,జూన్ 25ప్రభాతవార్తప్రతినిధి:** సినీ గాయకురాలు పద్మభూషణ్ పి.సుశీల మంగళవారం ఉదయం ఏడుకొండల వేంక టేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్న ఆమెకు టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకు ముందు ఆమె తలనీలాలు సమర్పించారు.



ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి: సినీప్రముఖులు



**తిరుమల,జూన్ 25ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్ష దైవమ్ శ్రీవేంక టేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, నూతన ప్రభుత్వంలో ప్రజలు సంతో షంగా ఉండాలని స్వామివారిని పలువురు సినీప్రముఖులు వేడుకున్నారు. మంగళవారం ఉదయం సినీనటి శ్రీలీల, సినీ సంగీత దర్శకుడు తమన్, గాయకుడు కార్తీక్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించ ుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మొదటి ఘాట్‌లో రైలింగ్‌ను ఢీ కొన్నకారు

**తిరుమల,జూన్ 25ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్‌లో కారు అదుపుతప్పి రోడ్డుపక్కన రైలింగ్‌ను ఢీకొంది. దీంతో వాహనం కాల్వలోకి ఒరిగిపోయింది. ముందుభాగం దెబ్బతింది. కర్నాటక భక్తులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే వాహనాన్ని తప్పించి క్షతగాత్రులను రుయాకు తరలించారు.



## వలంటీర్ల రాజీనామాలపై కౌంటర్ దాఖలు చేయండి ప్రభుత్వం, ఇసిలకు హైకోర్టు ఆదేశం

**విజయవాడ, జూన్25, ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ వాలంటీర్లు తమ వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామా లపై దాఖలైన వ్యాజ్యంలో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ), రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.వాలంటీర్లు రాజీనామాలను ఆమోదించవద్దంటూ ఏపీ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ ఉత్తర్వులిచ్చారు.తదుపరి విచారణను జులై 22కు వాయిదా వేసినట్లు ప్రకటించారు. ఏపీలో మే 13న పోలింగ్ ముగిసే వరకు వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలను ఆమోదించకుండా రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసేలా ఈసీని ఆదేశించాలని కోరుతూ భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్ ఏప్రిల్ 22న హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసారు. పిటిషనర్ తరపు న్యాయవాది పీవీజీ ఉమేశ్‌చంద్ర వాదనలు వినిపిస్తూ..మూకుమ్మడి రాజీనామాలు నిష్పాక్షిక ఎన్నికల ప్రక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతాయన్నారు. గత ప్రభుత్వంలోని మంత్రులు తమను బలవంతంగా రాజీనామాలు చేయించారని వాలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రాణాల్లో తాజాగా ఫిర్యాదులు చేస్తున్నారని వివరించారు. మూకుమ్మడి రాజీనామాల వ్యవహారాన్ని తేల్చాలని కోరారు. దీనిపై ప్రభుత్వ, ఈసీల వైఖరి కోరాలని అన్నారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి... కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, ఈసీలను ఆదేశిస్తూ విచారణను జులై 22కి వాయిదా వేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 62,571 మంది వాలంటీర్లు రాజీనామా చేశారని ఏప్రిల్ 24న జరిగిన విచారణ సందర్భంగా ఈసీ హైకోర్టుకు వివరించింది.అయితే మిగిలిన వారిని ఏమీ చేస్తారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించినట్లు న్యాయవాదులు సమాచారం.

## ఆచార్య నాగార్జున దూరవిద్య కేంద్రం డిగ్రీ, పిజి పరీక్షా ఫలితాలు విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్ 25, ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వ విద్యా లయంలోని సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఫిబ్రవరి/మార్చి నెలల్లో నిర్వహించిన అండర్ గ్రాడ్యూయేషన్ (యూజి), పోస్టు గ్రాడ్యూయేషన్ (పిజీ) కోర్సుల ఫలితాలను మంగళవారం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ విడుదల చేశారు. అండర్ గ్రాడ్యూ యేషన్ కోర్సుల్లో ఇయర్ ఎండ్ సప్లిమెంటరీలో బిఏ,బికాం (జనరల్), (కంప్యూటర్ అప్లికేషన్), బిఎస్సీ, బిహెచ్‌ఎం, బిబిఏ,బిఎస్సీ(ఇన ్ఫర్మేషన్ టెక్నా లజీ), బిఎస్ ్స(ఫ్యాషన్ టెక్నాలజీ) కోర్సుల ఫలి తాలను విడుదల చేశారు.ఈ కోర్సులకు సంబం ధించి రీవాల్యుయేషన్‌కు ధరకాస్తు చేసుకునేవారు జూలై 4వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ.770లు చెల్లించి 9వ తేదీలోగా దూరవిద్యా కేంద్రం పరీక్షల కో-ఆర్డినేటర్‌కు ఆయా దరఖాస్తులు అందేలా పంపాలని డిస్టెన్స్ ఎడ్యుకేషన్ పరీక్షల డిప్యూటీ రిజిస్ట్రార్ సయ్యద్ జైనులాబ్దిన్ తెలిపారు.పోస్టు గ్రాడ్యూయేషన్ కోర్సులకు సెమిస్టర్ విధానంలో జరిగిన ఈ పరీక్షలకు ఎంకామ్,ఎంహెచ్‌ఆర్‌ఎం, ఎంఎల్ఐ ఎస్‌సి, సోషల్‌వర్క్, బిఎల్ఐఎస్సీ, ఎంఏ ఇంగ్లీష్, ఎకనామిక్స్, హిందీ, హిస్టరీ, పొలిట ికల్ సైన్స్,సంస్కృతం, సోషియాలజీ, తెలుగు, జర్నలిజం కోర్సుల ఒకటి,రెండు, మూడు, నాలుగు సెమిస్టర్ల ఫలితాలు ఉన్నాయి. కోరు ్సలకు రీవాల్యూయేషన్ ధరఖాస్తు చేసుకోవాలంటే జూలై 4వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ.960లు చెల్లించాలన్నారు.

జీవితంలో విజయం సాధించడానికి మనిషికి తెలివితేటలు ఉండీ అవకాశాలు వచ్చినంత మాత్రాన చాలదు. ఏకాగ్రత, లక్ష్యసిద్ధి అవసరం.

-సి.డబ్ల్యు వెండైట్

# లోక్‌సభలో తెలుగు 'వెలుగు'

సుదీర్ఘచరిత్ర, మరెంతో ప్రాముఖ్యత కలిగిన తెలుగుభాష స్వజనుల నుండే నిరాదరణకు గురవుతుందనే ఆవేదన చెందుతున్న ఈ తరుణంలో సోమవారం పార్లమెంటులో తెలుగు ప్రతిధ్వనించడం భాషాభిమానుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. తెలుగులో మాట్లాడడం నామోషిగా భావించే ఈ దురదృష్టపు రోజుల్లో కొత్తలోక్‌సభలో తెలుగు రాష్ట్రాలకు చెందిన కేంద్రమంత్రులు, సభ్యులు తెలుగులో ప్రమాణస్వీకారాలు చేయడం సర్వత్రా ఆనందం వ్యక్తమవుతున్నది. కొత్త లోక్‌సభలో కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న మంత్రులు తమ మాతృభాషలోనే ప్రమాణం చేశారు. తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న గంగాపురం కిషన్‌రెడ్డి,బండిసంజయ్, ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కింజారపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలుగులోనే ప్రమాణస్వీకారం చేశారు. ఇక ఆంధ్రప్రదేశ్‌నుంచి ఎన్నికైన పార్లమెంటు సభ్యులు పన్నెండు మంది తెలుగులో ప్రమాణస్వీకారం చేయగా, ఒకరు సంస్కృతంలో చేశారు. మంగళవారం ప్రమాణం చేసినవారిలో తమిళనాడుకు చెందిన కృష్ణగిరి ఎంపి గోపీనాథ్ తెలుగులో ప్రమాణం చేశారు. మొత్తం మీద ఈ పరిణామం తెలుగు ప్రజల్లో నూతనోత్సాహాన్ని రేకెత్తిస్తుందని చెప్పొచ్చు. తెలుగుభాష విషయంలో తెలుగు రాష్ట్రాల్లోనే పాలకులు వ్యవహరిస్తు న్న తీరు పలువిమర్శలకు గురవుతున్నది. తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటూనే మరొక పక్క తెలుగుభాష నిరాదరణకు గురవుతున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఇప్పుడేకాదు ఎక్కడో ఉన్న పశ్చిమబెంగాల్ ప్రభు త్వం తెలుగుభాషను గుర్తించి ఆ రాష్ట్రంలో తెలుగువారిని భాషాపరమైన మైనార్టీలుగా గుర్తిస్తున్నట్లు ఏనాడో ప్రకటించి ప్రోత్సహిస్తున్నది. ఇలా చేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయనే విమర్శలు వెలుగుచూస్తు న్నా తెలుగుభాషను అలా ఆ రాష్ట్రం గుర్తించడం ప్రతి తెలుగువారు సంతోషించదగ్గ పరిణామం. దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా ఎంతో మంది తెలుగువారు ఉన్నారు. కానీ తెలుగుభాష ప్రాముఖ్యత మాట్లాడేవారి సంఖ్య రాను రాను తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. దేశభాషల్లో ప్రథమ స్థానం హిందీదే. రెండో స్థానంలో బెంగాల్ ఉంది. 2001లో 8.1 శాతం ప్రజలు బెంగాలీ మాట్లాడుతుండగా 2011 నాటికి 8.3 శాతానికి చేరి దేశంలో రెండోస్థానాన్ని ప్రకటించుకున్నది. అప్పట్లో 7.19 శాతం మంది ప్రజలు మాట్లాడే తెలుగుభాష మూడో స్థానంలో ఉండేది. కానీ 2011 నాటికి తెలుగు మాట్లాడే వారి సంఖ్య 6.93 శాతానికి పడిపోవడంతో మూడోస్థా నాన్ని మరాఠి భాష దక్కించుకున్నది. 2001లో 6.99 శాతం ఉన్న మరాఠిభాష 2011 నాటికి 7.09 శాతానికి పెరిగింది. తెలుగు నాలుగో స్థానానికి చేరుకున్నది. ఇలా ఇతర భాషలు పెరుగుతుంటే తెలుగు మాత్రం తగ్గుతున్నదేమోననిపిస్తున్నది. తెలుగుభాషకు పుట్టినిల్లయిన తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగును ఏమాత్రం అమలు చేస్తున్నారో పరిశీలిస్తే నేతల త్రికరణశుద్ధి స్పష్టమవుతుంది. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిందని, సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలా అని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులీడాల్సిందే. అందుకు అనుకూలమైన, అవసరమైన భాష నేర్చుకోవచ్చు. అన్యభాషలను ద్వేషించమని చెప్పడం లేదు. కానీ మాతృభాషపై అభిమానం చంపుకోవడం మంచిదికాదు. మాతృభాషగావిశేష స్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరో భాషకు అగ్రతాంబూలాలు ఇవ్వడం క్షమించరాని నేరం.తెలుగు రాష్ట్రాల్లో ఇదే జరుగుతున్నది. తెలుగు మాట్లాడేవారి ని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం చిన్నచూపు చూడడం పరిపాటి అయింది. కొందరు తెలుగులో తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసే పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారనే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామోషిగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. తెలుగుభాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. వాటి అమలు గూర్చి పట్టించుకోవడం లేదు. పేరుకు అధికార సంఘాన్ని ఏర్పాటు చేశారు. విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లో రెండు అధికారభాషా సంఘాలు ఏర్పడ్డాయి. తెలుగు రాష్ట్రాల్లో తెలుగును నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారం కట్టబెట్టలేదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తెలుగు భాషకు సముచిత ప్రాధాన్యత ఇవ్వలేదనే చెప్పొచ్చు. అలాని ఏమీచేయడం లేదని కాదు. తెలుగుభాషాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని పాలకులు పదేపదే చెప్పుకుంటూనే ఉన్నారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలు జరుగుతున్న తీరును పరిశీలిస్తే సామాన్యులు సైతం ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు.అటు అభివృద్ధిపైన, ఇటు శాంతిభద్రతలపైన ఈ ప్రభావం పడుతుందంటే ఆశ్చర్యం కలగకతప్పదు. పోలీసు స్టేషన్‌లో నమోదు అవుతున్న కేసులు న్యాయస్థానంలో వాదనలు, ప్రతివాదనలు, చివరకు తీర్పులు ఆంగ్లంలోనే ఉండడంతో బాధితులకు అర్థంకాక అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. ప్రభుత్వ విభాగాల్లో ఇంగ్లీషు వాడడం వల్లఎన్నో వైఫల్యాలు జరుగుతున్నాయి. కనీసం ప్రభుత్వ శాఖలన్నింటిలోనైనా తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషిచేస్తే సామాన్యులకు ఎంతో మేలు చేసినవారవుతారు. ప్రపంచ మహాసభలంటూ పెద్దఎత్తున కార్యక్రమాలు చేయడమేకాదు త్రికరణశుద్ధిగా అమలుకు పాలకులు కృషి చేయాలి.

# స్పీకర్‌కు 'నిర్ణీత వ్యవధి' అవసరం!

**దేశవ్యాప్తంగా విచ్చలవిడిగా జరుగుతున్న పార్టీఫిరాయింపుల నిరోధానికి స్పీకర్‌కు ఉన్న విచక్షణాధికారాలే అడ్డంకిగా మారుతున్నాయి అనేది నిర్వివాదాంశం. ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే సంపూర్ణ అధికారం పార్లమెంటు, శాసనసభలలో స్పీకర్‌కు, రాజ్యసభలో సభ ఛైర్మన్‌కు ఇవ్వబడ్డాయి. ఈనిర్ణయాన్ని ఆక్షేపించాల్సిన అవసరంలేదు. స్పీకర్ అధికార పార్టీకి చెందిన వ్యక్తి కావడం విచారణకు నిర్ణీతవ్యవధి చట్టంలో కల్పించకపోవడమే. ఇది పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం సక్రమంగా అమలుకాకపోవడానికి ప్రధాన సమస్యగా మారింది.కనుక పార్టీఫిరాయించిన ప్రజా ప్రతినిధులపై వచ్చిన ఫిర్యాదులను విచారించి ఆ ఫిర్యాదుల పై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకునే విధంగా నిర్ణీత వ్యవధిని కల్పించాలి.**

కైలసాని శివప్రసాద్

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అనేది ప్రస్తుతం భారతదేశంలో ఒక మిథ్యగా మారింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని రూపొందించిన ప్రజాప్రతినిధులే ఈ చట్టాన్ని విస్మరించడం, ఉల్లంఘించడం దురదృష్టకరం. ఈ పరిణామం కచ్చితంగా ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమే. భారతదేశంలో 1967 సంవత్సరం నుంచి పార్టీ ఫిరాయింపులు మొదలయ్యాయి. అప్పటినుంచి పార్టీ ఫిరాయింపులకు అడ్డుకట్ట వేయాలని ఉభయ పార్లమెంటు సభలలో అనేక పర్యాయాలు అనేక చర్చలు జరిగాయి. ఫలితంగా 1985 సంవత్సరంలో అప్పటి దేశ ప్రధాని రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం భారత రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం 52వ రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా ఉభయ పార్లమెంటు సభల్లో ప్రవేశపెట్టబడింది. ఉభయ సభల్లో ఈ బిల్లు సులభంగా నెగ్గడం, రాష్ట్రపతి ఆమోదం పొందడం, అమల్లోకి రావడం చకచకా జరిగిపోయాయి. 1985వ సంవత్సరం మార్చి నెల 18వ తేదీ నుంచి పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చింది. అయినా 1991 సంవత్సరంలో భారతదేశ ప్రధాని కుర్చీలో కూర్చొన్న పి.వి.నరసింహారావు తన మైనారిటీప్రభుత్వాన్ని బలనిరూపణ సమయంలో గట్టెక్కించుకునేందుకు పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో ఉన్న లొసుగులను ఆసరా చేసుకుని వక్రమార్గాన్ని అనుసరించినట్లు అనేక వార్తలు వచ్చాయి. ఆ సమయంలో పార్లమెంటులో తెలుగుదేశంపార్టీకి 13మంది పార్లమెంటు సభ్యుల బలం ఉండేది. వారిలో ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులు బలనిరూపణ సమయంలో సభకు గైర్హాజరయ్యారు. ప్రధాని పివి నరసింహారావు స్వయంగా చొరవ తీసుకోవడం వలనే టిడిపికి చెందిన పార్లమెంటు సభ్యులు ఓటింగ్ సమయంలో సభకు గైర్హాజరైనట్లు అప్పట్లో బలంగా వినిపించింది. తరువాత జరిగిన రాజకీయ పరిణామాలు ఈ వార్తలకు ఊతమిచ్చేటట్లు కనిపించాయి. టిడిపికి చెందిన పార్లమెంటు సభ్యులు గైర్హాజరు వలన పివి.నరసింహారావు ప్రభుత్వం బలనిరూపణ పరీక్షలో సులభంగా గట్టెక్కింది. తరువాత భూపతిరాజు, విజయకుమార్ రాజు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరించిన తెలుగుదేశం పార్టీకి చెందిన 8 మంది పార్లమెంటు సభ్యులకు అప్పటి లోక్‌సభ స్పీకర్ శివరాజ్ పాటిల్ తెలుగుదేశం (వి)కి చెందిన ప్రత్యేక వర్గంగా ఆ పార్లమెంటులో గుర్తింపునిచ్చారు. కొద్ది రోజుల తరువాత తెలుగుదేశంపార్టీ (వి)అనే ప్రత్యేక వర్గానికి చెందిన 8 మంది పార్లమెంటు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో విలీనం అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి అదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరక అంటించడం శోచనీయం. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో ఉన్న లొసుగుల కారణంగా ఫిరాయింపులు ఆగకపోవడంతో చట్టాన్నిపటిష్టంగా తయారుచేయవలసిన ఆవశ్యకత మళ్లీ ఏర్పడింది. పర్యవసానంగా 2003వ సంవత్సరంలో 97వ రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో అదనంగా కొన్ని నియమాలు పొందుపరచబడ్డాయి. అయినా ప్రజాస్వామ్యవాదుల ఆశలు ఏమాత్రం నెరవేరే దాఖలాలు కనిపించలేదు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక, తమిళనాడు, గోవా,మణిపూర్, మధ్యప్రదేశ్, లాంటి అనేక రాష్ట్రాలలో దేశవ్యాప్తంగా పార్టీ ఫిరాయింపులు ఉధృతరూపం దాల్చాయి.ప్రజాప్రతినిధులు తాము గెలిచిన పార్టీ అధికారంలోకి రాకపోవడంతో అధికారం దక్కిన పార్టీలలోకి సులభంగా మారిపోతున్నారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్న ప్రజాప్రతినిధులు పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని నామమాత్రంగానైనా పరిగణనలోకి తీసుకున్న దాఖలాలు దేశంలో ఎక్కడా కనిపించడంలేదు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ఒకటి ఉందనే విషయం పార్టీ ఫిరాయి



స్తున్న ప్రజాప్రతినిధులకు తెలుసా? లేదా? అనేది అంతు చిక్కడం లేదు. లక్షలాది ప్రజలకు ప్రతినిధులుగా ఉండి నైతిక విలువలు పాటించడం, ప్రజాస్వామ్య విలువలు కాపాడడం,రాజకీయ జవాబుదారీతనం, చట్టాలను గౌరవించడం వంటి సహజ సూత్రాలను విస్మరించి జంపింగ్ జలానీలు పార్టీలు మారుతూ ఉండడం అమానుషం.అధికార పార్టీలోకి వెళితే తమ పదవికి పూర్తికాలం ఢోకా ఉండదనే భరోసాతో నిర్భయంగా ప్రజాప్రతినిధులు పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారు. అందుకు తగ్గట్టుగానే దేశవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు జరుగుతుండడం గమనార్హం. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, రెండు తెలుగు రాష్ట్రాలలోని అనేక మంది శాసనసభ్యులు గత రెండు దశాబ్దాలుగా యధేచ్ఛగా పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారు. ఒక విధంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో జరిగిన పార్టీ ఫిరాయింపులు వికృతరూపం దాల్చాయని చెప్పవచ్చు. అలా పార్టీ ఫిరాయించినవారంతా ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పదవీ కాలాన్ని పూర్తి చేసుకోవడం చర్చనీయాంశం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004, 2009లలో రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చొన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన వై.యస్. రాజశేఖర్ రెడ్డి టిఆర్‌యస్,తెలుగుదేశం పార్టీలకు చెందిన కొద్దిమంది శాసనసభ్యులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని స్వయంగా పార్టీ ఫిరాయింపులకు బీజం వేశారు. 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విడిపోయింది. 2014 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలలో పార్టీ ఫిరాయింపులు జుగుప్సాకరంగాజరిగాయి. తెలంగాణ రాష్ట్రంలో అప్పట్లో అధికారంలోకి వచ్చినవెంటనే టిఆర్‌యస్ పార్టీలోకి తెలుగుదేశం పార్టీకి చెందిన ఇద్దరు శాసనసభ్యులు ఫిరాయించారు. ఆ ఇద్దరిలో ఒకరు కెసిఆర్ ప్రభుత్వంలో అసహజ పద్ధతులలో మంత్రిపదవి చేపట్టడం పలు విమర్శలకు తావిచ్చింది. 2016లో తెలుగుదేశంపార్టీకి చెందిన మొత్తం పదిహేనుమంది శాసనసభ్యులు టిఆర్‌యస్ పార్టీలో చేరిపోయారు.దాంతో టిఆర్‌యస్ పార్టీ లో టిడిపి విలీనం అయినట్లయింది. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పన్నెండుమంది శాసనసభ్యులు టిఆర్‌యస్ పార్టీలోకి జంప్‌చేశారు.అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీలోకి వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకిచెందిన 23 మంది శాసనసభ్యులు ఫిరాయించారు. వారిలో ఇద్దరు చంద్రబాబునాయుడు మంత్రివర్గంలో స్థానం సంపాదించి ఫిరాయింపులను మరోస్థాయికి చేర్చారు. 2018లో రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చిన టిఆర్‌యస్ పార్టీలోకి కాంగ్రెస్ పార్టీకి చెందిన పదహారు మంది శాసనసభ్యులు ఫిరాయించారు. అప్పట్లో కాంగ్రెస్‌పార్టీకి శాసనసభలో 19 మంది సభ్యులు మాత్రమే ఉండేవారు. దాంతో తెలంగాణ రాష్ట్ర శాసనసభలో అధికార టిఆర్‌యస్ పార్టీలో కాంగ్రెస్‌పార్టీ విలీనం అయినట్లయింది. 2019లో రాజ్యసభలో తెలుగుదేశం పార్టీకి ఆరుమంది సభ్యుల బలం ఉండేది. వారిలో నలుగురు సభ్యులు బిజెపి తీర్థంపుచ్చుకున్నారు. దాంతో రాజ్యసభలో బిజెపిలో టిడిపి విలీనమైంది. 2019లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీలోకి తెలుగుదేశం పార్టీకిచెందిన నలుగురు శాసనసభ్యులు అధికారికంగా చేర కుండానే అధికార పార్టీ మీటింగులకు హాజరవుతూ, పార్టీకార్యక్రమాలలో పాల్గొనేవారు. 2023లో తెలంగాణ రాష్ట్రం లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలోకి కొద్దిరోజుల వ్యవధిలోనే టిఆర్‌యస్ పార్టీకి చెందిన ముగ్గురు శాసనసభ్యులు వలస వెళ్లారు. వీరిలో ఒక శాసనసభ్యుడు తన శాసనసభా స్థానానికి రాజీనామా చేయకుండానే ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో వలస వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేశారు. ఈ పరిణామం ఫిరాయింపులలో వింత పోకడలకు దారితీసింది. ఈవిధంగా అప్రజాస్వామిక పద్ధతులలో పార్టీలు మారుతున్న ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకుని అనర్హత వేటువేయమని సంబంధిత శాసనసభా స్పీకర్‌కు ఫిరాయింపుదారుల మాతృపార్టీలు ఫిర్యాదుచేస్తున్నాయి.తనకున్న విచక్షణాధికారాలతో ఆ ఫిర్యాదులను స్పీకర్ బుట్టదాఖలు చేస్తున్నారు. కొన్ని సందర్భాలలో మాత్రమే పార్టీలు మారిన ప్రజాప్రతినిధుల సమయం ముగుస్తున్న చివరిరోజులలో తూతూమంత్రంగా కొందరిపై అనర్హతవేటు వేసిస్పీకర్ మమా అనిపిస్తున్నారు. దేశవ్యాప్తంగా విచ్చలవిడిగా జరుగుతున్న పార్టీఫిరాయింపుల నిరోధానికి స్పీకర్‌కు ఉన్న విచక్షణాధికారాలే అడ్డంకిగా మారుతున్నాయి అనేది నిర్వివాదాంశం. ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే సంపూర్ణ అధికారం పార్లమెంటు, శాసనసభలలో స్పీకర్‌కు, రాజ్యసభలో సభ ఛైర్మన్‌కు ఇవ్వబడ్డాయి. ఈ నిర్ణయాన్ని ఆక్షేపించాల్సిన అవసరంలేదు. స్పీకర్ అధికార పార్టీకి చెందిన వ్యక్తికావడం విచారణకు నిర్ణీతవ్యవధి చట్టంలో కల్పించకపోవడమే. ఇది పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం సక్రమంగా అమలుకాకపోవడానికి ప్రధాన సమస్యగా మారింది.కనుక పార్టీఫిరాయించిన ప్రజాప్రతినిధులపై వచ్చిన ఫిర్యాదులను విచారించి ఆ ఫిర్యాదులపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకునేవిధంగా నిర్ణీతవ్యవధిని కల్పించాలి. ●

కలకాలం నిలిచిపోయే పనులు చేయడంలో ఖర్చు అయిన జీవితమే చాలా ఉపయోగకరమైన జీవితం.



విలియం జేమ్స్

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దానిమీద మరకపడితే,మళ్లీ తెలుపు కావడం కష్టం.



బెంజిమెన్ ఫ్రాంక్లిన్

# మాదకద్రవ్యాల వినియోగానికి అడ్డుకట్టేది?

రామకిష్టయ్య సంగన భట్ల

ప్రపంచాన్ని మాదకద్రవ్యాల ముక్తం చేయాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు సహకారాన్ని, చర్యలను బలోపేతం చేసేందుకు ప్రతి యేడాది జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 7,1987న చేసిన తీర్మానం 42బై 112 ద్వారా ప్రతి సంవత్సరం జూన్ 26వ తేదీని అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేకదినోత్సవంగా జరపాలని నిర్ణయించింది. ఈ తీర్మానం 1987 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ డ్రగ్ అబ్యూస్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్ నివేదిక ఇతర అంశాలపై మరికొన్ని చర్యల కోసం సిఫార్సుచేసింది. ప్రపంచవ్యాప్తంగా ది యునైటెడ్ నేషన్స్ ఆఫీస్‌ఆన్ డ్రగ్స్‌అండ్ క్రైమ్ ఈ రోజున మత్తు పదార్థాల వల్ల ఏర్పడే సమస్యల పట్ల చైతన్యం కోసం అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. ప్రతి యేటా జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాలను స్వాధీనపర్చుకుని దేశదేశాల్లో బహిరంగంగా వాటిని తగులబెట్టడం,బహిరంగ సభలు, ప్రదర్శనల ద్వారా ప్రజలను చైతన్యపర్చుడం మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడం వంటిచర్యలను పెద్దఎత్తున ఐరాస ప్రోత్సహిస్తోంది.మాదకద్రవ్యాలు మానసిక స్థితిపై ప్రభావం చూపడమే కాకుండా శరీరంలోని అన్ని అవయవాలను అస్తవ్యస్తం చేస్తాయి. వాటికి బానిసలై ఒక్కసారిగా దూరమైన వారి ప్రవర్తన చాలా భిన్నంగా ఉంటుంది. వీటికి అలవాటుపడి ప్రాణాలు కోల్పోతున్న వారెందరో, ఇంతకుముందు ఇరవై అయిదేళ్ల వయస్సులో వ్యసనాలకులోనైనవారు ఇప్పుడు పదహారేళ్లకే ఈ పదార్థాలను వాడుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. మత్తుపదార్థాల వాడకం వల్ల మెదడులో కొన్ని రసాయనాలు విడుదలవుతాయి. వాటిని ఎండార్ఫిన్స్ అంటారు. మత్తు ఉంటేనే ఎండార్ఫిన్స్ విడుదలవుతాయి. అవి దొరకని సమయంలో వారు నీరసంగా కనిపిస్తారు. కుటుంబ విలువలు విచ్ఛిన్నం కావడం, కుతుహలం, పిచ్చెక్కిస్తున్న పోటీ, భావోద్వేగ సమస్యలు,నిత్యజీవిత సమస్యల ఒత్తిడులు, చేతిలో డబ్బు బాగా ఆడడం, యువకులలో, పెద్దలలో వృత్తినిపుణులలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుండడానికి మరికొన్ని కారణాలు. మాదకద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్‌స్టెన్సస్ చట్టాన్నిచేసింది. ఈమత్తు మందులు పండించేవారు, వ్యాపారం చేసేవారు,చట్టపరంగా కఠినంగా శిక్షార్హులు.మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేస్తూ వీటిని తీసుకునే వారిని డీఅడిక్ట్ చేసేందుకు సహకారం అందించాలి. ●

# ప్రజావాక్కు



## పరీక్షకుడు పరీక్ష తప్పాడు

దేశంలో ఉన్నతవిద్యల్లోప్రవేశానికి ఏర్పరుచుకున్న పరీక్షా వ్యవస్థ లోపభూయిష్టంగామారి విద్యార్థి లోకానికి శాపంగా మారింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వైఫల్యం వల్ల పలుపరీక్షల వాయిదాలు, రద్దులతో విద్యాసంవత్సరానికి, విద్యార్థులకష్టానికి, తల్లిదండ్రుల ఆర్థిక స్థితికి తగులుతున్న దెబ్బల తీవ్రత గణింపలేనిది. లక్షలాది విద్యార్థులు రాసిన యూజిసి నెట్‌పరీక్ష ఒకటిరద్దు కాగా, రాయబోయేది మరొకటి వాయిదా పడింది. ఇప్పుడు నీట్ పీజీ ప్రవేశపరీక్ష ఆఖరు నిమిషంలో వాయిదాపడింది. మొదట నీట్ పరీక్షలో బయటపడ్డ తీవ్ర లోపాలు సుప్రీంకోర్టులో బాధితులు కేసు వేసేవరకూ ప్రభుత్వాన్ని కదిలించలేదు. తప్పులేమీ జరగలేదంటూ వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు కొన్నిచోట్ల మాత్రమే అలాజరిగాయని అంటుంది. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా జరపడానికి సూచనలు కోరుతూ నిపుణుల కమిటీ ఏర్పాటు చేయడం ముదావహం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## డ్రైవర్లకు సూచనలు ఇవ్వాలి

ఉభయ రాష్ట్రాల్లో అనేక మార్లు వివాహ వేడుకకు ట్రావెల్ బస్‌లలో ప్రయాణించిన వారు బస్‌అతివేగం, డ్రైవర్ విశ్రాంతి కొరతవల్ల విగత జీవులుగా మారిన దుర్ఘటనలు అనేకం. వేగపరిమితి లేకుండా గమ్యం చేరడమే ముఖ్యం కాదని తెలిసినా, డ్రైవర్ల పోటీ, ఇతర కారణాల వల్ల కొన్ని చోట్ల రహదారుల దుస్థితివల్ల ప్రమాదాలు కోరి తెచ్చుకునే రీతిలో ఉంటున్నాయి.రవాణా అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి, పాటించని వారిపై చర్య తీసుకోవచ్చు. బస్ ఓనర్లు కూడా సిబ్బందిని ఆ విధంగా సూచనలు ఇవ్వాలి.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

## విద్యార్థులు తక్కువ.. కాలేజీలు ఎక్కువ

హైస్కూళ్లలో కూడా అప్‌గ్రేడ్ చేసి ఇంటర్ కాలేజీలుగా మార్చారు.మరోకపక్క ప్రైవేట్ కళాశాలల ప్రాబల్యం కొనసాగుతూనేఉంది. ఎక్కువ మంది హాస్టల్ సదుపాయమున్నకళాశాలల్లో జాయినవ్వడానికే ప్రాధాన్యతనిస్తారు. అధికారులేమో అనాలోచితంగా విద్యార్థులను జాయిన్ చేయమనిఒత్తిడులు తెస్తుంటారు.చివరికి ప్రభుత్వ కళాశాలలు బోసిపోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకుంటే మంచిది.

-డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

## కోర్టు తీర్పును గౌరవించరా?

పులివెందుల గుత్తేదార్ల బిల్లుల చెల్లింపులకు కోర్టుకు వెళదాం అని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉంది. ఒక్క పులివెందుల గుత్తేదారులే కాదు, రాష్ట్రవ్యాప్తంగా వేలకోట్లు బకాయిలు పెట్టింది వైకాపా ప్రభుత్వమే. అప్పులు తీసుకొచ్చి అయినవాళ్లకు, కమిషన్ ముట్టచెప్పిన వారికి చెల్లింపులు చేశారు. అలాగే తన హయాంలో 14వేల పైచిలుకుకోర్టు ఉత్తర్వుల ఉల్లంఘనలు జరిగాయి. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాసి ఆటవిక పాలన సాగించారు. ఇంకా ఏ మొహం పెట్టుకొని కోర్టుకి వెళతారు?ప్రజలు నవ్వుకోవడం కాదు, అసహ్యించుకుంటున్నారు. ఒకసారి అవకాశం ఇచ్చినందుకు సిగ్గుపడుతున్నారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## నిరాశలో వైద్య విద్యార్థులు

దేశవ్యాప్తంగా ఉన్న వైద్యకళాశాలల్లో ఎండి, ఎంఎస్, మెడికల్ పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కొరకు జూన్ 23న జరగాల్సిన నీట్ ప్రవేశ పరీక్ష కొన్ని గంటల ముందు వాయిదా పడింది. ఈ చర్యతో గత యేడాదిగా ఈ పరీక్ష కొరకు సిద్ధమైన వైద్య విద్యార్థులు నిరుత్సాహపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని కేంద్రం వెల్లడించింది. నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ తీసుకున్న నిర్ణయం ముందు జాగ్రత్త చర్యగా భావిస్తున్నప్పటికీ గతకొద్ది రోజులుగా నీట్ యుజి ప్రశ్న పత్రం లీకేజీ వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో కనీసం రెండు మూడు రోజుల ముందు నీట్ పీజీ పరీక్ష వాయిదా నిర్ణయాన్ని ప్రకటించి ఉంటే బాగుండేది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## వాటర్ షెడ్‌తో కూరగాయల సాగు

టమాటా ఉల్లితోపాటు మిగిలిన కూరగాయల సాగు విస్తృతంగా చేపట్టడంతోపాటుఎగుమతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. దానికి ఉపాధి హామీల ద్వారా మరింత ప్రోత్సహకాలు అందించడం అవసరం.ప్రధానమంత్రి కృషి సించాయి యోజన ద్వారా దాదాపు 20కుంటల స్థలంలో కూరగాయల సాగు చేసే అవకాశం ఉంది. ఉల్లి లాంటి పంటల కొరకు ఒక్క మహారాష్ట్ర మీదనే ఆధారపడటం మంచిది కాదు. పంటల విస్తృతి వేరే రాష్ట్రాలకు కూడా విస్తరించాలి. వాటర్ షెడ్ ద్వారా కూరగాయల సాగు చేసి ఉత్పత్తిని పెంచుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

# 'విద్యుత్' చుట్టూ ముసురుతున్న చీకట్లు!



మహేష్‌కుమార్ గౌడ్

గత బిఆర్‌ఎస్ సర్కార్ హయాంలో చత్తీస్‌గఢ్‌తో జరిగిన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, యాదాద్రి, భద్రాద్రి థర్మల్‌ప్లాంట్ల నిర్మాణపనుల్లో జరిగిన అక్రమాలు నిగ్గు తేల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జ్యుడీషియల్ కమిషన్ వేసింది. ఈ విచారణలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కమిషన్‌నోటీసులు జారీచేసింది.యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం టెండర్ పద్ధతిలో కాకుండా నామినేషన్ విధానంలో చేపట్టడం సహా విద్యుత్‌కొనుగోలు ఒప్పందాల వల్ల రాష్ట్రప్రభుత్వంపై అదనపు భారం పడినట్లుగా ప్రాథమికంగా గుర్తించామని, ఆయా అంశాల్లో సమగ్ర సమాచారం కోసం కెసిఆర్‌తోపాటు 25 మంది అధికారులు, ప్రజాప్రతినిధులకు లేఖలు రాసినట్లు జస్టిస్ నర్సింహారెడ్డి తెలిపారు. ఈ నోటీసులపై కెసిఆర్ కమిషన్ ఛైర్మన్‌పై ఎదురుదాడికి దిగారు. వచ్చి వివరణఇవ్వాలని కమిషన్ ఛైర్మన్ ఆదేశిస్తే విచారణకు తాను రాలేనని,మీరే విచారణ కమిషన్ ఛైర్మన్ పదవినుంచి దిగిపోవాలంటూ 12 పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. తమ ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లు, పవర్ ప్రాజెక్టుల నిర్మాణంలో అవకతవకలేవీ జరగలేదని, ఈ అంశంపై ఎంక్వైరీ చేయించడం చట్ట విరుద్ధమని కెసిఆర్ పేర్కొన్నారు.రాజకీయ కక్షలతోనున్న, అప్పటి నా ప్రభుత్వాన్ని, అప్రతిష్టపాలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ కమిషన్ ఏర్పాటు చేసిందన్నారు.మీ తీరు న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉన్నదని, విచారణ పూర్తికాకముందే తీర్పును ప్రకటించినట్లున్నదని, అందువల్ల మీముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనముండదని, కనుక ఈ ఎంక్వైరీ కమిషన్ బాధ్యతల నుంచి స్వచ్ఛందంగా వైదొలగాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు కెసిఆర్ ఈ లేఖలో పేర్కొన్నారు. ఎలాగూ తాను చేసిన అవినీతిని కమిషన్ బయటపెడుతుందని కెసిఆర్‌కు తెలుసు.కెసిఆర్ విద్యుత్ వ్యవస్థను అస్తవ్యస్తం చేయడం ద్వారా తెలంగాణ డిస్కమ్‌లు అప్పుల భారంలో కూరుకుపోయాయి. రాష్ట్రం ఏర్పడే నాటికి రూ. 12,186 కోట్లు అప్పులుండగా, పదేళ్ల కాలంలో డిస్కంలపై రుణభారం రూ. 81,516కోట్లకు చేరుకున్నాయి. దీనిలో డిస్కమ్‌లకు ప్రభుత్వం చెల్లించాల్సిన అన్నిరకాల బకాయిలు మొత్తం రూ.43,770 కోట్లుగా ఉన్నది. దీనిలో ఎత్తిపోతల పథకాలతోపాటు వివిధ ప్రభుత్వశాఖలు కలిపి గత యేడాది అక్టోబర్‌నాటికి చెల్లించాల్సిన బకాయిలు రూ.28,842.72 కోట్లు. రాష్ట్రంలో నాలుగువేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన యాదాద్రి థర్మల్ పవర్‌ప్రాజెక్టును 2015లో ప్రతిపాదించిన సమయంలో నిర్మాణ వ్యయం రూ.25,009 కోట్లు కాగా ఒక మెగావాట్‌కు రూ.6.27 కోట్ల చొప్పున ప్రతిపాదించగా, ప్రస్తుతం నిర్మాణ అంచనా వ్యయం రూ. 34,543 కోట్లకు చేరిన ఒక మెగావాట్‌కు వ్యయం రూ.8.64 కోట్లకుచేరింది. రామగుండంలోని ఎన్‌టిపిసి తొలిదశలో ఒక మెగావాట్ కు రూ. 7.63 కోట్లు మాత్రమే అయింది. కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీతో కట్టిన భద్రాద్రిలోని 1080 మెగావాట్ల పవర్ ప్రాజెక్టును మెగా



వాట్‌కు రూ.6.75 కోట్లతో ప్రతిపాదించి ఏడేళ్ల కాలంలో పూర్తిచేయడంతో ఒక మెగావాట్ రూ.9.74కోట్లకు చేరింది. ఇదేగాక యాదాద్రి పవర్ ప్రాజెక్టును బొగ్గుదొరికే స్థలానికి 360కి.మీ.ల దూరాన ఏర్పాటు చేశారు. బొగ్గును రైలు మార్గంలో తరలించి కరెంట్ ఉత్పత్తి చేయడంవల్ల యేటా రూ.803 కోట్లు అదనంగా ఖర్చవుతుంది. రామగుండంలో తెలంగాణకోసం ప్రత్యేకంగా 2400 మెగావాట్ల ప్లాంట్ నిర్మిస్తామని గత బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని అడిగితే, భూమి, నీరు ఇవ్వకుండా సతాయించిందని ఎన్‌టిపిసి ఛైర్మన్ గురుదీప్ స్వయంగా పార్లమెంట్ కమిటీకి చెప్పారు. కెసిఆర్ సహకరించి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి పెట్టుబడి పెట్టాల్సినఅవసరం లేకుండా ఎన్‌టిపిసి 2400 మెగావాట్ల ప్లాంట్ నిర్మించి రాష్ట్రానికి కరెంట్ ఇచ్చేది. పునర్విభజన చట్టంప్రకారం తెలంగాణకు రావాల్సిన 4వేల మెగావాట్ల ఎన్‌టిపిసి విద్యుత్ పదేళ్లయినా పూర్తిగా అందుబాటులోకిరాలేదు.ఇప్పటిదాకా 1600మెగావాట్ల ప్లాంట్ మాత్రమే అందుబాటులోకి వచ్చింది. ఇటీవల మొదలుపెట్టిన రెండో దశ 2400మెగావాట్ల ప్లాంట్ పూర్తికావాలంటే మరో ఐదేళ్ల పడుతుంది.ప్రస్తుతం ఎన్‌టిపిసిలో ఒక యూనిట్‌ధర రూ. 5.90ఉంది. రెండోదశ పూర్తయేసరికి యూనిట్ కాస్ట్‌రూ.8 నుంచి రూ.9 దాకా పెరుగుతుందని ఇప్పటి ప్రభుత్వానికి రిపోర్టులు అందాయి. ఇదే సమయంలో సోలార్‌ఎనర్జీ కార్పొరేషన్ సోలార్ విద్యుత్‌ను రాబోయే 25యేళ్ల కాలానికి యూనిట్‌కు రూ.5.59కే ఇవ్వడానికి ముందుకు వచ్చింది. చౌకగా దొరికే ఈవిద్యుత్‌ను ప్రజలకుఇస్తే మంచిదని కొత్తగా ప్రభుత్వం ఎన్‌టిపిసితో పిపిఎలు చేసుకోలేదు. చత్తీస్‌గఢ్ కరెంట్ ఒక్కోయూనిట్ కొనుగోలు ధర రూ.3.90 అని కెసిఆర్ తెలిపారు.కానీ 2017నుంచి2022 వరకుకొన్న17,996 మిలియన్ యూనిట్లకు చత్తీస్‌గఢ్‌కు తెలంగాణ డిస్కంలు రూ.7,719కోట్లు చెల్లించాయి.ఇంకా రూ.1,081 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందనిడిస్కంలు చెబుతున్నాయి.కరెంట్ సరఫరా లైన్‌ఛార్జీలు రూ.1,362కోట్లు దీనికి అదనం.ఇవన్నీ లెక్కిస్తే ఒక్కోయూనిట్ ఖర్చు రూ.5.64అయిందని డిస్కంలు వెల్లడించాయి. దీనిప్రకారం దాదాపు రూ.3,110 కోట్లు అదనపు భారంపడింది. తెలంగాణ డిస్కంలు రూ. 1,081 కోట్లు బకాయిలు ఉన్నట్లు చెబుతుండగా చత్తీస్‌గఢ్ విద్యుత్ సంస్థలు మాత్రం రూ.1,715 కోట్లు ఇవ్వాలని చెబుతున్నాయి. చత్తీస్‌గఢ్ 2022, ఏప్రిల్ నుంచి విద్యుత్ సరఫరా నిలిపివేసింది.దీనితో బహిరంగ మార్కెట్‌నుంచి రూ.2,083 కోట్లు చెల్లించి కరెంట్ కొనాల్సి వచ్చింది. చత్తీస్‌గఢ్ నుంచి కరెంట్ తెచ్చుకునేందుకు పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ లైన్ కారిడార్‌ను అద్దెకుతీసుకోవాల్సివచ్చింది. రెండువేల మెగావాట్లకు లైన్‌రిజర్వ్ చేసుకున్నారు. దీనికి రూ. 638 కోట్లు అదనపు ఛార్జీలు చెల్లించాల్సివచ్చింది.కానీ వెయ్యిమెగావాట్లుమాత్రమే కరెంట్ తీసుకున్నారు. దీనితో వెయ్యి మెగావాట్ల కరెంట్ రాకున్నా పరిహారం కింద రూ.261 కోట్లుకట్టాలని డిస్కంలకు పిజిసిఐఎల్ నోటీసులు జారీచేసింది. ఈవిధంగా కెసిఆర్ ప్రభుత్వానికి ముందుచూపులేకపోవడం,విద్యుత్ ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేయలేకపోవడం, విద్యుత్ ఒప్పందాల్లో అవినీతి కారణంగా విద్యుత్ సంస్థలు తీవ్ర నష్టాల్లో మునిగిపోయాయి.ప్రస్తుతం రాష్ట్రంలో రోజువారీ విద్యుత్ డిమాండ్ గరిష్టంగా 15,622 మెగావాట్లు కాగా 2031–32 నాటికి 27,059 మెగావాట్లకు చేరుతుందని అంచనా. పెద్దఎత్తున సాంప్రదాయేతర ఇంధన ఉత్పత్తి, సరఫరాకు ముందుకు వచ్చే ప్రైవేట్ కంపెనీలను ఆహ్వానించి ఒప్పందాలు చేసుకోవాలని ఈ ప్రభుత్వం భావిస్తోంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఢిల్లీ మంత్రి అతిశి నిరవధిక దీక్ష విరమణ



**న్యూఢిల్లీ,జూన్ 25:** ఢిల్లీలో ఎదురయిన నీటిసంక్షోభంపై నిరవధిక దీక్ష చేస్తున్న ఆప్ ప్రభుత్వ మంత్రి అతిశి ఆరోగ్యం క్షీణించడంతో మంగళవారం దీక్షను విరమించారు. ఆమెకు రక్తంలో చక్కెరస్థాయి పడిపోయిందని వైద్యులు వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించాలని లేనిపక్షంలో ఆమె ప్రాణానికి ప్రమాదమని హెచ్చరించారు. అందువల్లనే తెల్లవారుఝామున నాలుగు గంటలకు అతిశిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఐసియులో కోలుకుంటున్నారు. అతిశి రక్తంలో చెక్కరస్థాయి అర్ధరాత్రికి 43కి పడిపోతే తెల్లవారుఝామున మూడు గంటలకు 36కి చేరిందని ఆప్ నాయకులు వెల్లడించారు. గడచిన ఐదురోజులుగా ఆమె ఘనాహారం ఏదీ తీసుకోలేదని పార్టీ సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టు చేసింది. రోజురోజుకూ ఆమె ఆరోగ్యం క్షీణిస్తుండటంతో ఆమెను లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ ఆసుపత్రికి తరలించినట్లు ఆప్ వెల్లడించింది. ఈనెల 21వ తేదీనుంచి ఆమె నిరవధిక దీక్షను ప్రారంభించింది. ఢిల్లీలో నెలకొన్న వేసవి వడగాడ్పుల తీవ్రత ఉన్నప్పటికీ ఆమె దీక్షను కొనసాగించారు. బిజెపి ఆధ్వర్యంలోని హర్యానా ప్రభుత్వం దేశ రాజధానికి మంచినీటిని అందించడంలేదని ఆమె ఆరోపించారు. హర్యానా ఢిల్లీలోని 28 లక్షల ప్రజలకు మంచినీటిని అడుకుంటున్నదని, రోజుకు 100 మిలియన్ గాలన్ల నీటిని విడుదలచేయాల్సి ఉండగా తక్కువ సరఫరాచేస్తోందని ఆమె విమర్శించారు. దేశరాజధానిలో 2.8 లక్షలమంది ప్రజలున్నారని, వారంతా ఇపుడు చుక్కనీటికోసం తహతహలాడుతున్నారన్నారు. తక్షణమే ఢిల్లీకి నీటి వాటాను విడుదలచేయాలని ఆమె డిమాండ్‌చేసారు. ఇదిలా ఉంటే ఆమ్ ఆద్మీపార్టీ ఒక ప్రకటన విడుదలచేస్తూ అతిశి నాలుగురోజుల్లో రెండు కిలోలు బరువు తగ్గిపోయారని ఆందోళన వ్యక్తంచేసింది. దీక్షకు ముందు ఆమె బరువు 65.8 కిలోలుగా ఉన్నారని, ఇపుడు 63.6 కిలోలకు తగ్గారని, గడచిన నాలుగురోజుల్లోనే 2.2 కిలోలు తగ్గారని ఆప్ తన ప్రకటనలో వెల్లడించింది. ఆమె రక్తంలో చక్కెరస్థాయి 28 యూనిట్లుతగ్గిపోయిందని, మొదటిరోజుకంటే నాలుగు రోజులకు మరింతగా క్షీణించారని వివరించింది. అంతకుముందు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ఆప్ నేతల బృంతంతో సమావేశం అయి చర్చలు జరిపారు. హర్యానా ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్‌షైనీతో మాట్లాడామని, అదనపు నీటిని విడుదలచేయగలమా లేదా అన్నది కచ్చితంగాపరిశీలించి న్యాయంచేస్తామని చెప్పారన్నారు. ఆప్ నేత ఎంపి సంజయ్‌సింగ్ మాట్లాడుతూ 43 ఏళ్ల ఢిల్లీ జలవనరుల మంత్రిని ఢిల్లీలోని లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.



## మోడీకి ఆ చెడు అలవాటు ఉంది..

### బిజెపి సీనియర్ నేత సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జూన్ 25:** కేంద్ర మాజీ మంత్రి, బిజెపి నేత సుబ్రమణ్యస్వామి గత కొంతకాలంగా ప్రధాని నరేంద్రమోడీపై విమర్శలు గుప్పిస్తున్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అప్పట్లో విధించిన ఎమర్జెన్సీ గురించి మోడీ మాట్లాడటంపై ఆయన స్పందించారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా మోడీ పోరాడలేదు. ఆ సమయంలో ఆయన గుజరాత్‌లో ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్‌గా ఉన్నారు. బాబుభాయ్ నేతృత్వంలోని జనతా మోర్చా సర్కార్ గుజరాత్‌లో ఉన్న కారణంగా రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు రాలేదు. ఇలాంటి అంశాల్లో క్రెడిట్ కొట్టేయాలనే ఓ చెడ్డ అలవాటు మోడీకి ఉంది అని సుబ్రహ్మణ్యస్వామి ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. దేశవ్యాప్తంగా నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీ సంచలనం సృష్టిస్తున్న వేళ సుబ్రహ్మణ్యస్వామి బిజెపిపై విమర్శలు గుప్పించారు. పార్లమెంట్‌లో మెజారిటీ లేని ప్రభుత్వం ఉంది. దేశంలో నిరుద్యోగుల సంఖ్య భారీగా పెరిగిపోతోంది. ఎవరు గెలిచినా విద్యార్థుల కష్టాలో పట్టించుకోరు? పిల్లల జీవితాలతో ఆడుకోవడం, వారి కలలను నాశనం చేయడమే వారి పని అని సుబ్రహ్మణ్య స్వామి తీవ్రంగా స్పందించారు.



## ఎంపిగా ప్రమాణం చేసిన ఇందిర హంతకుడి కుమారుడు సరబ్‌జీత్ ఖల్సా

**న్యూఢిల్లీ, జూన్ 25:** దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీని హత్య చేసిన బాడీగార్డుల్లో ఒకరైన బీంట్‌సింగ్ కుమారుడు సరబ్‌జీత్‌సింగ్ ఖల్సా మంగళవారం లోక్‌సభలో ఎంపిగా ప్రమాణస్వీకారం చేశారు. పంజాబ్‌లోని ఫరీద్‌కోట్ లోక్‌సభ స్థానం నుంచి ఖల్సా స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. మంగళవారం ఆయన లోక్‌సభలో పంజాబీ భాషలోనే ఎంపిగా ప్రమాణం చేశారు. ప్రమాణస్వీకారం ముగిసిన తర్వాత 'వహే గురూజీ కా ఖల్సా, వహే గురూ జీకీ ఫతేహ్' అని సరబ్‌జీత్ వ్యాఖ్యానించారు.

# జూలైలో రష్యా పర్యటనకు ప్రధాని మోడీ



**మాస్కో, జూన్ 25 :** ప్రధాని నరేంద్రమోడీ జూలైలో రష్యాలో పర్యటించనున్నారని సమాచారం. భారత్-రష్యా మధ్య వార్షిక చర్చల నిమిత్తం ఈ పర్యటన జరగనుంది. అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ వర్గాలను ఉటంకిస్తూ రష్యా అధికారిక మీడియా సంస్థ వెల్లడించింది. మోడీ పర్యటన విషయంలో రష్యా నుంచి బహిరంగ ఆహ్వానం ఉందని, పుతిన్‌తో ఆయన సమావేశం ఉంటుందని మార్చి నెలలో క్రెమ్లిన్ వెల్లడించింది. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య నేపథ్యంలో భారత్ స్వతంత్ర వైఖరి ప్రదర్శిస్తోంది. అమెరికా, ఐరోపా సమాఖ్య ఆంక్షలు ఉన్నప్పటికీ.. మనం మాత్రం రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న సంగతి తెలిసిందే. భౌగోళిక, రాజకీయ పరిస్థితుల సంగతి ఎలా ఉన్నా.. మాస్కో-ఢిల్లీ మధ్య సంప్రదాయ స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతాయని గతంలోనే పుతిన్ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ పరిణామాలపై తాను మోడీతో మాట్లాడానని చెప్పారు. ఈ సమస్యకు శాంతియుత పరిష్కారం దిశగా భారత ప్రధాని తన వంతు ప్రయత్నాలు చేస్తారని తనకు తెలుసన్నారు. అలాగే తన స్నేహితుడు మోడీని కలుసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని, ఆయన రష్యా వస్తే.. వర్తమాన అంశాలు, రెండు దేశాల సంబంధాల బలోపేతం గురించి మాట్లాడుకునే అవకాశం ఉంటుం దన్నారు. అందుకే ఆయన తన దేశంలో పర్యటించాలని గతంలో ఆకాంక్షించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మోడీ పర్యటన ఉండనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, పుతిన్ మాత్రం భారత్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన జి-20 సదస్సుకు హాజరు కాలేదు. దీనిపై ఆయన గతంలో స్పష్టత ఇచ్చారు. 'సమావేశాల సమయంలో నా స్నేహితులకు ఎందుకు సమస్యలు సృష్టించాలి?' అని వ్యాఖ్యానించారు. ఇక ఇటీవల ఉక్రెయిన్‌లో శాంతి సాధనకు స్విట్జర్లాండ్‌లో నిర్వహించిన సదస్సులో భారత్ తన ప్రతినిధిని పంపింది. స్విస్ శాంతి సాధన సదస్సు సంయుక్త ప్రకటనపై భారత్ సంతకం చేయలేదు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వెంటనే ముగిసిపోవాలని భారత్ బలంగా కోరుకుంటున్నా, మాస్కోతో ద్వైపాక్షిక బంధాన్ని విచ్ఛిన్నం చేసుకోవడానికి సిద్ధంగా లేదని ఈ పరిణామం వెల్లడి చేసింది.

# 61కి పెరిగిన కళ్లకురిచ్చి కల్తీసారా మృతులు



**చెన్నై, జూన్ 25:** కళ్లకురిచ్చి కల్తీసారా ఘటనలో సోమవారం వరకూ మృతిచెందినవారి సంఖ్య 61కిచేరింది. 12 మంది బాధితులు పూర్తిగా కంటిచూపును కోల్పోయారు. సారాతాగి అస్వస్థతకులోనైనవారిలో 155 మందికి ఆసుపత్రిలో ఇంకా చికిత్స అందిస్తున్నారు. ఈ విషాదకరఘటనకు కారకులైనవారిని సిబిసిఐడి వరుసగా అరెస్టులు చేసి కస్టడీలోకి తీసుకుని విచారించాలని నిర్ణయించింది. 18వ తేదీ కళ్లకురిచ్చిలో మెథనాల్ కలిసిన కల్తీసారాను సుమారు 200 మందికిపైగా సేవించారు. వీరిలో ఇప్పటివరకూ 61 మంది చనిపోయారు. కల్తీసారా బాధితులను కళ్లకురిచ్చితోపాటు విల్లుపురం, సేలం, పుదుచ్చేరి జిప్మర్ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. బాధితుల్లో వరుసవెంట మరణాలు సంభవిస్తున్నాయి. మొత్తం రెండురోజుల క్రితం వరకూ 55 మందిమృతిచెందగా తాజాగా ఆ మృతుల సంఖ్య 61కి పెరిగింది. కళ్లకురిచ్చ ప్రభుత్వ ఆసుపత్రిలో 109 మంది, సేలం ప్రభుత్వ కళాశాలలో 30, పుదుచ్చేరిజిప్మర్ ఆసుపత్రిలో 12 మంది విల్లుపురం ప్రభుత్వ వైద్యకళాశాలల ఆసుపత్రిలో నలుగురు మొత్తం 155 మంది చికిత్స పొందుతున్నారు. వీరిలో 16 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈకల్తీసారా బాధితుల్లో 12 మందికి పూర్తిగా కంటిచూపు పోయింది. మిగిలిన వారి ప్రాణాలు కాపాడేందుకు వైద్యులు కృషి చేస్తున్నారు. మరోవైపు కల్తీసారా తయారీకి సహకరించిన వారితోపాటు కల్తీసారా విక్రయించిన వారు సరఫరా చేసినవారు ఈసారా తయారీకి ముడిసరుకు సరఫరా చేసినవారు మొత్తం 12 మందిని పోలీసులు అరెస్టు చేసారు. ముందు రోజు కూడా అయ్యాస్వామి, దేవేంద్రన్ అనే ఇద్దరిని అరెస్టు చేసారు. దీనితో ఈకేసులో అరెస్టు చేసిన వారి సంఖ్య 14కు పెరిగింది. మవరోవైపు ఈకేసు విచారిస్తున్న సిబిసిఐడి అరెస్టు అయిన వారందరినీ కస్టడీలోకి తీసుకుని విచారించాలని నిర్ణయించింది.

# పట్టాలెక్కనున్న వందే భారత్ స్లీపర్!



**న్యూఢిల్లీ,జూన్ 25:** దేశంలో మొట్ట మొదటి సారిగా వందే స్లీపర్ రైలు త్వరలో పట్టాలెక్కనుంది. ప్రస్తుతం వందే భారత్ రైళ్లు ఛైర్‌కార్ సర్వీసులను మాత్రమే అందిస్తున్నాయి. అంటే ఆగస్టు15నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ దీనిని ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల కేంద్ర మంత్రి అశ్విన్ వైష్ణవ్ స్లీపర్ రైలు పనులను పర్యవేక్షించడానికి బెంగళూరు వెళ్లారు. వందే భారత్ రైలు తయారీ చివరిదశలో ఉందని ఆయన పేర్కొన్నారు. దేశంలో మొట్టమొదటి వందేభారత్ స్లీపర్ రైలు ఢిల్లీ, ముంబయి రైల్వే మార్గంలో నడుస్తుందని, రద్దీగా ఉండే ఈ మార్గంలో స్లీపర్ రైలును అందుబాటులోకి తీసుకువస్తే ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉంటుందని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. స్లీపర్ ట్రైన్ ఢిల్లీ నుంచి భోపాల్, సూరత్ మీదుగా ముంబయి చేరుకుంటుందని తెలిపారు. త్వరలో పట్టాలెక్కనున్న ఈ స్లీపర్ రైల్లో మొత్తం 16 బోగీలు ఉంటాయిని అందులో 10థర్డ్ ఎసీకి, 4సెకండ్ ఏసీకి, ఒక బోగీ ఫస్ట్ ఏసికి కేటాయించారని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. వందే భారత్ స్లీపర్ రైలులో సీటింగ్ తోపాటు లగేజీ కోసం రెండు బోగీలు అందుబాటులో ఉంటాయి. గంటలకు 130 కి.మీ వేగంతో నడిచే ఈ రైలు వేగాన్ని కొద్ది రోజుల అనంతరం క్రమంగా గంటకు 160-220 కి.మీ.లకు పెంచనున్నారు.

# రామమందిరం పైకప్పునుంచి వర్షపునీరు లీక్

## టెంపుల్ కమిటీ దృష్టికి తెచ్చిన ప్రధాన పూజారి



**అయోధ్య, జూన్ 25:** ప్రపంచ ప్రఖ్యాతి పొందిన అయోధ్య రామమందిరంలో లీకేజిలు ఇపుడు మందిర ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మందిరం పైకప్పునుంచి ప్రధానమందిరం లోపలికి యధేచ్ఛగా వర్షపునీరు ధారలా లీక్ అవుతున్నట్లు మందిర ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్రదాస్ వెల్లడించారు. నిర్మాణంలో కొంత నిర్లక్ష్యం చూపించినట్లుగా ఉందని, అలాగే మందిరం ఆవరణనుంచి బయటికిపోయేందుకు ఎలాంటిడ్రైనేజి వ్యవస్థ కూడా లేదని ఆయన వెల్లడించారు. గడచిన వారంలో కురిసిన అర్ధరాత్రి వర్షంతో మొత్తం ప్రధాన మందిరంలోకి వర్షపునీరు ఏకధాటిగా లీక్ అవుతూ ఉన్నదని ఆయన అన్నారు. దేవాలయ కమిటీ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మందిర నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్రమిశ్రా వెంటనే మందిరప్రాంగణంలోకి వెళ్లి పైకప్పును వెంటనే మరమ్మతులు చేయాలని, లీకులు అరికట్టాలని ఆదేశాలు జారీచేసారు. మిశ్రా మాట్లాడుతూ దేవాలయం మొదటి అంతస్తు నిర్మాణం జులై చివరికి పూర్తి అవుతుందని, మొత్తం మందిర నిర్మాణం డిసెంబరునాటికి పూర్తిచేస్తామన్నారు. లీకులను తక్షణమే అరికట్టే చర్యలుచేపట్టామన్నారు. ఆలయ ప్రధానపూజారి సత్యేంద్రాస్ మాట్లాడుతూ భారీ వర్షం వస్తే ప్రధాన మందిరంలోకి వర్షపునీరు యధేచ్ఛగా లీక్ అవుతోందని, ప్రధాన పూజారి కూర్చున్న చోటే నేరుగా ఈ నీరుపడు తోందని చెప్పారు. అంతేకాకుండా విఐపి దర్శనాలకోసం వచ్చే వారి ప్రాంతంలోనూ లీకులు పెరిగాయన్నారు. దేశవ్యాప్తంగా వచ్చిన ఇంజనీర్లు రామ్‌మందిరాన్ని నిర్మిస్తున్నారని, జనవరి22వ తేదీ మందిరం ప్రారంభోత్సవం జరిగిందని, వర్షం వస్తే పైకప్పు లీక్ అవుతుందని వారికి తెలియదా అని ప్రశ్నించారు. అయితే గత శనివారం కురిసిన వర్షాలకు రామ్‌పథ్‌రోడ్డులోని ఇళ్లలోకిసైతం వర్షపునీరు వచ్చిచేరింది. అయోధ్యలో కొత్తగా నిర్మించిన రోడ్లపక్కన డ్రైన్లు లేకపోవడంతో ఆనీరంతా ఇళ్లలోకి చేరింది. జాల్వాన్‌పురానుంచి హను మాన్‌గర్హి భక్తిపథ్, టేఢీ బజార్‌నుంచి లోపలి రోడ్లలో కూడా వర్షపు నీరు ఇళ్లలోకి చేరుతోందని స్థానికులు ఆరోపించారు. అయోధ్య మేయర్ గిరిష్ పాటి త్రిపాఠి మాట్లాడుతూ ఉదయంనుంచి కూడా మేం మరమ్మతులకు ఆదేశించామని, అనేక బృందాలు మున్సిపాలిటీ నుంచి వర్షపునీటిని తొలగించే పనిలో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ అజయ్ రాయ్ మాట్లాడుతూ మందిర నిర్మాణంలో కూడా బిజెపి అవినీతి తెలుస్తోందని విమర్శించారు. శవపేటిక అయినా, దేవుడి మందిరం అయినా సరే బిజెపి అవినీతికి అవకాశాలుగా మారిపోతున్నాయని ఎద్దేవా చేసారు. మందిర ప్రధాన పూజారే పైకప్పునుంచి వర్షపు నీరు లీక్ అవుతున్నదని చెప్పారని, కోట్లాది రూపాయలు ఖర్చుచేసి నిర్మించినమందిరం వర్షాకాలంలో పైకప్పునుంచి నీరురాకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులకు లేదా అని ఆయన ప్రశ్నించారు.

రామ్‌పథ్ రోడ్డు మార్గంలో మొత్తం రోడ్లనిర్మాణాన్ని 624 కోట్లతో చేపట్టిం దని, అయోధ్యను అవినీతి హబ్‌గా బిజెపి మార్చివేసిందని ఆయన దుయ్యబట్టారు. ఇళ్లస్థలాలు స్వాధీనంచేసుకున్న ప్రభుత్వం నివాసితులకు సరైన పరిహారం కూడా ఇవ్వలేదని అజయ్‌రాయ్ ఆరోపించారు.

## రేషన్ ఇవ్వడంలేదని చెప్పులదండతో గ్రామంలో ఊరేగింపు

**దుంకా(జార్ఖండ్), జూన్ 25:** ప్రతినెలా ఇచ్చే రేషన్‌ను ఇవ్వడంలేదన్న ఆరోపణలపై ప్రజాపంపిణీ వ్యవస్థకు సంబంధించిన రేషన్ డీలర్‌కు మెడలో చెప్పుల దండవేసి గ్రామంలో ఊరేగించిన సంఘటన పోలీసుల దృష్టికి వెళ్లింది. సబ్సిడీ రేషన్ లబ్దిదారులు గడచిన నాలుగునెలలుగా ఆమె తమకు రేషన్ పంపిణీచేయడంలేదని వాదించారు. గోపోకందర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మధుబన్‌గ్రామంలో ఈ సంఘటన జరిగిందని పోలీస్ స్టేషన్‌ఇన్‌ఛార్జి రంజీత్ మండల్ చెప్పారు. అలాగే గ్రామస్తులు గోవింద్‌పూర్ సాహెబ్‌గంజ్ రాష్ట్ర హైవేను ఒక గంటపాటు స్తంభింపచేసి తమ నిరసనను తెలిపారన్నారు. మంగళవారంనుంచి రేషన్ ప్రారంభిస్తారన్న హామీ లభించడంతో గ్రామస్తులు శాంతించి తమ నిరసనను నిలిపివేసారని ఎస్‌ఐ తెలిపారు. స్థానిక బిడిఒ గౌతమ్ మోడీ మాట్లాడుతూ ప్రాథమిక విచారణలో డీలర్ 60శాతం ఆహారోత్పత్తులను మేలో పంపిణీచేసారని, ఏడుశాతం జూన్‌లో పంపిణీచేసినట్లు తేలిందన్నారు. జిల్లా సరఫరా అధికారి విశాల్‌కుమార్ మాట్లాడుతూ సకాలంలో మంగళవారం మొత్తం రేషన్‌పంపిణీ పూర్తి చేసేటట్లు చర్యలు తీసుకోవాలని బిడిఒను ఆదేశించినట్లు డిఎస్‌ఒ తెలిపారు.





# అమెరికాలో బద్దలైన డ్యామ్..

## వరదల్లో విలవిలలాడుతున్న నాలుగు రాష్ట్రాలు

**వాషింగ్టన్, జూన్ 25:** అమెరికాలో వరదలు తీవ్రమయ్యాయి. ఆ ప్రవాహ తీవ్రతకు ఓ డ్యామ్ బద్దలై జనావాసాల్లోకి నీరు చేరింది. అక్కడి ఐయోవా, సౌత్ డకోటా, మిన్నెసోటా, నెబ్రాస్కా రాష్ట్రాల్లో దాదాపు 30 లక్షల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మిన్నెసోటాలో బ్లూఎర్త్ కౌంటీలో ది ర్యాపిడాన్ డ్యామ్ వరద తీవ్రతకు బద్దలైంది. దీంతో అక్కడి సమీప ప్రాంతం ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ ఘటనలో డ్యామ్ కొంత దెబ్బతిన్నట్లు అధికారులు చెబుతున్నారు. దక్షిణ మిన్నెసోటా ప్రాంతం ఇప్పటికీ వరదలోనే ఉంది. ఈ వారాంతంలో ఐయోవాలో వచ్చిన వరదల్లో ఓ వ్యక్తి కొట్టుకుపోయినట్లు అధికారులు చెబుతున్నారు. దాదాపు 11 వేల మంది జీవించే స్పెన్సర్ నగరం, క్లే కౌంటీలకు ఇతర ప్రాంతాలతో పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి. 383 మందిని వరద నుంచి కాపాడారు. సియోక్స్ నగరానికి చెందిన ఫైర్ మార్షల్ ఈ వరదను తాము ఊహించలేకపోయినట్లు వెల్లడించారు. ఇక్కడ ఒక రైల్‌రోడ్ వంతెన నీటి ప్రవాహం తీవ్రతకు కుప్పకూలిపోయింది. ఇది ఐయోవా నుంచి దక్షిణ డకోటాలోని ప్రాంతాలను కలుపుతుంది. 1993లో వచ్చిన భయానక వరదలను ప్రస్తుత పరిస్థితి గుర్తు చేస్తోందని ఐయోవా గవర్నర్ కిమ్ రేనోల్డ్స్ పేర్కొన్నారు. ఇక్కడ ప్రధాన వ్యాపారాలు మొత్తం మూతపడ్డాయని, ఆసుపత్రులను ఖాళీ చేయించినట్లు వెల్లడించారు. ఇక ఈ వారం మొదట్లో నీటి ప్రవాహ తీవ్రత ఎక్కువగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నీరు మొత్తం మిస్సోరీ, మిసిస్సిప్పి నదిలోకి చేరనుంది. సియోక్స్ ప్రాంతంలో భారీ వర్షాలు కురిశాయి. ఇక్కడి విమానాశ్రయంలో ఏడు అంగుళాల భారీ వర్షపాతం నమోదైంది. ఇక ఐయోవాలోని రాక్ ర్యాపిడ్స్ ప్రాంతంలో 11 అంగుళాల వాన పడింది. ఇటీవల కాలంలో కురిసిన విడతల వారీగా భారీ కుండపోతలతో ఈ పరిస్థితి తలెత్తినట్లు జోసఫ్ అనే వాతావరణ నిపుణుడు పేర్కొన్నాడు. ఇప్పటికే నేల పూర్తిగా తేమతో నిండిపోవడంతో భూమిలోకి నీరు ఇక ఇంకని పరిస్థితి ఏర్పడి వరదగా మారిందన్నారు.




# నిజ్జర్‌కు ఆ అర్హత లేదు

## ట్రూడో సొంత పార్టీలోనే వ్యతిరేకత

ఒట్టావా, జూన్ 25: ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్‌కు కెనడా పార్లమెంట్ దిగువసభలో మౌనం పాటించి నివాళులర్పించడంపై అధికార పక్షంలోనే వ్యతిరేకత వ్యక్తమవుతోంది. లిబరల్ పార్టీకి చెందిన ఎంపి చంద్ర ఆర్య తాజాగా ట్రూడో నిర్ణయంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఆయన చర్య ఎంతో మంది గౌరవనీయులైన కెనడా వాసుల ఉన్నతత్వాన్ని దెబ్బ తీసిందన్నారు. గత వారం హౌస్ కామన్స్ నిజ్జంకు నివాళులర్పిస్తూ కొన్ని నిమిషాల మౌనం పాటించడం ఏ మాత్రం సరికాదని చంద్ర అభిప్రాయపడ్డారు. అతడికి వేర్పాటు వాదులతో సంబంధాలున్నాయని కెనడా ఆందోళన చెందినట్లు గతవారం ఒక పత్రిక ఇన్వెస్టిగేషన్ కథనంలో పేర్కొన్న విషయాన్ని ఉటంకించారు. ఆయన సదరు పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ జీవిత కాలం కెనడాకు సేవచేసిన అతి కొద్దిమంది గొప్పవారికి ఇచ్చే అరుదైన గౌరవం అది. నిజ్జర్ ఆ కోవకు చెందిన వ్యక్తికాదు. విదేశీ ప్రభుత్వం హత్య చేసిందంటూ చెబుతున్న నమ్మదగిన ఆరోపణలుతో మాత్రమే అతడిని గౌరవనీయులైన కెనడా వాసుల సరసన చేర్చడం తప్పు అని పేర్కొన్నారు. ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు గురై ఏడాదైన సందర్భంగా కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో ప్రభుత్వం గత వారం ప్రత్యేకంగా నివాళులర్పిం చింది. ఏకంగా దేశ పార్లమెంటులోని దిగువ సభలో సంస్మరణ కార్యక్రమం నిర్వహించగా ఎంపిలందరూ నిలబడి మౌనం పాటించారు. సభలో ఉన్న వివిధ పార్టీల సభ్యులందరూ చర్చించి ఏకాభిప్రాయానికి వచ్చినందున నిజ్జర్ జ్ఞాపకార్థం మౌనం పాటించామని హౌస్ ఆఫ్ కామన్స్ స్పీకర్ నాడు తెలిపారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. దీంతో ట్రూడో సర్కార్‌పై విమర్శలు వచ్చాయి. భారత్ అధికారికంగా నిరసనను కెనడా ప్రభుత్వానికి తెలిపింది. 2023 జూన్ 18న బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంలో ఓ గురుద్వారా వెలుపల నిజ్జర్ హత్య జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన వెనుక భారత్ ఏజెంట్ల పాత్ర ఉందంటూ ట్రూడో చేసిన ఆరోపణలతో రెండు దేశాల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి.

## కబాబ్స్‌లో కృత్రిమ రంగుల వినియోగంపై నిషేధం!



**బెంగళూరు, జూన్ 25:** ఎంతో మంది ఇష్టంగా తినే స్ట్రీట్ ఫుడ్ కబాబ్‌లో ఉపయోగించే కృత్రిమ రంగులను కర్ణాటక ప్రభుత్వం నిషేధించింది. వెజ్ - నాన్‌వెజ్ కబాబ్స్‌లో కృత్రిమ రంగులు కలపడం వల్ల ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం ఉంటుందని పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా అమ్ముడవుతున్న కబాబ్‌లో కృత్రిమ రంగు ఉపయోగిస్తున్నారని, దీనివల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రభావం ఉంటుందని ఇటీవల మీడియా కథనాలు వెలువడడంతో ఫుడ్ సెఫ్టీ అండ్ క్వాలిటీ డిపార్టమెంట్ రంగంలో దిగింది. రాష్ట్రం వ్యాప్తంగా విక్రయించే కబాబ్‌ల నమూనాలను సేకరించి ప్రయోగశాలల్లో పరీక్షించింది. ఇవి నాసిరకంగా ఉన్నాయని గుర్తించిన అధికారులు కృత్రిమ రంగులపై నిషేధం విధించారు. ఆహార భద్రత, ప్రమానణాల చట్టం 2006 ప్రకారం కృత్రిమ రంగులపై నిషేధం విధించామని, దీనిని అతిక్రమిస్తే జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తామని అధికారులు వెల్లడించారు. గతంలో రాష్ట్రంలో అమ్ముడవుతున్న కాటన్ క్యాండీ (పీచుమిఠాయి)లో కలిపే రంగుల్లో పేపర్ ప్రింటింగ్ ఎక్కువగా వినియోగించే రోడమైన్ -బి కెమికల్‌ను కలుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఇది ఎక్కువ మొత్తంలో శరీరంలోకి వెళ్తే,కిడ్నీ, లివర్ పనితీరుపై ప్రభావం చూపుతుందని, అల్సర్ వంటి సమస్యలతో పాటు క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదముందని ఆరోగ్య నిపుణులు వెల్లడించారు. దీంతో మార్చిలోనే పీచుమిఠాయిపై రాష్ట్ర వ్యాప్తంగా నిషేధం విధించారు.

## ప్రమాణ స్వీకారానికి ఒంటెపై పార్లమెంటుకు.. అడ్డుకున్న సిబ్బంది

**న్యూఢిల్లీ, జూన్ 25:** ప్రమాణస్వీకార సమయంలో తమ ప్రాంత సంప్రదాయాలు, భాషకు పెద్దపీట వేసేందుకు చాలామంది నాయకులు ప్రయత్నిస్తుంటారు. రాజస్థాన్‌కు చెందిన భారత్ ఆదివాసీ పార్టీ అధ్యక్షుడు, ఎంపి రాజ్‌కుమార్ రోత్ ప్రమాణస్వీకారానికి ఒంటెపై పార్లమెంట్‌కు వచ్చారు. అయితే, పార్లమెంట్ పరిసరాల్లోకి రాగానే ఆయనను అక్కడున్న భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. ఒంటెను ఇంతకంటే ముందుకు అనుమతించడం కుదరదనిచెప్పారు. సిబ్బంది తీరుపై ఎంపి అసహనం వ్యక్తం చేశారు. గతంలో మూడుసార్లు ప్రధానిగా చేసిన వాజ్‌పేయూ ఎద్దుల బండిలో పార్లమెంట్‌కు వస్తే తప్పులేదు కానీ, నేను ఒంటెపై వస్తే తప్పేంటి? అని నిలదీశారు. దీనిపై పార్లమెంట్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు. కాంగ్రెస్ మద్దతులో బాన్స్‌వారా లోక్‌సభ స్థానం నుంచి ఈయన విజయం సాధించారు. సోమవారం ప్రారంభమైన ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారంతో ముగియనుంది. బుధవారం స్పీకర్ పదవి కోసం ఎన్నిక నిర్వహించనున్నారు.



# యథావిధిగా జన్మభూమి, సర్కార్ ఎక్స్‌ప్రెస్‌ల రాకపోకలు

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ జంక్షన్ మీదుగా ఆపై స్టేషన్లు వెళ్ళే కీలక ఎక్స్‌ప్రెస్ రైళ్ళ రాకపోకలు గతంలో మాదిరిగానే యథావిధిగా కొనసాగుతున్నాయి. ఇటీవల భద్రతా పనుల కారణంగా వివిధ ఎక్స్‌ప్రెస్ రైళ్లను తాత్కాలికంగా రద్దు చేయాలనే నిర్ణయాన్ని దక్షిణ మధ్య రైల్వే మార్చుకుంది. అత్యధికంగా రైల్వే ప్రయాణీకులు ట్రావిలింగ్‌కు ఆధారపడే జన్మభూమి, సింహాద్రి, రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌లతో పాటు మరి కొన్ని రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వేశాఖ ప్రకటించింది. దీంతో రైల్వే ప్రయాణీకులు నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో ఈ నెల 23 నుంచి ఆగస్టు 11 వరకు నిలిపివేయాలనుకున్న జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌ను యథావిధిగా నడపనున్నారు. ఈ నెల 26 నుంచి విశాఖ–లింగంపల్లి (12805), 27 నుంచి లింగంపల్లి–విశాఖ (12806) జన్మభూమి ఎక్సప్రెస్ రైళ్లు ప్రయాణించనున్నాయి. ఈ నె 25 వ తేదీ (మంగళవారం) నుంచి చంగల్‌పట్టు – కాకినాడ పోర్టు (17643), 26 నుంచి కాకినాడ పోర్టు– చంగల్‌పట్టు (17644) సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లు సైతం యథావిధిగా నడవనున్నాయి. రైల్వేశాఖ ఇటీవల పలు కీలక రైల్వే సర్వీసులను ఆలస్యంగా నడుపుతుంది. దీనితోడు ప్రయాణికులు రిజర్వేషన్ చేయించుకున్న రైలు సర్వీసులను వారు ప్లాట్ పామ్‌లపై ఉండగా రద్దు చేసినట్లు ప్రకటిస్తుంది.

# టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై సిబిఐ విచారణ చేయించాలి

## సమతా సైనిక దళ్ రాష్ట్ర అధ్యక్షుడు పాలేటి మహేశ్వరరావు



మీడియాతో మాట్లాడుతున్న సమతాసైనిక్ దళ్ నేతలు

**విజయవాడ, జూన్ 25, పభాత'వార్త'** : గడచిన ఐదేళ్ళపాలనలో నాటి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి హయంలో రాష్ట్రవ్యాప్తంగా వేలకోట్ల టిడిఆర్ బాండ్ల కుంభకోణం జరిగిందని ఆనాటి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, అప్పటిముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయరెడ్డి ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించారని సమతా సైనిక దళ్ రాష్ట్ర అధ్యక్షులు పాలేటి మహేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్ర అన్నారు. విజయవాడలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కార్పొరేషన్, మున్సిపాలిటిలను అడ్డాగా చేసుకుని టిడిఆర్ బాండ్ల కుంభకోణం చేపట్టారని, వేలకోట్ల అవినీతికా పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజలు తమ ఇంటి నిర్మాణాల కోసం కొని ్న ప్రాంతాల్లో నిర్మాణాల్లో వున్న కట్టడాలు క్రమబద్దీకరించుకునేందుకు ఈ టిడిఆర్ బాండ్లు వీరివద్ద నుండి కొనుగోలు చేశారన్నారు.. కారుమూరు నాగేశ్వరరావు బినామీగా వున్న పులుపు అనిల్‌కుమార్ ఈ కుంభకోణంలో ప్రముఖ పాత్ర వహించారన్నారు. దీనిపై ఆ సమయంలో తూతూ మంత్రంగా ఏసిబి ఎంక్వైరి చేయించి బుట్టదాఖలు చేశారన్నారు. ఈ భారీ కుంభకోణంలో చేతులు మారిన విషయంపై సిబిఐ, ఈడి విచారణ చేయాలని డిమాండ్ చేశారు. తాము ఈ కుంభకోణంపై రాష్ట్ర డిజిపికి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో సమతాదళ్ సైనిక నేతలు సురేంద్రబాబు, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుతేజం, స్టార్ క్రికెటర్ హనుమ విహారికి తిరిగి స్వాగతం


లోకేష్‌ను కలిసిన క్రికెటర్ హనుమ విహారి

**అమరావతి, జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయ జోక్యం కారణంగా అవమానకరరీతలో ఆంధ్రా క్రికెట్ జట్టు కెప్టెన్సీని వదులుకున్న టీమిండియా స్టార్ క్రికెటర్, తెలుగుతేజం హనుమ విహారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విశేష గౌరవంతో తిరిగి స్వాగతం పలికింది. క్రీడల్లో రాజకీయ జోక్యం ఉండకూడదనే ప్రాథమిక సూత్రాన్ని కూడా మర్చిపోయి ప్రవర్తించిన వారిని ప్రజలు తాజాగా తిరస్కరించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో నిందితుడైన పి.శరత్‌చంద్రారెడ్డిని ఎపి క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియమించుకోవటంతో గత ప్రభుత్వం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌లో రాజకీయ క్రీడ మొదలుపెట్టింది. తమ పారీన నాయకుడి కుమారుడు, జట్టులో17వ ఆటగాడు అయిన కుంట్రపాకం పృధ్వీరాజ్‌ను ప్రోత్సహించేందుకు అసమాన ప్రతిభాపాటవాలు ఉన్న హనుమ విహారి లాంటి క్రికెటర్‌ను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తీవ్రంగా వేధించిన సంగతి తెలిసిందే. అంతేకాదు చాలా అవమానించిందనే ఆరోపణలు వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రవర్తించిన తీరుతో విసిగిపోయిన హనుమ విహారి కెప్టెన్సీ నుంచి తప్పుకున్నారు. విషయం తెలిసిన వెంటనే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబునాయుడు, జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌తోపాటు తానుస్పందించి, హనుమ విహారికి అండగా ఉన్న విషయంతెలిసిందే అంటూ మంత్రి లోకేష్ తాజాగా ప్రకటన చేశారు. క్రికెట్ అభిమానులు ఎందరో హనుమ విహారికి సంఘీభావం తెలిపారన్నారు. హనుమ విహారి తన క్రికెట్ అనుభవాన్ని ఇతరులకు నేర్పేందుకు కూడా ఆనాటి వ్యవస్థ అడ్డుపడిందని లోకేష్ పేర్కొన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల క్రికెట్ జట్టుకు నేతృత్వం వహించేలా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు నిరాకరించారని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభంజనం చూసిన తర్వాత హనుమ విహారికి నోఅబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇచ్చారంటే ఏ స్థాయిలో కక్షపూరితంగా వ్యవహరించారో అర్థం చేసుకోవచ్చని లోకేష్ పేర్కొన్నారు. రాజకీయాలకు అతీంగా క్రీడలను ప్రోత్సహించటంలో తెలుగుదేశం, కూటమి ప్రభుత్వం ముందుంటుందని, అన్ని ఆటల్లో క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని లోకేష్ తెలిపారు. క్రికెటర్ హనుమ విహారికి పూర్తిన్యాయం చేసేందుకు మాట ఇచ్చిన టిడిపి, కూటమి ప్రభుత్వం అందుకు సిద్ధంగా ఉందన్నారు.

# టిడిపికి మాత్రమే పింఛన్లపై పేటెంట్ ఉంది

- ఇచ్చిన హామీల అమలుకు చంద్రబాబు అడుగులు వేయటంతో సర్వత్రా హర్షం
- పింఛన్లను రూ.3వేలు చెల్లిస్తామన్న చర్చకు జగన్ సిద్ధమా?
- మీడియా సమావేశంలో మాజీ మంత్రి కెఎస్ జవహర్

**అమరావతి, జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సంబరాలుచేసుకునే పరిస్థితి వచ్చిందని, చంద్రబాబు ఇచ్చిన ఐదు గ్యారెంటీలు మొదటి సంతకంతోనే అమలుపై రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని టిడిపి నేత, మాజీ మంత్రి కెఎస్ జవహర్ పేర్కొన్నారు. టిడిపికి మాత్రమే పింఛన్లపై పేటెంట్ ఉందన్నారు. మంగళవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా ఫించన్‌లను ఎన్టీఆర్ పరిచయం చేశారన్నారు. రూ.30 ఉన్న పింఛన్‌ను అప్పటి కాంగ్రెస్ కేవలం రూ.75 మాత్రమే పెంచిందన్నారు. నాడు చంద్రబాబు రూ.75 ఉన్న పింఛన్‌ను రూ.200కు పెంచారని, వైఎస్సార్సీ అధికారంలోకి రావటానికి రూ.2వేలు ఉన్న పింఛన్‌ను రూ.3వేలకు పెంచుతానన్న జగన్‌రెడ్డి ఏడాదికి రూ.250 పెంచుతూ పింఛన్ దారులను దారుణంగా మోసం చేశారన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా అధికారంలో లేని మూడు నెలలతో కలిసి జూలై1న రూ.7వేలను పింఛన్ దారులకు అందించటానికి కేబినేట్ ఆమోదించటం హర్షణీయమని అన్నారు. పింఛన్ మీద ఆధారపడిన వ్యక్తులు, మహిళలు, చంద్రబాబు చేసిన పనిపై హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎన్నికల స్టంట్ కోసం పింఛన్లు ఆపి వృద్ధుల మరణానికి కారణమైన పాపం జగన్‌రెడ్డిని వెంటాడిందని అన్నారు. అన్ని హామీలు అమలు చేశానని గొప్పలు చెప్పుకుంటున్న జగన్‌రెడ్డి ఏ హామీని అమలు చేశారోచెప్పటానికి చర్చలకు సిద్ధమా? అని నిలదీవారు. నేను చర్చకుసిద్ధం . పెంచిన నాలుగువేల పింఛన్ రూ.2,845ను చంద్రబాబు పెంచారన్నారు. మిగిలిన వారు పెంచింది కేవలం రూ.1100 చిల్లరే అని అన్నారు. సామాజిక బాధ్యతతో ఒంటరి మహిళలకు పింఛన్ ఇచ్చి వృద్ధులకు పింఛన్ పెంచి ఆదుకున్న



మహనీయుడు చంద్రబాబు అని అన్నారు. రాష్ట్రాభివృద్ధికోసం తపిస్తున్న నాయకుడు అన్నారు. అలాంటి వ్యక్తికి ప్రజల సహకారం, దీవెనలు అవసరం అని అన్నారు. పదవి పోయి పదిరోజులుకూడా కాకుండానే అది ఎపుడు చేస్తావ్.. ఇది ఎపుడు చేస్తావ్ అంటూ పేర్ని నాని లాంటి నేతలు పేలుతున్నారని. వైకాపా నేతలకు మెదడు పాడే ఏమీ మాట్లాడుతున్నారో తెలియటం లేదన్నారు. కుటుంబాలుకు వృద్ధులు బరువుకాదు బాధ్యత అనేది తెలియజేసేందుకే పింఛన్‌ను అందజేయటం జరుగుతోందన్నారు. 2014 జూన్ నాటికి 39 లక్షలు ఉన్న పింఛన్‌లను చంద్రబాబు 54,25000లకు పెంచారన్నారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో ఎక్కడా పింఛన్‌లు పెంచిన దాఖలాలు లేవన్నారు. డప్పుకళాకారులు, చర్మకారులు, చెప్పులు కుట్టేవారు గౌరవ ప్రదంగా బ్రతికేలా పింఛన్ ఇచ్చి ఉదారతను చాటుకున్న గొప్ప వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. 1వ తేదీన సచివాలయ సిబ్బందితో ఇంటింటికీ పింఛన్లు పంపిస్తామని అన్నారు. ప్రతి నెలా నాలుగువేల పింఛన్ ఇంటికి వస్తుందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయటం చంద్రబాబుకే సాధ్యమని అన్నారు. చంద్రబాబు పాలనలోస్వర్ణయుగం మొదలవుతోందన్నారు. ఒవవైపు ఆదాయం పెంచుతూనే సంక్షేమానికి పెద్దపీట వేయబోతున్నామని అన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆధ్యాత్మిక చింతన

**శ్రీకాళహస్తి,జూన్ 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. మంగళవారం ఉదయం నుంచి ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయం రంగుల గోపురం వద్ద వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం వద్ద భక్తులు కిట కిట లాడారు. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం సుబ్రమణ్యం స్వామి ఆలయాలు కిట కిటలాడాయి. అయితే భక్తుల తాకిడిని బట్టి ఆలయాధికారులు భక్తులు ఏ ఆలయం వద్ద అధికంగా ఉంటున్నారో అక్కడ సదుపాయాలు కల్పిస్తున్నారు. ఆలయంలో చెంగల్వ రాయ స్వామి ఆలయం వద్ద విశేష పూజలతో పాటు అలంకారాలు నిర్వహించారు. హారతి ఇవ్వటానికి ప్రత్యేక అర్చకుని ఏర్పాటు చేసారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరు వీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టి ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు. షణ్ముఖ స్వామి శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి.

# వేదోక్తంగా సంకటహర చతుర్ధి పూజలు

**ఇంద్రకీలాద్రి, జూన్ 25, ప్రభాత'వార్త'** : అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో పాత రాజగోపురం వద్ద వున్న శ్రీ గణపతి స్వామివార్లకు సంకటహర చతుర్ధి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ స్వామి అమ్మవార్లకు అభిషేకాది క్రతువులు నిర్వహించిన అనంతరం వేదమంత్రాల నడుమ హోమాది పూజలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్ధప్రసాద వితరణ చేశారు.

**-దుర్గమ్మ సేవలో ప్రముఖులు** : దుర్గమ్మను మంగళవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. రాష్ట్ర మంత్రి బిసి జనార్ధనరెడ్డి, రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ లు దుర్గమ్మను దర్శించుకోటానికి ఆలయానికి రాగావారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి, దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.


మంత్రి బిసి జనార్ధనరెడ్డికి దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం


ఎండోమెంట్ కమీషనర్ సత్యనారాయణకు వేదాశీస్సులు అందజేస్తున్న దృశ్యం

**- నృత్యంతో దుర్గమ్మను నీరాజనం** : దుర్గమ్మ ఆలయంలో ప్రతి నిత్యం జరిగే ధర్మపథంలో భాగంగా మంగళవారం శ్రీ అమ్మవారి కొండపైన కళావేదికపై నటరాజ డ్యాన్ అకాడమికి చెందిన గిరీష్‌కుమార్ శిష్యబృందం అందించిన కూచిపూడి నృత్యంతో నీరాజనాన్ని దుర్గమ్మను అర్చించారు. గణనాయకాయ, అదివో అల్లదివో, అయిగిరి నందిని, ప్రణవాలయ, సీతారామ చరితం, నమశ్శివాయ, ప్రాణము ప్రణవాకరము, చరణములే, స్వాగతం కృష్ణ, అమ్మరావే వంటి కీర్తనకనుగుణంగా సాగిన ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని హర్షాతిరేఖాలు వ్యక్తం చేశారు.

# జనసేన మంత్రులతో పవన్ భేటీ

## ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచన

**విజయవాడ, జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సమస్యల పట్ల అత్యంత అవగాహన, వాటి పరిష్కారం కోసం కృషి చేయాలన్నదే కీలక లక్ష్యంగా పనిచేయడం ప్రతి శాసనసభ్యునికి అవసరమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కొణిదెల వ్యాఖ్యానించారు. అన్నింటి కన్నా బాధ్యతల పట్ల నిబద్ధత, అంకిత భావం అవసరమన్నారు. విజయవాడలోని తన క్యాంపు కార్యాయలంలో పవన్ కల్యాణ్ జనసేన పార్టీకి చెందిన మంత్రులు, శాసనసభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. త్వరలో శాసనసభా బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఆయన తన పార్టీకి చెందిన మంత్రులకు, శాసనసభ్యులకు అసెంబ్లీ వారు వ్యవహరించాల్సి న తీరు. కార్యక్రమాలపపై అవగాహన కల్పించారు. వారాహి అమ్మవారి దీక్ష చేపట్టిన పవన్ దీక్షా వస్త్రాలు ధరించి ఎమ్మెల్యేల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు వచ్చే ముందు నియోజకవర్గంలో సమస్యలను గురించి కచ్చితంగా జనం మధ్యకు వెళ్ళి తెలుసుకోవాలి. వాటి పరిష్కరానికి సంబంధించి అధ్యయనం చేయాలన్నారు. మనం అధికార పక్షంలో ఉన్నాం కాబట్టి, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో స్పందించ కూడదనే భావన ఉండకూడదన్నారు. అన్ని అంశాలను మనం సభలో కచ్చితంగా చర్చించాలన్నారు. అసెంబ్లీ


జనసేన మంత్రులు,ఎంఎల్ఏలతో తన క్యాంపు కార్యాలయంలో సమావేశమైన డిప్యూటీ సీఎం పవన్

సమావేశాల్లో తన శాఖల పరిధిలో గత ప్రభుత్వ హయంలో జరిగిన నిధుల దారి మళ్లింపు తదితరంశాలను తాను ప్రస్తావించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. పంచాయతీ నిధులు, ఆర్థిక సంఘం నిధుల మళ్ళింపుపై ఇప్పటికే నివేదికను ఇవ్వాలని అధికారులను ఆదేశించానన్నారు. ప్రాథమికంగా తమకు లభిం చిన సమాచారాన్ని అనుసరించి గత ప్రభుత్వ హయంలో పంచాయతీరాజ్ శాఖలో రూ.5వేల కోట్లుకుపైగా నిధులను దారి మళ్ళించారని తెలుస్తోందన్నారు. జనసేన మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, తనకు కేటాయించిన మంత్రిత్వ శాఖలపై క్యూఆర్‌కోడ్, గూగుల్ ఫారం ద్వార సలహాలు, సూచనలను తీసుకోవాలని సమావేశంలో పవన్ స్పష్టం చేసారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మంచినీటి సరఫరా, పర్యావరణం, అడువులు ,సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలపై సమగ్ర సమాచార నివేదికలను తీసుకుంటున్నానన్నారు. పౌరసనర ఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్, సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖల మంత్రి కందుల దుర్గేష్‌లు పూర్తి అవగాహన కలిగిఉండాలన్నారు. ప్రజలకు జవాబుదారీతనంతో ఉంటామని, ఉపాధి, ఆరోగ్యం., వైద్యరంగాల్లో వారికి ప్రభుత్వ పరంగా మెరుగైన సేవలు అందిస్తామని ప్రమాణం చేసామన్నారు. అనుగుణంగా మన పనితీరు ఉండాలన్నారు. సభా వేదికగా మనం స్పందిస్తే అది ప్రజా సమస్యలపైన, అభివృద్ధి కార్యక్రమాల పైన ఉండాలన్నారు. సభలో రూల్ పొజిషన్, జీరో అవర్,. ప్రశ్నోత్తరాలు ,బిల్లుల ఆమోదం వంటి సాంకేతిక అంశాలను జనసేన ఎమ్మెల్యేలకు మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు. స్పీకరు రూలింగ్‌ను పాటించే దిశలో సభ్యులుండాలన్నారు. పార్టీ అవనిగడ్డ శాసనసభ్యుడు, మాజీ మంత్రి, మాజీ ఉపసభా పతి మండలి బుద్ధ ప్రసాద్‌కుడా సమావేశంలో సభా నియమావళి తదితరంశాలపై సభ్యులకు సూచనలు ఇచ్చారు. సభలో విపక్షాలు ప్రభు త్వంపై విమర్శలు చేసే సందర్భంలో ఏలా వ్యవ హరించాలనే అంశంపైన జనసేన ప్రజా ప్రతినిధులకు సమావేశంలో అవగాహన కల్పించారు.

# ఉప్పల్, నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ కాంట్రాక్ట్ పనులు రద్దు!

## కొత్తగా మళ్లీ టెండర్లు : కేంద్రమంత్రి గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ

**హైదరాబాద్ (ఉప్పల్), జూన్ 25, ప్రభాతవార్త** : ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ కాంట్రాక్ట్ పనులను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో బేటి అయ్యారు. అనంతరం పలు విషయాలు వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ పనులు నత్తనడక సాగుతున్నాయి. పనులు చేపడుతున్న కాంట్రాక్ట్ సంస్థ దివాళా తీయడంతో పనుల ఒక అడుగు ముందు, రెండడుగులు వెనక్కి అన్న చందంగా సాగుతున్నాయి. 2018లో అప్పటి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చేతుల మీదుగా ఉప్పల్ నుంచి నారపల్లి వరకు కొత్తగా ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు ప్రారంభించారు. రామంతాపూర్ పబ్లిక్ స్కూల్‌లో లాంచనంగా పనులు ప్రారంభించి రెండేళ్లలో పూర్తి చేస్తామని అప్పట్లో ప్రకటించారు. అయితే ఈ పనులను మాజీ ఎంపికి చెందిన గాయత్రి కన్‌స్ట్రక్షన్ సంస్థ దక్కించుకుంది. సుమారు 7 కి.మీ పరిధిలో నిర్మిస్తున్న ఈ కారిడార్ పనులను సుమారు రూ.600 కోట్లతో కేంద్ర రహదారుల మంత్రిత్వశాఖ నిర్మిస్తుంది. భూసేకరణ పనులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టగా, నిర్మాణ పనులను కేంద్ర ప్రభుత్వం టెండర్ ద్వారా గాయత్రి సంస్థకు అప్పగించారు. అయితే ఏడేళ్లు గడిచినా పనులు నత్తనడనక సాగుతుండడంతో యాదాద్రి, వరంగల్ రహదారిలో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గాయంత్రి సంస్థ 25 శాతం తక్కువకు టెండర్లు దక్కించుకోగా, 2020 జూలైలోనే పనులు పూర్తి చేయాల్సి ఉంది. మధ్యలో గుత్తెదారు సంస్థ దివాళ తీయడంతో పనులు ఆగిపోయాయి. దీంతో ప్రయాణికులకు కష్టాలు ప్రారంభం అయ్యాయి. ఇరుగ్గా ఉంటే ఈ రహదారిపై పిల్లర్లు మాత్రమే నిర్మించి వదిలివేశారు. కొంత దూరం వరకు మాత్రమే పైవంతెన పూర్తి చేశారు. వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణించే ఈ రహదారి విషయంపై ప్రజాప్రతినిధులు, అ ది . s ా ం ు ల ు పట్టించుకోకపోవడంతో స్థానికులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. తాత్కాలిక మరమ్మతులతో అధికారులు నెట్టుకుని వస్తున్నారు తప్పా పూర్తి స్థాయిలో పనులు చేసేందుకు ఆసక్తి చూపడం లేదనే విమర్శలు వస్తున్నాయి. వర్షాలు కురిసిన సమయంలో ఈ రహదారిలో ప్రయాణం అంటేనే ప్రజలు హడలిపోతున్నారు. తాజాగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో బేటి అయి ఉప్పల్, నారపల్లి కారిడార్ పనులు రద్దు చేసినట్లు ప్రకటించారు. పనులు తిరిగి ఎవరికి కేటాయిస్తారో వేచి చూడాలి.



**నత్తనడకన సాగుతున్న పనులు**

ఉప్పల్, నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఆర్‌అండ్‌బి అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ఈ రహదారిలో దుమ్ముదూళితో ప్రయాణికులు నరకం అనుభవిస్తున్నారు. రూ.600 కోట్లతో చేపట్టాల్సి న పనిని సుమారు రూ.430 నుంచి 450 కోట్లతో చేస్తామని ఎల్1గా నిలిచిన గాయత్రి సంస్థ ప్రభుత్వంతో అప్పట్లో ఒప్పందం చేసుకుంది. తక్కువ రేటుకు పనులు చేపట్టడంపై అప్పట్లోనే పలు కథనాలు వినిపించాయి. ప్రస్తుతం కాంట్రాక్ట్ సంస్థ దివాళా ప్రక్రియలో ఉండడంతో నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుందనే ప్రశ్నార్థకంగా మారింది.

నిర్మాణ సమయాన్ని పొడిగించేందుకు అనుమతి ఇచ్చిన పక్షంలో ఎన్సీఎల్టీ నిధుల ద్వారా నిధులు సమీకరించి పనులు పూర్తి చేస్తామంటూ సదరు సంస్థ అధికారులకు లేఖ రాసింది.

ఇంకా 58 శాతం పనులు పెండింగ్‌లో ఉండడంతో పనులు చేసేందుకు ఆరు నెలలు గడువు ఇవ్వవచ్చంటూ కేంద్ర జాతీయ రహదారుల మంత్రిత్వశాఖకు ఇక్కడి అధికారులు ప్రతిపాధనలు పంపారు. అయితే ఇప్పటి వరకు పనులు పూర్తి చేయకపోవడంతో పనులు రద్దు చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు.

అధికారుల అంచనా ప్రకారం మరో 150 నుంచి 200 కొట్ల వరకు పనులు పెండింగ్‌లో ఉన్నట్లు చెబుతున్నారు. అధికారులు స్పందించి పనులు త్వరగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# చీకటి అధ్యాయానికి 50 యేళ్లు

## ఎమర్జెన్సీ పాలన దేశానికి ఓ మాయని మచ్చ

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** దేశంలో ఎమర్జెన్సీ పాలనకు నేటికి 50 సంవత్సరాలు అని, 1975 జూన్ 25 నుంచి 21 నెలల పాటు ఎమర్జెన్సీ పాలన పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి దేశ ప్రజల గొంతు నొక్కేశారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈమేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికార దాహానికి ఎమర్జెన్సీ పాలన ఓ నిదర్శనం అన్నారు. అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ విరుద్దంగా ఎన్ని అడ్డదారులైనా తొక్కేందుకు, చివరకు ప్రజల ప్రాణాలను తీసేందుకు, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ వెనుకాడకూడదనే దానికి ఎమర్జెనీ పాలన ఉదాహరణ అన్నారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రతిపక్ష నాయకులను, ఆర్‌ఎస్‌ఎస్, ఏబివిపి, జనసంఘ్ నాయకులను మీసా కింద జైళ్లో పెట్టారన్నారు. పత్రికలపై సెన్సార్ విధించారన్నారు. పౌరుల ప్రాథమిక హక్కులను హరించారన్నారు. మానవ హక్కులను, స్వేచ్చను హరించి వేశారన్నారు. ప్రశ్నించిన ఎంపిల సభ్యత్వాన్ని కూడా రద్దు చేసిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన డిఎస్‌పి రెడ్డి, జంగారెడ్డి, వి.రామారావు, జూపూడి యజ్ఞ నారాయణ, పివి చలపతిరావు, వెంకయ్యనాయుడు, సిహెచ్ విద్యాసాగర్‌రావు, ఇంద్రసేనారెడ్డి, అశోక్‌యాదవ్ లతో పాటు జనసంఘ్ కార్యకర్తలతో పాటు చాలా మంది సంఘ్‌పరివార్ కార్యకర్తలను అరెస్టు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. ఎమర్జెన్సీ పాలతో విసిగిన ప్రజలు కాంగ్రెస్‌ను ఓడించినా ఆ పార్టీ నేతల్లో మార్పు రాకపోవడం సిగ్గు చేటు అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్నంత కాలం రాష్ట్రాల్లోని ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వాలను కూలదోసిందన్నారు. 1947 నుంచి 2014 వరకు రాష్ట్రాలోని ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ఏకంగా 90 సార్లు ఆర్టికల్‌ను 356ను దుర్వినియోగం చేశారన్నారు. ఇకనైనా కాంగ్రెస్ కుటిల రాజకీయాలను, చీకటి ఒప్పందాలను వీడి ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలబడాలని అన్నారు. పార్లమెంటు సమావేశాల్లో ప్రజా సమస్యలపై అర్ధవంతంగా చర్చ జరిగేందుకు సహకరించాలన్నారు. వాటికి పరిష్కార మార్గాలను సూచించాలని కోరుతున్నానన్నారు.

# కేజ్రీవాల్‌కు హైకోర్టులో చుక్కెదురు!

**న్యూఢిల్లీ, జూన్ 25:** ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. దిగువకోర్టు తీర్పుపై స్టే విధించాలంటూ దాఖలుచేసిన పిటిషన్‌పై కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. కోర్టు నిర్ణయం నేపథ్యంలో అరవింద్‌కేజ్రీవాల్‌ప్రస్తుతం జైల్లోనే కొనసాగాల్సి ఉంది. బెయిల్‌పిటిషన్‌పై ఇచ్చిన స్టేను ఎత్తివేసేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. బెయిల్‌పై స్టే కొనసాగుతుందని వెల్లడించింది. ట్రయల్‌కోర్టు ఉత్తర్వులు లోపభూయిష్టంగా ఉందని కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వొద్దంటూ ఈడీ కోర్టును కోరింది. ఈ నెల 20న రౌస్ అవెన్యూ కోర్టు సీఎం కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరుచేసిన విషయం తెలిసిందే. ఈ నెల 21న కోర్టు నిర్ణయాన్ని ఈడీ ఢిల్లీ హైకోర్టులో సవాల్‌చేసింది. ఈ అభ్యర్థనమేరకుకోర్టు స్టే విధించింది. గతవారంలోనే వెకేషన్ జడ్జి ఈడీ దాఖలుచేసిన అప్పీలు పిటిషన్‌ను విచారించారు. స్టే దరఖాస్తుపై తీర్పును రిజర్వుచేస్తూ హైకోర్టు ఉత్తర్వులు వెలువడేవరకూ ఇంప్లీడ్‌ఆర్డర్‌పై స్టే ఇచ్చారు. దీనితో మధ్యంతర స్టేను సవాల్‌చేస్తూ కేజ్రీవాల్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌ను జస్టిస్ మనోజ్‌మిశ్రా నేతృత్వంలోని వెకేషన్‌బెంచ్ విచారించి వాయిదావేసింది.



# తూర్పుగోదావరి, కాకినాడ
# డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

7 | 26 జూన్ 2024 | బుధవారం


# విద్యుత్ అధికారులుతో ఎమ్మెల్యే అనందరావు సమీక్ష



**అమలాపురం,జూన్25,ప్రభాతవార్త**

అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల అనందరావు విద్యుత్ అధికారులు తో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణంలో మూడు సబ్ స్టేషన్ లు ఉన్నాయని మరో సబ్ స్టేషన్ అత్యవసరం అని డిఈ రవి కుమార్ వివరించారు.తక్షణమే 40 సెంట్స్ స్థలం గుర్తించాలని వెంటనే మాంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే అనందరావు అన్నారు. అదే విధంగా అల్లవరం, అమలాపురం, ఉప్పలగుప్తం మండలాల్లో వోల్టేజ్ పై పూర్తి వివరాలు ఇస్తే ఆయా ప్రాంతాల్లో కూడా సబ్ స్టేషన్ లు నిర్మిస్తామని ఎమ్మెల్యే అన్నారు. నాలుగు సబ్ స్టేషన్స్ నిర్మాణానికి అంచనాలు తయారు చేయమని ఆదేశాలు జారిచేసారు.ఆక్వా సర్వీస్ తదితర వివరాలను సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ఏడిఈ జి అన్నవరం, ముమ్మిడివరం ఏడిఈ వీర భద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దృష్టికి పారిశుధ్య కార్మికుల సమస్యలు



**రావులపాలెం, జూన్ 25 (ప్రభాతవార్త) :**

తమ వేతనాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని పారిశుధ్య కార్మికులు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావును కోరారు. రావులపాలెం గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు మంగళవారం కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో ఎమ్మెల్యే సత్యానందరావుని కలిసి తమ సమస్యల్ని వివరించారు. తమకు వేతనాలు పెంచాలని, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు.

# వ్యవసాయ ఉత్తమ విస్తరణాధికారిగా ఎంపికైన కొండయ్య ..



**అంబాజీపేట, జూన్ 25, ప్రభాతవార్త..**

అంబాజీపేట డాక్టర్ వైయస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రంలో వ్యవసాయ విస్తరణాధికారిగా విధులు నిర్వహిస్తున్న పి.ఎం.కొండయ్య ఉత్తమ విస్తరణాధికారి అవార్డుకు ఎంపికైనట్లు కేంద్ర అధిపతి డాక్టర్ ఎన్.బి.వి.చలపతిరావు మంగళవారం తెలిపారు. డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం 17వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఉద్యాన విశ్వవిద్యాలయ ఉప కులపతి డాక్టర్ టి.జానకిరామ్ చేతుల మీదుగా ప్రధానం చేయనున్నారని తెలిపారు. కొండయ్య తన విధులను సక్రమంగా నిర్వర్తించి హైబ్రిడ్ వంగడాలను వృద్ధి చేయడంలోను, కొబ్బరిలో నాణ్యమైన మొక్కల తయారీకి నిరంతరం కృషి చేసినందుకు గాను ఈ పురస్కారం లభించిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చలపతిరావుతో పాటు తెగుళ్ల విభాగం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వి.గోవర్ధనరావు, తెగుళ్ల విభాగం శాస్త్రవేత్త బి.నీరజ, కీటక విభాగం శాస్త్రవేత్త డాక్టర్ వి.అనూష. ఉద్యాన విభాగ శాస్త్రవేత్త ఎ.కిరీటి, కార్యాలయ సిబ్బంది, బోధనేతర సిబ్బంది అవార్డుకు ఎంపికైన కొండయ్యను అభినందించారు.

## ఇరిగేషన్ అధికారులతో తాళ్లూరు లిఫ్టును

# పరిశీలించిన ఎమ్మెల్యే నెహ్రూ

### శాశ్వత పరిష్కారానికి రూ 49 కోట్లు కావాలి

### ప్రభుత్వంతో సంవత్సర కాలంలోనే పూర్తి చేయిస్తా



**గండేపల్లి జూన్ 25 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం తాళ్లూరులోని పుష్కర ప్రధాన కాలువకు అనుసంధానంగా ఉన్న తాళ్లూరు లిఫ్టును ఇరిగేషన్ అధికారులు, వై జగదీష్, సిహెచ్ రామలక్ష్మి పుష్కర నిర్మాణంలో భాగస్వామ్యులైన మెగా కంపెనీ పి ఎం మురళి రైతులతో కలిసి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పరిశీలించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ తాళ్లూరు లిఫ్ట్ అధ్వానంగా తయారవ్వడానికి కారణం గత ప్రభుత్వాన్ని కొన్ని సంవత్సరాలుగా దానిపై హెచ్చరికలు జారీ చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని దీనిపై ఎమ్మెల్యేగా పరిశీలించడానికి వచ్చానని తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న సిఎస్ పైపుల స్థానంలో ఎమ్మెస్ పైపులు వేసి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయడానికి 49 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని ప్రభుత్వం ఇప్పుడే ఏర్పడడం నిధులు సమకూర్చడానికి ఇంకా టైం ఉండటంతో సంవత్సర కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో నిధులు సమకూర్చుకుని పని పూర్తి చేస్తానని అప్పటివరకు రైతులు తమ బోర్లు, చెరువులు వర్షాధారం మీద పండించుకునే రైతులు తప్ప పుష్కర లిఫ్ట్ పై ఆధారపడి పంటలు వేసుకునేవారు దీనిపై ఆధారపడవద్దని సూచించారు. మురారి, సింగరంపాలెం, కే.గోపాల పురం, గండేపల్లి తదితర గ్రామాలలో నీరు అందించేందుకు 25 కోట్లతో గండేపల్లి వద్ద పుష్కర కు కొత్త లిఫ్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. మల్లవరం గోవిందపురం గ్రామాలకు 139 కోట్ల రూపాయలతో నిధులు శాంక్షన్ చేయడం పనులు ప్రారంభిస్తే గత ప్రభుత్వం దానిని నిర్వీర్యం చేసిందని మళ్లీ మల్లవరం ఎత్తిపోతల పథకాన్ని కూడా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా నరేంద్ర పట్నం, మావిడాడ, ఇర్రి పాక గ్రామాల్లో ఐదు కోట్లతో పురుషోత్తపట్నం ఎత్తి పోతల పదకం నుండి పైపులు ద్వారా నీరు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం,కందుల చిట్టిబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, దాపర్తి సీతారామయ్య, శిలామంతుల వీరబాబు,పి. వెంకటేశ్వరరావు,కోండ్రు అప్పలరాజు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## అన్నా క్యాంటీన్ ఏర్పాటు కోసం
# మంత్రి నారాయణకు లేఖ రాసిన యనమల

**తుని, జూన్ 25, ప్రభాతవార్త**

గత టిడిపి ప్రభుత్వంలో తుని పట్టణంలో పేదల ఆకలి తీర్చిన అన్నా క్యాంటీన్ ని మళ్లీ తిరిగి ఏర్పాటు చేయాలనే సంకల్పంతో మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు పురపాలకశాఖ మంత్రి నారాయణ కు మంగళవారం లేఖ రాశారు. తుని పట్టణానికి వివిధ పనులపై వచ్చే పేద మధ్య తరగతి ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన భోజనాన్ని అందించే అన్నా క్యాంటీన్ ని పునరుద్ధరించాలని లేఖలో ప్రస్తావించారు. రోజు గడవడం కష్టంగా ఉండి పొట్టకూటు కోసం అల్లాడే నిరుపేదలకు అన్నా క్యాంటీన్ ఆసరాగా నిలుస్తుందని యనమల రామకృష్ణుడు లేఖలో వివరించారు.

ఈ సందర్భంగా .త్వరతిగతిన అన్నా క్యాంటీన్ పునరుద్ధరించెందుకు సహకరించాలని మంత్రిని యనమల కోరారు.

# కొత్తపేట నియోజకవర్గ నూర్ భాషాల అభినందనల వెల్లువ



**కొత్తపేట రూరల్ జూన్ 25, ప్రభాతవార్త**

కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన బండారు సత్యానందరావును కొత్తపేట నియోజకవర్గ నూర్ భాషాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.కొత్తపేట నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న నూరు భాషా ,బీసీ ముస్లిం మైనార్టీలు ఎమ్మెల్యే బండారుకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీ నూర్భాషాల బిసి ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సుభాన్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నూర్ భాషా సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ ఇబ్రహీం ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.తొలుత ఎమ్మెల్యే బండారుకు శాలువా తో సత్కరించి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. టిడిపి నాయకులు ప్రముఖ పారిశ్రామిక వేత్త వంటిపల్లి పాపారావు, దున్నే స్వామి నాయుడు,రాయుడు బాబ్జి తదితర నేతల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తానని వారికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట టిడిపి సభ్యులు ఎస్ కె అమనుల్లా, షేక్ సత్తార్ సాహెబ్, షేక్ చిన్న నాగూర్, షేక్ వల్లి, షేక్ సిద్దయ్య, షేక్ సిలార్ తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు కొబ్బరి మొక్కలు పంపిణీ..

**అంబాజీపేట,జూన్ 25, ప్రభాతవార్త..**

అంబాజీపేట డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రంలో ఈనెల 27 నుండి కొబ్బరి మొక్కలను పంపిణీ చేయనున్నట్లు పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ ఎన్.బి.వి.చలపతిరావు తెలిపారు. 2024 సంవత్సరానికి సంబంధించి కొబ్బరి మొక్కలకు రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు మాత్రమే పంపిణీ చేస్తామన్నారు. మొక్కల పంపిణీ క్రమ పద్ధతిలో పంపిణీ చేయడం జరుగుతుందని రైతులు గుర్తించాలన్నారు.

# విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి..

### ఎంఏఓ-2 ప్రకాష్..



**అంబాజీపేట,జూన్ 25, ప్రభాతవార్త..**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని ఎంఈఓ-2 మోకా ప్రకాష్ అన్నారు. మండలంలోని కె.పెదపూడి శివారు నందెపువారిపాలెం ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రకాష్ విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి నిత్యం పాఠశాలకు వచ్చేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలు,పాఠ్యపుస్తకాలు, యూనిఫారమ్, టై, బెల్ట్, షఉలు, సాక్సులు అందించడమే కాకుండా నాణ్యమైన భోజనం పెడుతున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా విద్యార్థులను చదివించాలని తల్లితండ్రులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు వండిన భోజనాన్ని,కూరలను పరిశీలించారు. వంటలు తయారు చేసే పాత్రలు, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.


**यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**అసెట్ రికవరీ బ్రాంచి**
డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001,
ఫోన్ : 0891-2537792/82, 9324517291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద**
**అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియజేస్తూ ఋణగ్రహీతకు నోటీసు**

కు
మెసర్స్ శ్రీ సత్య కృష్ణ కమ్యూనికేషన్స్, రిజిష్టర్డు ఆఫీస్ : డోర్ నెం. 8-24-15, MI పోరూమ్ మేడపైన, మెయిన్ రోడ్, రత్న ప్యాలస్ దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా. శ్రీ మెండ శివ ప్రసాద్, ప్రొప్రైటర్, తండ్రి శ్రీ స్వామి నాయుడు,హెరిటేజ్ అపార్ట్‌మెంట్, నాగమ్మ టెంపుల్ దగ్గర, నారాయణపురం, రాజమండ్రి. హామీదారు : శ్రీమతి మెండ మహేశ్వరి, భర్త శ్రీ శివ ప్రసాద్, హెరిటేజ్ అపార్ట్‌మెంట్, నాగమ్మ టెంపుల్ దగ్గర, నారాయణపురం, రాజమండ్రి

డియర్ సార్/మేడమ్

విషయం : సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంకు బకాయి మొత్తము వసూలు చేయుట కొరకు శ్రీమతి మెండ మహేశ్వరి గారికు చెందిన ఆస్తులు అమ్మకం.

1. బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తములను నోటీసులో తెలిపిన నిర్ణీతకాలంలోగా చెల్లించవలసినదిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వారు మీకు డిమాండ్ నోటీసు తేది. 06-06-2020న జారీచేసినారు. అయినప్పటికీ మీరు సదరు నోటీసులో సూచించిన నిర్ణీత కాలంలోగా బకాయి మొత్తము చెల్లింపుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8వ రూలుతో కూడిన సదరు చట్టం 13(4) సెక్షన్ క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి వారు 25-09-2020 న స్వాధీన పరుచుకున్నారు.

2. [illegible]

తేది. 20-06-2024 | అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్
ప్రదేశం : విశాఖపట్నం | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి



**Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా**
**మహారాణిపేట బ్రాంచ్**
డోర్ నెం.13-26-2, అపరూప ఆర్కేడ్, మహారాణిపేట, విశాఖపట్నం-530020
ఫోన్ : 0891-2706218, ఇ-మెయిల్ : vjvish@bankofbaroda.com

**ఋణగ్రహీత కొరకు నోటీసు**
(SARFAESI ACT, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద)

ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ సాయి షణ్ముఖ్ గోల్డ్ అండ్ సిల్వర్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రైటర్ శ్రీ ఆళ్ళం దుర్గా ప్రసాద్ మరియు శ్రీ మారడపు సూరిబాబు, ఫ్లాట్ నెం. 103, డి.నెం.53-17-56, శివాలయం వీధి, మద్దిలపాలెం, విశాఖపట్నం-530022
2) శ్రీ ఆళ్ళం దుర్గా ప్రసాద్, తండ్రి. నాగేశ్వరరావు మెస్సర్స్ సాయి షణ్ముఖ్ గోల్డ్ అండ్ సిల్వర్ యొక్క పార్ట్‌నర్, ఫ్లాట్ నెం. 103, డి.నెం.53-17-56, శివాలయం వీధి, మద్దిలపాలెం, విశాఖపట్నం-530022
3) శ్రీ మారడపు సూరిబాబు, తండ్రి. వెంకటేశ్వరరావు మెస్సర్స్ సాయి షణ్ముఖ్ గోల్డ్ అండ్ సిల్వర్ యొక్క పార్ట్‌నర్, ఫ్లాట్ నెం. 103, డి.నెం.53-17-56, శివాలయం వీధి, మద్దిలపాలెం, విశాఖపట్నం-530022
హామీదారులు : 1) శ్రీ మారడపు సూరిబాబు, తండ్రి. వెంకటేశ్వరరావు, డి.నెం.6-585 మరియు 6-586, వెంకటేశ్వర గుడి దగ్గర, లాడీతోట సెంటర్, శ్రీరామపురం గ్రామం, [illegible]

[illegible]

ఆస్తి నెం.4 : శ్రీ మారడపు సూరిబాబు గారి పేరున కలదు :
డాక్యుమెంట్ తేది.12.09.2017 ఎస్.ఆర్.ఓ. రాజానగరం
డాక్యుమెంట్ నెం.3504/2017 [illegible]

తేది : 25.06.2024 | సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం | బ్యాంక్ ఆఫ్ బరోడా

# సత్య ప్రభ విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయండి

శంఖవరం, జూన్ 25, ప్రభాతవార్త

ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణం చేపట్టి నియోజకవర్గానికి బుధవారం వస్తున్న సందర్భంగా నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీతో ఆమెకు ఘన స్వాగతం పలకాలని ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ రాష్ట్ర టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు వెన్న శివ కోరారు . బుధవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించి అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సత్యప్రభ బుధవారం మధ్యాహ్నం యర్రవరం గ్రామానికి చేరుకుంటారని, కార్యకర్తలు నిర్వహించే విజయోత్సవ ర్యాలీలో ఆమె పాల్గొంటారని ర్యాలీ యర్రవరం ఏలేశ్వరం చిన్న శంకర్ల పూడి పెద్ద శంకర్ల పూడి లంపకలోవ గ్రామాల మీదుగా పయనించి ప్రత్తిపాడు వరకు కొనసాగుతుందని అన్నారు. ర్యాలీని విజయవంతం చేసేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టిడిపి శ్రేణులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. దివంగత వరుపుల రాజా ఆశయ సాధన కోసం ఆయన బాటలోనే రాజా సతీమణి ఎమ్మెల్యే సత్య ప్రభ ముందుకు సాగుతూ ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తారని అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలా బాగుంటుందని, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగుతుందని తెలిపారు. ర్యాలీ అనంతరం ప్రతిపాడు లో కార్యకర్తలకు విందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు






















# బంగారు భవితకు చక్కటి బాట "తిరుమల"

- జెఈఈ అడ్వాన్స్ మెయిన్స్ నీట్ పోటీ
- పరీక్షలలో తిరుమల విద్యార్థులదే హవా..
- తిరుమల విద్యాసంస్థల చైర్మన్ తిరుమల రావు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జూన్ 25 (ప్రభాతవార్త):**

తిరుమల స్కూల్లో చదివితే తమ బిడ్డల భవిత బంగారం అనేది తల్లిదండ్రుల అందరిలో ఒక నమ్మిక అందుకే చదువులమ్మ ఒడిలో ప్రగతి పథంలో దూసుకెల్లడానికి ఒక సమున్నత లక్ష్యంతో పెట్టిన విద్యాసంస్థ తిరుమల విద్యాసంస్థ. ఉన్నత శిఖరాలకు చేరిన తిరుమల విద్యాసంస్థలు తమ అప్రతిహాత విజయాలను కొనసాగిస్తూ నిబద్ధతతో నైతిక విలువలు కూడిన విద్యను పిల్లలకు అందిస్తూ మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తూ బాసిల్లుతుంది.అందుకే తమ పిల్లలను తిరుమల విద్యాసంస్థలో చేర్చడానికి తల్లిదండ్రులు తపిస్తుంటారు. తిరుమల అధిపతి నున్న తిరుమలరావు ఉపాధ్యాయుడిగా పశ్చిమగోదావరి జిల్లాలోని ఒక పాఠశాలలో పనిచేసి ఉత్తమ ఉపాధ్యాయుడిగా పేరుగాంచారు. సొంతంగా విద్యాసంస్థ నెలకొల్పి మరి కొంతమందిని తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి సమీపంలోని కాతేరు లో తిరుమల విద్యాసంస్థలు విశాలమైన ప్రాంగణంలో నెలకొల్పారు. ఇంటిని మరిపించే హాస్టల్ వసతి అత్యుత్తమ విద్యాబోధన కారణంగా అనతి కాలంలోనే అత్యున్నత విద్యా సంస్థగా తిరుమల ఎదిగింది.అక్కడితో ఆగకుండా ఇతర ప్రాంతాల్లో కూడా బ్రాంచీలుగా అవతరించి సత్తా చాటుతుంది. భీమవరం,విశాఖ బ్రాంచ్ లోని కూడా సీట్లు వేగంగా భర్తీ అయిపోవడం వలన ఎవర్ గ్రీన్ సంస్థగా తిరుమల ఖ్యాతిగాంచింది. ఉభయగోదావరి జిల్లాలలోనే కాదు రాష్ట్రంలోనే అత్యున్నత స్థాయికి తిరుమల చేరుకుంది. హుందాతనానికి క్రమశిక్షణకు నిదర్శనంగా తిరుమల ప్రో యాక్టివ్ స్కూల్ నిలిచింది. చైర్మన్ తిరుమలరావుకి తోడుగా సతీమణి సరోజినీ దేవి డైరెక్టర్ గా సంస్థ అభివృద్ధిలో కీలక భూమిక వహిస్తున్నారు. విద్యార్థుల కలలను సాకారం చేస్తూ ఇక్కడ సీటు దొరికితే చాలు అనేలా తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా తిరుమల ఎదిగింది. ఎల్ కేజీ నుండి పదవ తరగతి వరకు ఇంటర్మీడియట్ కోర్సులతో దూసుకెళ్తున్న తిరుమల నెంబర్ వన్ స్థానానికి ఎగబాకింది.తిరుమల విద్యాబోధన ఎలా ఉంటుందో చెప్పాలంటే విద్యార్థులు వరుస ర్యాంకులే ఇందుకు నిదర్శనం.వ్యక్తిత్వ వికాసమే పునాదిగా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను చాటే విధంగా తీర్చిదిద్దుతూ ఎన్నో ఆణి ముత్యాలను అందిస్తూనే ఉంది. ఫలితాలలో సైతం ఎప్పటికప్పుడు పై చేయిగా ఉంటుంది. ప్రస్తుత విద్యావిధానికి తగ్గట్టుగా అధునాతన పద్ధతులను అనుసరిస్తూ జవాబు దారితనంతో తిరుమల తన స్థానాన్ని మరింత పదులపరుచుకుంటుంది. అత్యుత్తమ ర్యాంకులను సాధిస్తూ తిరుమల విద్యారంగాన ఇప్పటికే ఎన్నో సంచలనాలు సృష్టించింది.ఇందులో చదివిన వాళ్ళు ఉన్నత శ్రేణి ఉద్యోగాల్లో వివిధ రంగాల్లో ముఖ్యంగా దేశ విదేశాలలో స్థిరపడ్డారు. సంస్థ అధినేత నున్న తిరుమలరావు పక్కా ప్రణాళిక అంకుఠిత దీక్ష నిరంతర శ్రమ అన్నిటికి మించి ప్రతి విద్యార్థి, విద్యార్థిని పట్ల స్వీయ పర్యవేక్షణలో తిరుమల విద్యాసంస్థల యొక్క విజయపరంపరను అప్రతిహతంగా కొనసాగిస్తుంది.ఇదే స్ఫూర్తితో తల్లిదండ్రులు శ్రేయోభిలాషుల కోరిక మేరకు తణుకు పాయకరావుపేట పరిసర ప్రాంత విద్యార్థుల కొరకు 2024 25 విద్యా సంవత్సరం నుండి తిరుమల ఇంగ్లీష్ మీడియం స్కూల్ జూనియర్ కాలేజీ లతో నూతనంగా సువిశాల డేస్ స్కాలర్ క్యాంపస్ ను ప్రారంభించారు.






Size : 16x25_Quarter Page Ad

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. ప్రస్తుతం ఎవరినోట విన్నా ఇదేమాట. ఇది సామాన్యుల్ని ఎలా ప్రభావితం చేసింది. దానివల్ల ఎవరికి నష్టం జరుగుతుంది. వంటివాటిని పరిశోధించి 'కోడ్ డిపెండెంట్ అనే పుస్తకం రాశారు **మధుమితా ముర్గియా.** తాజాగా ఇది నాన్ ఫిక్షన్ కేటగిరీలో విమెన్స్ ప్రైజ్‌కు షార్ట్‌లిస్ట్ అయింది. మనం ఎక్కడకు వెళ్తున్నాం, వస్తున్నాం.. లాంటి ఎన్నో విషయాలు మన స్నేహితులైనా కనిపెట్టలేరేమో కానీ ఏఐ కనిపెడుతుంది. అసలు ఇప్పుడది పెద్ద విషయం కూడా కాదు.




# ఏఐ టార్గెట్ వాళ్లేనా ?

ఎందుకంటే ఆ వివరాలన్నీ చెప్పే కంపెనీలు కూడా ఉన్నాయట. అదెలానో తెలుసు కోవాలనుకున్నారు. జర్నలిస్ట్ మధుమితా. కొన్ని షాడో కంపెనీలు మన ఆన్‌లైన్ డేటాను కలెక్ట్ చేసి, ఆ ప్రొఫైల్స్‌ను అమ్ముకుంటాయని తెలుసుకుంది. దాన్ని పరీక్షించడం కోసం ఆమె ఒక యాడ్‌టెక్ స్టార్టప్‌ను సంప్రదించింది. ఆమె వెబ్‌బ్రౌజర్ నుంచి తన గురించి సేకరించిన సమాచారాన్ని డీకోడ్ చేయమని అడిగింది. తీరా వారు పంపిన సమాచారం చూసి ఆశ్చర్యపోయింది. అందులో ఆమె పనిచేసిన చోటు, నివసించిన ప్రాంతం, గత ఏడాది ఆమె తీసుకున్న సెలవులు, డబ్బు ఎలా ఖర్చుచేసింది. తన అభిప్రాయాలు, రాజకీయ ఆసక్తులు, అలవాట్లు, వ్యక్తిత్వం.. ఇలా ఎంతో సమాచారం కనిపించింది. ఆ తర్వాత దీనిపై ఏళ్లపాటు పరిశోధించి. తన పుస్తకం కోడ్ డిపెండెంట్ లివింగ్ ఇన్ ద షాడో ఆఫ్ ఏఐ ద్వారా అనేక విషయాలు వెల్లడించింది. ఏఐ వల్ల సాధారణ ప్రజల జీవితాలు ఎలా ప్రభావితమవున్నాయో ఈ పుస్తకంలో వివరించింది. కెన్యాలోని డేటా లేబర్ల (డేటా సెట్‌లను ట్యాగింగ్, లేబులింగ్ చేస్తూ ఏఐ సాఫ్ట్‌వేర్‌కు ఉపయోగ పడేవాళ్లు) జీవితాలు దీనివల్ల ఎలా ప్రభావిత మయ్యాయి? ఫేషియల్ రికగ్నిషన్ లేదా క్రిమినల్ జస్టిస్ ప్రిడిక్షన్ అల్గారిథమ్‌లో లోపాలు.. వంటివాటిపై పరిశోధించింది. ఇలాంటి వాటికి మహిళలు, నల్లజాతీయులు, వలసదారులు, మైనారిటీలు, పేదవాళ్లే ఎక్కువగా బాధితులయ్యారట. సాంకేతికంగా ఏఐ ఎలా లోపభూయిష్టంగా ఉంటుందనే దాని గురించీ చర్చించింది. ప్రస్తుతం ఫైనాన్షియల్ టైమ్స్ ఏఐ ఎడిటర్‌గా పనిచేస్తోందీమె. □

# పేద పిల్లల కోసం 'డయాబెస్టీస్'



సంపన్న కుటుంబంలో పుట్టింది. చదువుల్లో ఆటల్లో ఫస్టే ఉండేది. కానీ చిన్నివయసులోనే టైప్-1 చక్కెర వ్యాధి వచ్చింది. అది మొదలు.. ఇన్సులిన్ పంపూ ఒంట్లో భాగంగా మారింది. దాన్ని వెంటేసుకుని తిరగడం ఎంతో కష్టమయ్యేది. కానీ తప్పలేదు. అన్నీ ఉన్న తనే ఈ వ్యాధితో ఇంత ఇబ్బంది పడుతోంటే పేద పిల్లల స్థితి ఏమిటీ అని ఆలోచించింది. ఫలితమే 'డయాబెస్టీస్ ఫౌండేషన్' పెరిగి పెద్దయ్యి కొరియోగ్రాఫర్‌గా రచయితగా రాణిస్తోన్న ఆ అమ్మాయి. ప్రముఖ బిలియర్డ్స్ ఆటగాడు గీత్‌సేథీ కూతురు **జాజ్‌సేథీ !**



మాది అహ్మదాబాద్. నాన్న బిలియర్డ్స్ క్రీడాకారుడైతే, అమ్మ కిరణ్‌బీర్ విద్యావేత్త. వాళ్ల స్ఫూర్తితో నేను అన్నింటా ముందుండేదాన్ని. అప్పుడు నా వయసు పదమూడు. ఓసారి స్కూల్లో ఫేట్‌బాల్ టోర్నమెంట్‌కి సిద్ధమవుతుంటే.. ఒక వారంలోనే ఏడు కిలోలు తగ్గా. అమ్మానాన్న భయపడి వైద్య పరీక్షలు చేయిస్తే.. టైప్ 1డి అని తెలిసింది. అది వినగానే వాళ్లు కుప్పకూలిపోయారు. నేనూ ఆందోళన చెందా. రోగనిరోధక వ్యవస్థలో తలెత్తే లోపాలూ.. జన్యులోపం.. కారణమేదయినా ఒకసారి ఈ వ్యాధి వస్తే అనుక్షణ గ్లూకోజ్ మానిటరింగ్ ఉండాల్సిలందే. అది చూసుకుంటూ ఇన్సులిన్‌ను అందించాలి. నా శరీరంలో మారే గ్లూకోజు స్థాయిలను గుర్తించడానికీ, ఇన్సులిన్ డెలివరీని క్రమబద్ధీకరించడానికీ నాకు అనుసంధానంగా ఇన్సులిన్ పంప్, సిజిఎం (కంగిన్యూస్ గ్లూకోజ్ మానిటర్) ఏర్పాటుచేశారు. హస్పటల్‌కి వెళ్లినప్పుడు ఈ వ్యాధితో బాధపడే పేద పిల్లలూ వచ్చేవారు. వీటి ఖరీదు ఎక్కువ కావడంతో వాళ్లకి ఇవి అందుబాటులో ఉండేవి కాదు. అప్పుడే అనిపించింది. పెద్దయ్యాక వాళ్లకోసం ఏమైనా చేయాలని.

**అలా మొదలైంది.....** ముందు 'పెప్పీ' యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించి. ఈ సమస్య ఉన్న వారందరినీ ఒక కమ్యూనిటీగా ఏర్పాటుచేశా. ప్రస్తుతం ఇందులో ఏడు లక్షలమందికి పైగా ఉన్నారు. అయితే ఈ సమస్యతో బాధపడుతోన్న వాళ్లలో లక్షలాది మంది చిన్నవయసులోనే చనిపోయారు. ఎందుకంటే ఇన్సులిన్ చికిత్స ఖరీదుతో కూడుకున్నది. పైగా గ్రామాల్లో వైద్యులు సకాలంలో గుర్తించపోవడం కూడా ఈ మరణాలకు కారణమే. అందుకే 2018లో 'డయాబెస్టీస్' ఫౌండేషన్ స్థాపించి బాధితులందరినీ ఒకచోట సమావేశపరిచి తమ అనుభవాలను ఎదుటివారితో పంచుకునేలా చేశా. తమలాగే మరెందరో ఉన్నారనే అవగాహన కలిగించడంతోపాటు అందిరిలానే తామూ జీవించొచ్చు అని తెలుసుకునేలా చేయగలిగా. దాంతో వాళ్లలో ఆత్మస్థైర్యం పెరిగింది. మా ఫౌండేషన్ నిర్వహిస్తున్న బ్యాక్ టు బేసిక్స్ (బి2బి) కార్యక్రమం ద్వారా రోగుల్లో అపోహల్ని పోగొడతాం. నిపుణుల ద్వారా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పిస్తాం. డి-టూర్ పేరుతో పాఠశాలలు, కళాశాలలు, కార్పొరేట్ కార్యాలయాల్లోనూ అవగాహన కలిగిస్తున్నాం. ఫార్మా ఇండస్ట్రీతో కలిసి ఈ సమస్య ఉన్న నిరుపేద పిల్లలకు వెయ్యిమందికి పైగా ఉచితంగా ఇన్సులిన్, టెస్ట్ స్ట్రిప్స్ అందించాం. దయాబెటిస్ ఉన్న పేద పిల్లల తల్లుల కోసం 'మిష్టి' ప్రాజెక్ట్ ప్రారంభించి ఎన్జీవోల ద్వారా ఉపాధి కల్పిస్తున్నాం. తద్వారా వారి పిల్లలకు స్వయంగా చికిత్స చేయించుకునే ఆర్థికస్థోమతనీ కల్పిస్తున్నాం. అని చెబుతోన్న జాజ్‌సేథీ.. దేశంలోనే 'డూ ఇట్ యువర్ సెల్ఫ్ ఆర్టిఫిషియల్ పాంక్రియాస్ (డిఐవైఎపి)'ను తొలిగా అమర్చుకున్న దీశాలి కూడా. □

**లోకంగా బతికేస్తారు కొందరు అమ్మలు. వారికోసం ఇష్టాలు, కెరియర్ వదిలిపెడతారు. అలాంటివారికి పిల్లలకు దూరంగా బతకడం ఎంత కష్టం? దీన్నే 'ఎమ్టీ నెస్ట్ సిండ్రోమ్'గా చెబుతున్నారు నిపుణులు.**

# అమ్మ ఇల్లు, మనసు ఖాళీ !



పిల్లలకు టిఫిన్, పుస్తకాలు గుర్తుచేయడం, సమయానికి స్కూలు, కాలేజీకి పంపడం.. వాళ్లలా అడుగు బయటపెట్టగానే వారి తాలూకా పుస్తకాలు, దుస్తులు సర్దడం..తిరిగి సాయంత్రానికి స్నాక్స్, భోజనం సిద్ధం చేయడం..క్షణం తీరిక లేదన్నట్టుగా సాగుతుంది అమ్మల జీవితం. ఒక్కసారిగా పిల్లలు భవిష్యత్తు నిర్మించుకోవడానికని ఆమెకు దూరమయ్యాక బోలెడు ప్రశ్నలు వేధించడం మొదలుపెడతాయి. ఉరుకులు పరుగులుండవు. ఇల్లంతా బోసిగా కనిపిస్తుంది. సరిగా తిన్నారో లేదో! ఏమైనా ఇబ్బంది పడుతున్నారేమో! సురక్షితంగా చేరుకున్నారో లేదో.. ఇలా అనుకుంటూ భయపడటమే కాదు.. ఏడ్చేస్తుంటారు కూడా. ఇవన్నీ ఎమ్టీనెస్ట్ సిండ్రోమ్ లక్షణాలేనట. ఒంటరి తల్లులు, ఏకైక సంతానం ఉన్నవారు దీని బారిన పడుతున్నారట. అలాగని పిల్లలను భవిష్యత్తును నిర్మించుకోకుండా ఆపలేం కదా! ఈ ఆలోచనలతో నిండిపోతే మానసిక సమస్యలు ఎదురవుతాయి. దాన్నుంచి బయటపడటానికి.. కొత్త వ్యాపకాలు, అలవాట్లను ఏర్పరచుకోమంటున్నారు నిపుణులు. వాటిలో పడి, ఈ బాధనుంచి బయట పడతారట. ఇంకా పిల్లలతో ఫోన్, వీడియో కాల్స్ మాట్లాడటం, వీలున్నప్పుడల్లా సర్‌ప్రైజ్‌లిస్తూ కలిసొచ్చినా మంచిదే. ఇంకా చేయాలనుకుని పక్కన పడేసిన పనులపై దృష్టి పెట్టినా.. ఈ ఖాళీ భావన దూరమవుతుంది. మిమ్మల్ని మీరు కొత్తగా పరిచయం చేసుకునే వీలుంటుంది. □

## చెలి చిట్కా

కాకరకాయరసం రోజూ ఒకచెంచా సేవించటం వలన చర్మం నున్నుగా వుండి మొటిమలు రాకుండా అరికడు తుంది. □




# జింక్ లోపం ఉంటే ..

జింక్ అనేది ఒక ట్రేస్ ఎలిమెంట్. ఇది చాలా ముఖ్యమైంది. థైరాయిడ్ గ్రంథి పనితీరులో క్రోమియం, జింక్, సెలీనియం వంటి మినరల్స్ ప్రధాన పాత్ర పోషిస్తుంటాయి. సాధారణంగా జింక్ స్థాయి 70 ఎంసిం/డిఎల్ నుంచి ఎంసిం/డిఎల్ వరకు ఉండాలి. జింక్ స్థాయి తక్కువగా ఉన్నప్పుడు జుట్టు రాలిపోవడం, చర్మం పొడిబారడం, తొందరగా అలసిపోవడం, నిద్ర ఎక్కువగా రావడం, బద్ధకం, చిరాకు వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. థైరాయిడ్ లక్షణాలు కూడా దాదాపు ఇదేవిధంగా ఉంటాయి. జింక్ లోపం ఉన్నవారు దానిని భర్తీ చేసుకోవడానికి జింక్ ఉన్న మల్టీ విటమిన్ మాత్రలు తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే ఇతర విటమిన్ల లోపం ఏదైనా ఉండా. అనేది కూడా చెక్ చేసుకోవడం మంచిది. ముఖ్యంగా క్రోమియం, సెలీనియం, బి 12, బి 1, విటమిన్ సి, విటమిన్ డి-3 కూడా చెక్‌చేయించుకోవాలి. ఒక్కో విటమిన్ లోపం ఉన్నప్పుడు ఒక్కో సమస్య ఉంటుంది. ఉదాహరణకు బి 12 తక్కువైతే తిమ్మిర్లు, బి 1 లోపిస్తే మతిమరుపు వంటి సమస్యలు వస్తుంటాయి. కాబట్టి, మీకు ఏయే విటమిన్ల లోపం ఎక్కువగా ఉందో వాటిని భర్తీ చేసే మల్టీ విటమిన్ మాత్రలను వైద్యుని సలహాతో ప్రతి రోజూ వేసుకుంటే సమస్య నుంచి బయటపడచ్చు. అలాగే ఆయా పోషకాలు అధికంగా లభించే పదార్థాలను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. □

# మొటిమల్ని తగ్గించే జామాకు..



**పర్యావరణ కాలుష్యం, మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్ల కారణంగా ముఖంపై గీతలు, నల్లమచ్చలు ఏర్పడుతున్నాయి. వీటిని దూరం చేయడంలో జామాకు బాగా పనిచేస్తుంది.**

- జామాకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మొటిమల్ని తగ్గించడంలో సాయపడతాయి. ఇందుకు గుప్పెడు జామాకుల్ని తీసుకుని మిక్సీ పట్టుకోవాలి. రసం తీసి దానికి రెండు చెంచాల ఆవుపాలు కలిపి ముఖానికి పట్టించాలి. ఇది సెబమ్ ఉత్పత్తినే కాదు, మొటిమలతో వచ్చే వాపునీ తగ్గిస్తుంది.
- గంటల తరబడి కంప్యూటర్ల ముందు కూర్చున్న వారిలో నీలికాంతి వల్ల ముఖంపై పిగ్మెంటేషన్ ఏర్పడుతుంది. నల్లగా మారుతుంది. ఆ నలుపు తగ్గాలంటే నాలుగు జామాకుల్ని ఒక గిన్నెనీటిలో వేసి మరిగించాలి. ఆ నీటితో ముఖాన్ని కడిగితే సరి. ఇలా వారానికి మూడుసార్లు చేస్తే చర్మం కాంతిమంతంగా కనిపిస్తుంది. □

# బంధాన్ని సమన్వయం చేయాలి

**ఒక అమ్మాయికి ప్రేమించే భర్త దొరికాడు. అయితే కొన్నిసార్లు అనుకోకుండా ఒత్తిడికి గురై. ఆ ప్రభావాన్ని భర్తపై చూపిస్తుంది.**

దీనికి వ్యక్తిగత మానసికారోగ్యం కాపాడుకోవాలంటున్నారు నిపుణులు జీవితంలో బంధాలను పెంపొందించుకుంటూ ఆరోగ్యకరమైన మానసికస్థితిని కొనసాగించడం ఓ సవాల్. మనసులో కలిగే ఆలోచనలు, అనుభూతులు, భావోద్వేగాలు మన ప్రవర్తనను ప్రభావితం చేస్తాయి. దీనిని అధిగమించాలంటే మనసు ఎప్పుడు ఎందుకు ట్రిగ్గర్ అవుతుందో స్వయంగా గుర్తించాలి. ఒత్తిడి, ఆందోళనసహా నిరాశ కలిగేటప్పుడు ఆ సంకేతాలను కనిపెట్టి నివారించాలి.



**ఆరోగ్యకరంగా...** ఆరోగ్య కరమైన జీవనశైలిని పాటించాలి. వ్యాయామం, సమతులాహారం, తగినంత నిద్ర మానసికారోగ్యాన్ని పెంపొందిస్తాయి. వ్యాయామం ద్వారా విడుదలయ్యే ఎండార్ఫిన్‌లు సహజ మూడ్ లిఫ్టర్స్‌గా పని చేస్తాయి. అలాగే పోషకాహారం మెదడును ఆరోగ్యంగా, ధాన్యం, యోగావంటివి భావోద్వేగాలను అదుపులో ఉంచుతాయి. అలాగే మానసికా రోగ్యానికి సంబంధించి భాగస్వామితో పంచు కుని సాయాన్ని కోరాలి. దంపతులిద్దరూ కలిసి నాణ్యమైన సమయాన్ని గడపాలి. ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకునే

**సాధారణంగా డీప్‌ఫ్రై లాంటివి చేయాల్సి వచ్చినప్పుడు ఒక్కోసారి ఆహార పదార్థాలు** విడిపోయి నూనెంతా పాడవుతుంటుంది. అలాకాకుండా ఉండాలా? అయితే, ఈ డీప్ ఫ్రై



## ఈ బుట్టని మడతపెట్టొచ్చు..

బాస్కెట్‌ను తెచ్చేసుకోండి. దీంతో ఫ్రెంచ్ ఫ్రైస్, చికెన్ ఫ్రై.. లాంటివి చేసుకోవచ్చు. అంతేకాదు, కూరగాయలను ఉడికించుకోవాల్సి వస్తే, ఇది స్టీమర్‌లానూ పనిచేస్తుంది. పని అయ్యాక, డిటర్జెంట్‌తో శుభ్రపరుచుకుని, మెత్తని క్లాత్‌తో తుడిచేస్తే సరి. పైగా ఇది ఫోల్డబుల్ ఫ్రైయర్ కాబట్టి, భద్రపరచాలంటే ఎక్కువ చోటూ అవసరం లేదు. మడతపెట్టేసి కబోర్డులో చిన్న స్థలంలో కూడా పెట్టుకోవచ్చు. స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారుచేసిన ఇది ఎక్కువకాలం మన్నుతుంది కూడా. □

# ఈ మచ్చలు పోవాలంటే..




ఇష్టమున్నా లేకున్నా కొంతమందికి కళ్లద్దాలు వాడక తప్పదు. అయితే అదేపనిగా కళ్లజోడు పెట్టుకవోడం వల్ల కొంతమందికి ముక్కుమీద మచ్చలుపడుతుంటాయి. మరి వీటిని ఎలా తగ్గించుకోవాలి చూద్దాం..

**కలబందతో...** అందుబాటులో ఉండే సహజమైన పదార్థాల్లో కలబంద కూడా ఒకటి. కళ్లద్దాల వల్ల ముక్కు మీద ఏర్పడే మచ్చలను తగ్గించడానికి కూడా ఇది బాగా



ఉపయోగపడుతుంది. కలబంద రసం లేదా అందులో ఉండే జిగురు లాంటి పదార్థాన్ని (జెల్) తీసుకుని మచ్చలు ఉన్న చోట అప్లై చేయాలి. ఇది సమస్య నుంచి తొందరగా ఉపశమనాన్ని ఇస్తుంది.

**కీరాదోసతో..** ఫేషియల్స్ వేసుకున్నప్పుడు కళ్లు విశ్రాంతి పొందడానికి, చల్లగా ఉండటానికి కళ్లపైన కీరాదోస



ముక్కలు పెడతాం అయితే ఇదే కీరా వల్ల ముక్కు మీద ఏర్పడే మచ్చలు కూడా తగ్గుతాయి. ఎలాగంటే కీరాదోస ముక్కతో మచ్చలు ఉన్న చోట రుద్దుకోవచ్చు లేదా కీరా రసానికి బంగాళాదుంప, టమాటా రసం కలిపి ఈ మిశ్రమాన్ని మచ్చలు ఉన్న చోట రాయాలి. బాగా ఆరనిచ్చి తర్వాత చల్ల నీళ్లతో శుభ్రం చేసుకోవాలి.

**ఇవి కూడా..** నారింజ తొక్కల పొడి, పాలు పెరుగు, బంగాళాదుంప టమాటా.. ఇలాంటి పదార్థాలను ఉపయోగించి మచ్చలు తగ్గించుకోవడానికి ప్రయత్నించవచ్చు.

- అలాగే సబ్బు, గోరు వెచ్చటి నీరు ఉపయోగించి కల్లద్దాలను శుభ్రపరచాలి. లేదంటే కళ్లద్దాలపూ ఏర్పడే బ్యాక్టీరియా వల్ల కళ్లు ఎర్రబడడం కంటి చుట్టు చర్మం నల్లగా మారిపోవడం, మచ్చలు ఏర్పడటం జరుగుతుంది.
- అలాగే నోజూ తగిననిన నీళ్లు తాగుతుంటే రక్త ప్రసరణ బాగుంటుంది.
- కళ్లద్దాలతో ఎక్కువగా ఆవసరం లేనప్పుడు వాటిని తీసేస్తూ ఉండాలి. □

# విజయం

ఆధ్యాత్మికం

ప్రతివ్యక్తి తాను **తలపెట్టే** పని విజయవంతం కావాలనే సంకల్పం చేసుకుని మొదలు పెడతాడు. కానీ విజయం అనేది అంగట్లో లభించే వస్తువుకాదు. విజయం వెనుక, శ్రమ, కృషి, పట్టుదల, ఓర్పు అంతిమంగా అదృష్టం కలిస్తే విజయం సాధించగలం ఎంతో శ్రమకోర్చి మానసిక దృఢత్వంతో ప్రతీ అడుగు పద్ధతి ప్రకారం వేస్తే విజయం తనంతట తానుగా వరిస్తుంది. అపజయాలకి బయటపడకుండా, విజయసాధన మార్గాలు అన్వేషించాలి. ఈ గమనంలో అపజయాలు కలిగిన నిరుత్సాహ పడకుండా మరల మరల ప్రయత్నించాలి. ముందు మనం చేసే పనిపై అవగాహన ఉండాలి. లక్ష్యం సరైనదై ఉండాలి. ప్రణాళిక ప్రకారం సాగుతూ ఎదురయ్యే సవాళ్లను కూడా అంచనా వేసుకోవాలి. సంకల్ప బలం పెంచుకోవాలి. మహాభారత యుద్ధంలో అర్జునుడు ధనుర్బాలను జారవిడచి వెనుకంజ వేసినపుడు శ్రీ కృష్ణుడు గీతా బోధన చేసే ధైర్యం కలిగించి యుద్ధంలో విజయం సంప్రాప్తించేలా చేసిన విషయం మనం తెలుసుకున్నాం. ఆ సమయంలో మార్గనిర్దేశం చేసి అర్జునునకు విజయమార్గం చూపాడు. అమృతభాండమునకు క్షీరసాగరమధనము జరుగు సందర్భంలో దేవతలు ముందుగా వచ్చిన ఆశ్వము గజము వంటి వాటికి విసుగు చెందలేదు. తరువాత వచ్చిన రత్న లాభములకు తృప్తి చెంది విరమించలేదు. తుదకు అమృత భాండము లభించువరకూ వస్తున్న చంద్రుడు, రంభ, ఊర్వశి, మేనక, కామధేనువు, కల్పవృక్షం, పారిజాత వృక్షం, కౌస్తుభమణి, శంఖు చక్రాలు, మొదలైన అపురూపమైన వాటితో సంతృప్తి పడి లక్ష్యం మార్చు కోలేదు. అమృతం లభించు వరకూ కృషి చేసి విజయం చేపట్టారు. న్యాయ మార్గం వీడక, సత్బుద్ధితో ఎవరైతే గమనం సాగిస్తారో వారికి విజయము తద్యము. మరొక ఉదాహరణగా శ్రీరామచంద్రుడు సీతమ్మ వారిని తిరిగి పొందటానికి పడిన కష్టాలు, హనుమంతుడు సీతమ్మ ఆచూకీ కనుగొనుటకు చేసిన కృషి, శ్రమ వానరులు వారధి బంధన చేయుటలో పడిన భక్తి పూర్వక సేవ, వారి పరిశ్రమ అంతిమంగా విజయానికి దగ్గరచేసింది. ధర్మ మార్గమును వీడక పాండవులు వనవాసకాలములోనూ, అజ్ఞాతవాసకాలంలోను పడిన కష్టం వెనుక వారికి విజయలక్ష్మి ధరించిన విషయం మనం గమనించవచ్చు. ధర్మపోరాటానికి జయభేరి మ్రోగుతుంది. విద్యార్థులు చదువు విషయంలో వారు నిర్దేశించుకున్న లక్ష్యం కొరకు నిరంతరం ప్రయత్నం చేస్తూ గమ్యం చేరుకోవాలి. ఫలితాలపై ఆకస్మిక నిర్ణయాలు జీవితానికి భంగం కాకూడదు. సహనముతో సమన్వయంతో జీవితాన్ని చక్క దిద్దుకోవాలి. మనకు స్వాతంత్ర్యం అందించిన మహాత్ముడు పడిన శ్రమ ఉద్యమస్ఫూర్తి మరువరానిది. క్రియాశీల కార్యక్రమాలతో, భారతీయులందరినీ ఐక్యమత్యంతో కలిపి ఒక త్రాటిపైకి తెచ్చి, కర్మ సిద్ధాంతాన్ని, ఆచరించడం వలన విజయం సాధించింది. నేతి నియమాలు ఆచరిస్తున్నంత కాలము, ధర్మమార్గమును వీడనంతవరకూ అపజయాలకు వెరవు చెందవలసిన పనిలేదు. నీతిపై ఆధారపడినపుడే జీవితంలో అభివృద్ధి గోచరిస్తుంది. నరికివేసిన వృక్షం మరల చిగురిస్తుంది. క్షీణతనొందిన చంద్రుడు తిరిగి ఎదిగి ఎదిగి సంపూర్ణ వెన్నెలను వెదజల్లుతున్నాడు ధృడత కలిగిన వ్యక్తి మేరు పర్వతం చిన్న రాతివలె, సింహము జింకవలె, అగ్ని జలమువలె, విషము అమృతం వలె గోచరిస్తుంది. గురితప్పని ఏకాగ్రత లక్ష్యాన్ని చేదిస్తుంది.

**- డాక్టర్ దేవులపల్లి పద్మజ**

# పచ్చి మిరప పొడి



కూర, చారు, రోటి పచ్చడి.. దేనికైనా పచ్చిమిరపకాయలతోనే మంచి ఫ్లేవర్, కమ్మదనం వస్తాయి. అవి లేకుండా వంట అంటే కొంచెం వెలితిగానే ఉంటుంది. కానీ.. ఒక్కో సీజన్‌లో ఇంతగా దొరకవు లేదా త్వరగా పాడై పోతుంటాయి. అలాంటప్పుడు పచ్చిమిరప కారం వేశామనుకోండి. చక్కటి రుచీ. పరిమళం. ఎండు మిర్చితోనే కాదు, పిచ్చు మిరప కాయలతోనూ కారం చేయొచ్చు. ఎలాగంటే.. ముందుగా నాణ్యమైన, తాజా కాయలను ఎంచుకోవాలి. తొడిమెలు తీసి.. కడిగి, తడి లేకుండా తుడవాలి. ఒక్కో మిర్చినీ నాలుగు చీలికలు చేయాలి. అన్నీ పూర్తయ్యాక.. ట్రేలో లేదా శుభ్రమైన వస్త్రం మీద పల్చగా ఆరబోసి ఎండబెట్టాలి. మూడు రోజుల పాటు పగలు ఎండలో, రాత్రిలోనికి తెచ్చి ఫ్యాన్ కింద ఎండబెట్టాలి. ఈ కాయలను తుంచితే.. సాగకుండా మిరిగినట్లయితే చక్కగా ఎండినట్లు. వీటిని మెత్తగా గ్రైండ్ చేస్తే సరి. పచ్చిమిర్చి కారం సిద్ధం. ఈ కారాన్ని తడి లేని సీసాలో భద్రం చేసుకుంటే సంవత్సరం పాటు నిలవుంటుంది. పచ్చి మిరపకాయలకు బదులుగానే కాదు. కూరల్లో కారానికి కూడా ప్రత్యామ్నాయం ఇది. ఈ పచ్చటి కారం మీరూ చేసి చూడండి. □


తెర

# 'విశ్వంభర' సెట్స్‌లో వివి వినాయక్



మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ మాగ్నమ్ ఓపస్ 'విశ్వంభర'. వశిష్ట దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ అంత్యంత ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మిస్తోంది. 'విశ్వంభర'తో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి విశ్వంభర టీమ్ అన్నీ క్రాఫ్ట్స్‌లో చాలా కేర్ తీసుకుంటుంది. ప్రస్తుతం అన్నపూర్ణ సెవెన్ ఎకర్స్‌లో వేసిన మ్యాసీవ్ సెట్‌లో షూట్ జరుగుతోంది. ఈ రోజు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వివి వినాయక్ 'విశ్వంభర' సెట్స్‌లోకి వచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవితో ఆయనకున్న ప్రత్యేక అనుబంధాన్ని పంచుకుంటూ కాసేపు మాట్లాడుకున్నారు. చిత్ర యూనిట్‌కి, డైరెక్టర్ వశిష్టకి ఆల్‌ది బెస్ట్ చెప్పారు. మెగా స్టార్ చిరంజీవి, వశిష్ట వివి వినాయక్ కలిసివున్న ఫోటోని మేకర్స్ షేర్ చేశారు. విశ్వంభరలో త్రిష కృష్ణన్, ఆషికా రంగనాథ్ హీరోయిన్స్‌లుగా నటిస్తున్నారు. విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్‌ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఆస్కార్ అవార్డు విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించగా, ప్రముఖ డీవోపీ చోటా కె నాయుడు సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. విశ్వంభర 2025 సంక్రాంతి జనవరి 10న విడుదల కానుంది. తారాగణం: మెగాస్టార్ చిరంజీవి, త్రిషకృష్ణన్, ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వశిష్ట, నిర్మాతలు: విక్రమ్, వంశీ, ప్రమోద్, బ్యానర్: యువి క్రియేషన్స్, సంగీతం: ఎంఎం కీరవాణి, డీవోపీ: చోటా కె నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్ : ఏఎస్ ప్రకాష్, పీఆర్వో: వంశీ - శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో తదితరులు.

# 'వైజయంతి ఐపిఎస్' ఫస్ట్ గ్లింప్స్ విడుదల



తన కెరీర్‌లో పోషించిన అద్భుతమైన ఇంటెన్స్ క్యారెక్టర్స్‌తో లేడీ సూపర్ స్టార్‌గా పేరుపొందారు విజయశాంతి. చాలాకాలం తర్వాత ఆమె నందమూరి కళ్యాణ్ రామ్ ఎన్‌కెఆర్21 చిత్రానికి సైన్ చేశారు. ఇది చాలా అద్భుతమైన స్క్రిప్ట్. ఇందులో కర్తవ్యం తరహాలో నిజాయితీ గల పోలీస్ ఆఫీసర్‌గా కనిపించను న్నారు. విజయశాంతికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా ఆమె పాత్రను వైజయంతి ఐపిఎస్‌గా పరిచయంచేసారు. ఆమె షెడ్స్‌తో ఖాకీదుస్తుల్లో డాషింగ్‌గా కనిపించారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌తోనే ఆ పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందో అర్ధమవుతోంది. మేకర్స్ క్యారెక్టర్‌ని పరిచయం చేయడానికి ఒక గ్లింప్స్ కూడా రిలీజ్ చేశారు. 'వైజయంతి ఐపీఎస్..తను పట్టు కుంటే పోలీస్ తుపాకికే ధైర్యం వస్తుంది.. వేసుకుంటే యూనిఫాంకే పౌరుషం వస్తుంది.. తానే ఒక యుద్ధం.. నేనే తన సైన్యం..' అంటూ కళ్యాణ్‌రామ్ వాయిస్ ఓవర్‌తో క్యారెక్టర్ ప్రజెంట్ చేయడం అదిరిపోయింది. కళ్యాణ్‌రామ్ వీడియోలో ఫెరోషియస్‌గా కనిపించారు. ప్రదీప్ చిలుకూరి రచన, దర్శకత్వంవహిస్తున్న ఎన్‌కెఆర్21 నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా విడుదలైన ది ఫస్ట్ ఫ్రేమ్ గ్లింప్స్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. గ్లింప్స్ యాక్షన్‌తో అదరగొట్టింది. కళ్యాణ్ రామ్‌ని కొత్త గెటప్‌లో ప్రజెంట్ చేసింది. ఎన్‌కెఆర్21 అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్‌పై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. ముప్పా వెంకయ్య చౌదరి సమర్పిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ బిగ్ స్కేల్‌లో జరుగుతోంది. ఈ చిత్రంలో సోహెల్ ఖాన్, సాయి ముంజ్రేకర్, శ్రీకాంత్ ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. టాప్ టెక్నీషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. రామ్ ప్రసాద్ డీవోపీగా పని చేస్తుండగా, అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. శ్రీకాంత్ విస్సా స్క్రీన్‌ప్లే అందిస్తున్న ఈచిత్రానికి తమ్మిరాజు ఎడిటర్. సినిమాకు సంబంధించిన ఇతర వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేయనున్నారు. నటీనటులు: నందమూరి కళ్యాణ్‌రామ్, విజయశాంతి, సోహెల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి, నిర్మాతలు: అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, డీవోపీ: రామ్ ప్రసాద్, బ్యానర్స్: అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్, ఎడిటర్: తమ్మిరాజు, సమర్పణ: ముప్పా వెంకటయ్య చౌదరి, స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా.

# జులై 19న 'డార్లింగ్'



ఈ సంవత్సరం ప్రారంభంలో పాన్ ఇండియా సెన్సేషన్ 'హను-మాన్' అందించిన బ్లాక్ బస్టర్ ప్రొడక్షన్ హౌస్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ ఇప్పుడు ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో 'డార్లింగ్' టైటిల్‌తో రోమ్-కామ్ ఎంటర్‌టైనర్‌తో వస్తోంది. నిరంజన్‌రెడ్డి, చైతన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి అశ్విన్‌రామ్ రైటర్, డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, ఫస్ట్ సింగిల్‌కి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పుడు ఈమూవీని థియేటర్లలో విడుదలచేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని జులై19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. రోమ్ - కామ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ మూవీతో మరో బ్లాక్ బస్టర్‌ని స్కోర్ చేయడంపై మేకర్స్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. ప్రస్తుత ట్రెండ్‌లో మోస్ట్ రిలేటేబుల్ కంటెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ చిత్రం రెడీగా వుంది. బ్రహ్మానందం, విష్ణు, కృష్ణతేజ్, అనన్య నాగళ్ల కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. నరేష్ రామదురై డీవోపీ వ్యవహరిస్తుండగా, హేమంత్ డైలాగ్స్ అందిస్తున్నారు. లవ్ టుడే ఫేమ్ ప్రదీప్ ఇ రాఘవ్ చిత్రానికి ఎడిటర్. గాంధీ ప్రొడక్షన్ డిజైనర్. నటీనటులు: ప్రియదర్శి, నభా నటేష్. రచన - దర్శకత్వం: అశ్విన్‌రామ్, నిర్మాతలు: కె నిరంజన్ రెడ్డి, చైతన్య, బ్యానర్: ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్.

# 'తిరగబడరసామీ' నుంచి రాధాభాయ్ సాంగ్

యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ' మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యూత్ ఆకట్టుకునే రోమాన్స్‌తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్‌ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. సెన్సేషనల్ బ్యూటీ మన్నారా చోప్రా ఈ చిత్రంలో ఓ డిఫరెంట్ క్యారెక్టర్‌తో పాటు ఒక స్పెషల్ సాంగ్‌లో అలరించబోతుంది. తాజాగా మేకర్స్ మన్నారాపై చిత్రీకరించిన రాధాభాయ్ లిరికల్ సాంగ్‌ని విడుదల చేశారు. భోలే షావలి ఈ పాటని క్యాచి మాస్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. భోలే షావలి లిరిక్స్ అందించిన ఈ పాటని శ్రావణ భార్గవి హైలీ ఎనర్జిటిక్‌గా ఆలపించారు. ఈ పాటలో మన్నారా చోప్రా మాస్ డ్యాన్స్ మూవెంట్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రంలో మకరంద్ దేశ్‌పాండే, జాన్ విజయ్, రఘుబాబు, అంకిత ఠాకూర్, పృధ్వి, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి జవహర్ రెడ్డి కెమెరామెన్‌గా పనిచేస్తున్నారు. బస్వా పైడి రెడ్డి ఎడిటర్, రవికుమార్ గుర్రం ఆర్ట్ డైరెక్టర్.



తారాగణం: రాజ్ తరుణ్, మాల్వీ మల్హోత్రా, మన్నారా చోప్రా, మకరంద్ దేశ్‌పాండే, రఘుబాబు, జాన్ విజయ్, అంకిత ఠాకూర్, పృధ్వి, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి. సాంకేతిక విభాగం: రచన, దర్శకత్వం: ఎఎస్ రవికుమార్ చౌదరి, నిర్మాత: మల్కాపురం శివకుమార్, బ్యానర్: సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా, సంగీతం: జెబి అండ్ భోలే షావలి, డీవోపీ: జవహర్‌రెడ్డి యం. ఎన్, ఎడిటర్: బస్వా పైడిరెడ్డి, ఆర్ట్: రవికుమార్ గుర్రం, ఫైట్స్: పృధ్వీ, కార్తీక్, లిరిక్స్: సుద్దాల అశోక్ తేజ, శ్రీమణి, పీఆర్వో: వంశీ శేఖర్ తదితరులు.



రిద్ది కుమార్ నయా లుక్

# 'ఎస్ బాస్' సినిమా షూటింగ్ పూర్తి

ప్రముఖ నిర్మాత, విద్యావేత్త, కె.ఎల్.యూనివర్సిటీ ఛైర్మన్ కోనేరు సత్యనారాయణ సినీరంగంలోనూ రాణిస్తున్నారు. కె స్టూడియోస్ బ్యానర్‌పై 'రాక్షసుడు' 'ఖిలాడి' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను నిర్మించిన ఆయన ఇప్పుడు తన తదుపరి చిత్రం 'ఎస్ బాస్'ను రూపొందిస్తున్నారు. కాంచన కోనేరు సమర్పణలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. మిస్టరీ థ్రిల్లర్ 'సెవెన్' తర్వాత డైనమిక్ యాక్టర్ హవీష్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. 'నువ్విలా' చిత్రంతో సినీ రంగం ప్రవేశం చేసిన హవీష్, 'రామ్ లీల', 'జీనియస్' వంటి చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించిన సంగతి తెలిసిందే. 'భాగమతి' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు అశోక్ 'ఎస్ బాస్' చిత్రాన్ని తెరకెక్కించారు. ఇది పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లా అన్నీ అంశాలతో రూపొందుతోంది. మంగళవారం హవీష్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా ఎస్ బాస్ చిత్రం నుంచి హవీష్ స్టైలిష్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. సినిమా షూటింగ్ పూర్తయింది.



# సతీష్ చేసిన ఆరోపణలు నిజమైతే ఇండస్ట్రీ వదిలేస్తా

## జానీ మాస్టర్

నృత్య దర్శకుడిగా మాస్టర్ స్థాయి పాన్ ఇండియా లెవల్ సినిమా వరకు వెళ్లింది. తెలుగుతో పాటు తమిళ, హిందీ సినిమాల్లో పాటలకు ఆయన కొరియోగ్రఫీ చేస్తున్నారు. మరో వైపు తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డాన్సర్ అండ్ డైరెక్టర్ అసోసియేషన్ (టిఎఫ్‌టిడిడిఎ) అధ్యక్షుడిగా డ్యాన్సర్ అభివృద్ధికి పాటుపడుతున్నారు. అయితే.. ఇటీవల సతీష్ అనే డ్యాన్సర్ జానీ మాస్టర్ మీద పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతోపాటు ఒక వీడియో విడుదల చేశారు. అందులో పలు ఆరోపణలు చేశారు. అవి నిజమని నిరూపిస్తే తాను ఇండస్ట్రీ వదిలేసి వెళ్లిపోతానని జానీ మాస్టర్ చెప్పారు. ఈ వివాదం పూర్వాపరాలు వెల్లడించానికి అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రెస్‌మీట్ నిర్వహించారు. తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డాన్సర్ అండ్ డైరెక్టర్స్ అసోసియేషన్ (టిఎఫ్‌టిడిడిఎ) అధ్యక్షుడు జానీ మాస్టర్ మాట్లాడుతూ.. 'ఇక్కడ నేను ఓ పార్టీకి, ఓ ప్రాంతానికి సంబంధించిన వ్యక్తిగా కాకుండా ఈ అసోసియేషన్ అధ్యక్షుడిగా మాట్లాడుతున్నాను. మా యూనియన్ కోసం ఒక ప్రాంతంలో ఐదు కోట్లతో ఒక ల్యాండ్ తీసుకున్నాం. అది సమస్యల్లో చిక్కుకున్నది. జానీ మాస్టర్ ఉంటే పెద్దలతో మాట్లాడి అది తీసుకు వస్తారని, హెల్త్ ఇన్సూరెన్స్ చేయిస్తారని నమ్మి నన్ను ఎన్నుకున్నారు. నేను అధ్యక్షుడు అయి ఆరు నెలలు అవుతోంది. ఈ సమయంలో ఏపీ, తెలంగాణలో ఎన్నికల కోడ్ ఉంది. మధ్యలో రంజాన్ వచ్చింది. ఆ సమయంలో నేను పాటలు వినను. కొరియోగ్రఫీ కూడా చేయను. నెల రోజులు దీక్షలో ఉన్నాను. ఈ ఆరు నెలల్లో హెల్త్ ఇన్సూరెన్స్ గురించి రామ్ చరణ్, ఉపాసనతో మాట్లాడాను. యూనియన్ అభివృద్ధి కోసం చర్యలు చేపట్టాం. పలు పనులు చేశాం. ఇక, సతీష్ విషయానికి వస్తే.. అయేషా చెప్పినవన్నీ నిజాలు రూల్స్ ప్రకారం కమిటీ కొరియోగ్రాఫర్లతో మాట్లాడి అతడికి లక్ష రూపాయల ఫైన్ విధించారు. మా అసోయేషన్‌లో ఎవరికైనా ఇబ్బంది వస్తే నేను డబ్బులు ఇచ్చాను. ఒకరి పొట్ట కొట్టాలని అనుకోను. సతీష్ గనుక తప్పు అయిందని లెటర్ రాస్తే మొదటి తప్పుగా క్షమించి వదిలేసే వాళ్లం. నేను ఎంటో చూపిస్తానని కొందరిని బెదిరించారు. నాలుగు నెలల్లో కొన్నిపాటలు చేశారు. పైగా నాపై ఆరోపణలు చేశారు. సతీష్ ఒక వీడియో విడుదల చేశారు. అందులో ఒక్కటి నిజమైనా సరే నేను ఇండస్ట్రీ వదిలేసి వెళ్లిపోతా. నాతరఫున తెలంగాణకు ఇబ్బంది రాకూడదు అందుకే ఈ ప్రెస్ మీట్ పెట్టాను అని చెప్పారు. ప్రధాన కార్యదర్శి శ్రీను దేవర మాట్లాడుతూ, మాది 33 ఏళ్ల చరిత్ర ఉన్న అసోసియేషన్ దీనికి కొన్ని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్, బైలాన్ ఉన్నాయి. సంస్థ సభ్యులు ఎవరైన తప్పు చేస్తే ఏంచేయాలనేది బైలాన్ పుస్తకంలో ఉంది. మా సభ్యుడు జీ.సతీష్ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా బయటకువెళ్లి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఇంతకుముందు ఈవిధంగా జరిగిందిలేదు. అలీషా మాస్టర్ మాట్లాడుతూ, జనరల్ బాడీ విషయాలను నోటీసు బోర్డులో పెట్టిన తర్వాత ఎవరైనా బయటకు చెప్పాలి. కానీ అతడికి లీక్ చేశాడు. అతని స్టేటస్ జానీకి చూపించాను. ఆయన కమిటీ సభ్యులకు ఫోన్ చేసి తీయమని చెప్పమన్నారు. అప్పుడు అతడు జానీ ఫోన్ చేసి బూతులు తిట్టారు. నా భర్తను తిట్టారని కాదు. ఒక కొరియోగ్రాఫర్, యూనియన్ అధ్యక్షుడిగా తిట్టడం కరెక్ట్ కాదు. సోమరాజు మాట్లాడుతూ, చెన్నై నుంచి మద్రాస్ వచ్చినప్పుడు మేం తక్కువమందితో ఈ అసోయేషన్ స్థాపించాం. ఇందులో సభ్యులు కొందరు ఇండియా స్థాయికి వెళ్లారు. మా సంఘంలో క్రమశిక్షణ ఉందన్నారు.



# ఆగస్టు 15న '35-చిన్న కథ కాదు'

60 ఇయర్స్ సక్సెస్‌ఫుల్ లెగసీ గల సురేష్ ప్రొడక్షన్స్, 2 ఇయర్స్ లాంగ్ గ్యాప్ తర్వాత వారి కొత్త చిత్రం క్లీన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన న్యూఏజ్ ఫ్యామిలీ డ్రామాతో వస్తోంది. సురేష్ ప్రొడక్షన్స్‌తో పాటు ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో రూపొందిన ఈ మూవీనీ నివేదితా థామస్, ప్రియదర్శిని, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమని రైటర్, డైరెక్టర్. ఈ మూవీకి '35-చిన్న కథ కాదు' అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు. ప్లజెంట్‌గా డిజైన్ చేసిన పోస్టర్ ద్వారా మేకర్స్ టైటిల్‌ని రివిల్ చేశారు. గుడి మెట్లపై కూర్చున్న ఫ్యామిలీని ప్రజెంట్ చేస్తూ క్యారికేచర్‌గా దీన్ని రూపొందించారు. థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా ఆగస్ట్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. స్కూల్ ఎపిసోడ్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా క్లీన్ ఎంటర్‌టైన్‌మెంట్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ సినిమా సిద్ధమైంది. బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టడం ఖాయమని మేకర్స్ కాన్ఫిరెంట్‌గా ఉన్నారు. పెళ్లిచూపులు, సమ్మోహనం, అంటే సుందరానికీ తదితర చిత్రాలకు అద్భుతమైన సంగీతం అందించిన వివేక్ సాగర్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందించారు. ఆకాశం నీ హద్దురా, అంటే సుందరానికి, సర్ఫిరా, కుమేర తదితర చిత్రాలకు గ్రేట్ విజువల్స్‌తో మంచి పేరు తెచ్చుకున్న నికేత్ బొమ్మి ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. విజువల్ అప్పీల్‌ని యాడ్ చేస్తూ ప్రొడక్షన్ డిజైన్‌లను లతా నాయుడు నిర్వహిస్తున్నారు. టి.సి ప్రసన్న కుమార్ ఎడిటర్. '35-చిన్న కథ కాదు' మూవీ తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల కానుంది.



నటీనటులు: నివేదా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్. రచన, దర్శకత్వం: నంద కిషోర్ ఈ మాని, నిర్మాతలు: రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి, బ్యానర్: సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్, సంగీతం: వివేక్ సాగర్, డీవోపీ: నికేత్ బొమ్మి, ఎడిటర్: టిసి ప్రసన్న, డైలాగ్స్: నంద కిషోర్ ఈ మాని, ప్రశాంత్ విఘ్నేష్ అమరావతి, ప్రొడక్షన్ డిజైనర్, లతా నాయుడు, పబ్లిసిటీ డిజైనర్: శక్తి గ్రాఫిసన్ట, అనీష్ పెంటి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎన్ సౌమిత్రి, క్రియేటివ్ ప్రొడ్యూసర్: శివాని దోభాల్.

# ఫన్ ఎంటర్‌టైనర్ 'ఆయ్' గ్రాండ్ రిలీజ్

ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను అందించిన ప్రతిష్టాత్మక సంస్థ జిఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న చిత్రం 'ఆయ్'. ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. అంజి కె. మణిపుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. టాలెంటెడ్ యంగ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడి ఈ ఫన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. డిఫరెంట్ ప్రమోషనల్ కంటెంట్‌తో ఈ సినిమా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'ఆయ్' సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన పాటలు సూపర్బ్ రెస్పాన్స్‌ను రాబట్టుకున్నాయి. సోషల్ మీడియా రీల్స్, షార్ట్స్ రూపంలో తెగ వైరల్ అయ్యాయి. దీంతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పాడ్డాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ ఫన్ ఎంటర్ టైనర్ ఆయ్ సినిమాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్ట్ 15 విడుదల చేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ గ్రాండ్ రిలీజ్ కానుంది. ఫన్ ఎంటర్‌టైనర్ 'ఆయ్'ను విడుదల చేయడానికి ఇండిపెండెన్స్ డే ఫర్‌ఫెక్ట్ డేట్. ఎందుకంటే ఆగస్ట్ 15న గురువారం, తర్వాత రోజు నుంచి వీకెండ్ ప్రారంభం అవుతుంది. ఇక సోమవారం రోజున రక్షా బంధన్ కావున ఆ రోజు కూడా కలిసొస్తుంది. ఆయ్ సినిమా నుంచి ఇప్పటికే క్యారెక్టర్ టీజర్, పాటలను మేకర్స్ విడుదల చేశారు. రెగ్యులర్‌గా మూవీ అప్‌డేట్స్‌ను ఇస్తున్నారు. గోదావరి బ్యాక్‌డ్రాప్‌తో ఆయ్ సినిమా రూపొందింది. ఈ ఫన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో నార్నే నితిన్ ప్రేక్షలను ఆకట్టుకుంటారు. మంచి కంటెంట్ ఉన్న సినిమాను ప్రేక్షకులకు అందించడానికి మంచి టీమ్ కూడా చేతులు కలిపింది. ఏస్ ప్రొడ్యూసర్ అల్లూ అరవింద్ సమర్పణలో రూపొందుతోన్న ఈ సినిమాకు కిరణ్‌కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్‌గా, సమీర్ కళ్యాణి సినిమాటోగ్రాఫర్‌గా రామ్ మిర్యాల సంగీత దర్శకుడిగా వర్క్ చేశారు. జిఎ2 పిక్చర్స్: ఎస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, డైనమిక్ యంగ్ ప్రొడ్యూసర్ బన్నీవాస్ కలయికలో జిఎ2 పిక్చర్స్ కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలను అందిస్తూ వస్తున్నారు. భలే భలే మగాడివోయ్, గీతా గోవిందం, టాక్సీవాలా, ప్రతిరోజూ పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ వంటి హిట్ చిత్రాలు ఈ బ్యానర్‌లో రూపొందాయి.



నటీనటులు: నార్నేనితిన్, నయన్ సారిక తదితరులు. సాంకేతిక వర్గం: బ్యానర్ - జిఎ2 పిక్చర్స్, సమర్పణ - అల్లు అరవింద్, నిర్మాతలు - బన్నీవాస్, విద్యా కొప్పినీడి, డైరెక్టర్ - అంజి కె.మణిపుత్ర, సహ నిర్మాతలు - భాను ప్రతాప్, రియాజ్ చౌదరి, సినిమాటోగ్రఫీ - సమీర్ కళ్యాణి, సంగీతం - రామ్ మిర్యాల, ఎడిటర్ - కోదాడి పవన్ కళ్యాణ్, ఆర్ట్ డైరెక్టర్ - కిరణ్ కుమార్ మన్నె, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - అజయ్ గద్దె, కాస్ట్యూమ్స్ - సుష్మిత, శిల్ప, కో డైరెక్టర్ - రామ నరేష్ నున్న, పి.ఆర్.ఒ - వంశీ కాకా, మార్కెటింగ్ -విష్ణు తేజ్ పుట్ట, పోస్టర్స్ - అనిల్, భాను తదితరులు.



ప్రజావాణిలో దరఖాస్తుదారుల సమస్యలు వింటున్న ప్రజావాణి నోడల్ అధికారి దివ్యాదేవరాజన్

# ప్రజావాణికి తరలివచ్చిన ప్రజలు

**హైదరాబాద్ (బేగంపేట) జూన్ 25, ప్రభాతవార్త** :మహాత్మాజ్యోతి బాపూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మంగళవారం పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు తరలివచ్చారు. వివిధ సమస్యలపై సంబంధిత శాఖల అధికారులకు వారు దరఖాస్తులు అందజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్యాదేవరాజన్‌కు సమస్యలు విన్నవించుకున్నారు. మంగళవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 687 దరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూ సమస్యలకు సంబంధించి 225, ఆహారం, పౌరసరఫరాల శాఖలకు సంబంధించి 82,హౌసింగ్‌కు సంబంధించి 59, హోంశాఖకు సంబంధించి 47,పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 40, ఇతర శాఖలకు సంబంధించి 234 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్యాదేవరాజన్ అధికారులు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు స్వీకరించడంతోపాటు వారి సమస్యలను అడిగి తెల్సుకున్నారు.

# మాదకద్రవ్యాలపై అందరు పోరాటం చేయాలి

## ఉపముఖ్యమంత్రి భట్టి పిలుపు

## జలవిహార్‌లో విద్యార్థులతో డ్రగ్స్ నిర్మూలన ర్యాలీ ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్నివర్గాల వారు పోరాటం చేయాలని, ఈ విషయంలో ప్రభుత్వం చేబడుతున్న చర్య లకు మద్దతు ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కోరారు. మాదకద్రవ్యాల వాడకం అనేది విష ప్రయోగం లాంటిదని, దీనికి దూరంగా వుండాలని యువతకు ఆయన పిలుపునిచ్చారు. నగరంలోని జలవిహార్‌లో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం నాడు తెలంగాణ యాంటి నార్కోటిక్స్ బ్యూరో (టి.నాబ్) ఆధ్వర్యంలో జరిగిన డ్రగ్స్ నిర్మూలన ర్యాలీని బట్టి విక్రమార్క ప్రారంభించారు. పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో బట్టి విక్రమార్క మాట్లాడుతూ మాదకద్రవ్యాల విషయంలో తమ ప్ర భుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఈ విషయంలో ఎంతటి వారున్నా ఉపేక్షించడం లేదని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాలకు యువత దూరంగా వుండా లని, డ్రగ్స్ రహిత తెలంగాణ సమాజం కోసం అందరు కృషి చేయాలని ఆయన కోరారు. డ్రగ్స్ నిర్మూలనకు టి.నాబ్ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. డ్రగ్స్ స్మ గ్లర్లను పెద్ద సంఖ్యలో అరెస్టు చేయడంతో పాటు విదేశాల్లో వున్న వారిని కూడా వదలకుండా వెంటాడి పట్టుకుంటున్న పోలీసులను ఆయన అభినందించారు. పోలీసుల చేస్తున్న కృషికి అందరు తోడుగా వుండాలని, దీనిని బాధ్యతగా భావించాలని ఆయన కోరారు. తమ ప్రభుత్వం విద్యకు ఎంతగానో ప్రాధాన్యతను ఇస్తోందని, దీనిని అందరు సద్వినియోగం చేసు కోవాలని యువతకు ఆయన సూచించారు. యువత తాత్కాలిక వ్యసనాలతో పాటు డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా వుండాలని, ఈ విషయంలో ప్రలోభ పెట్టే వారి గురించిన సమాచారాన్ని పోలీసులకు అందించాలని భట్టి కోరారు. టి.నాబ్ డైరెక్టర్ సందీప్‌శాండిల్యా మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనకు ఏర్పాటైన తమ విభాగం ఇప్పటివరకు 30వేల మంది యువతను మాదకద్ర వ్యాల నివారణకు చేబట్టిన కార్యక్రమంలో సైనికులుగా వుండడం సంతోషకరమని అన్నారు. డ్రగ్స్ నిర్మూలన కేవలం టి.నాబ్ లేదా పోలీసుల వల్లే జరగదని, ప్రజలు కూడా ఈ విషయంలో కలిసి రావాలని, యువత ముందుండాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా రూపొందిన రామచక్కని కొడుగా అనే పాటను భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ పాట అందరిని అలరించింది. ఈ కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారితో పాటు డిజిపి రవి గుప్తా, సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, రైల్వేస్ అదనపు డిజి మహేష్ భగవత్, నగర అదనపు పోలీసు కమిషనర్ (శాంతిభద్రతలు) విక్రం సింగ్ మాన్, శాంతిభద్రతల అదనపు డిజి సంజయ్‌కుమార్‌జైన్, డ్రగ్స్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్ కమలాసన్ రెడ్డి, రాచకొండ కొత్వాల్ తరుణ్ జోషి, అంతర్జాతీయ షూటర్ ఇషా సింగ్, గాయని అంజనాసౌమ్యా తదితరులు పాల్గొన్నారు.



డ్రగ్స్ నిర్మూలన ర్యాలీ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. చిత్రంలో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతికుమారితోపాటు డిజిపి రవిగుప్తా, టి.నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

# విస్తరణలో బిసిలకు ఐదు మంత్రి పదవులు, నామినేటేడ్‌లలో 50 శాతం కోటా కేటాయించాలి

## ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 25, ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో బిసిలకు 5 మంత్రి పదవులు ఇవ్వాలని, నామినేటెడ్ పదవులలో 50శాతం బిసిలకు కేటాయించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గతంలో జరిగిన మంత్రివర్గ విస్తరణలో బిసిలకు కేవలం రెండు మంత్రి పదవులు ఇచ్చి చేతులు దులుపుకుందని, ఈసారైనా అవకాశం కల్పిస్తే న్యాయం జరుగుతుందని చెప్పారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ బిసిలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని దేశవ్యాప్తంగా బహిరంగ సభలలో ప్రచారం చేసుంటే రాష్ట్రంలో మాత్రం బిసిలకు అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్పొరేషన్, ప్రభుత్వరంగ సంస్థల్లో, ఇతర సంస్థల చైర్మన్‌లు, డైరెక్టర్ల పోస్టులలో బిసిలకు 50 శాతం కోటా ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం బిసిలు ఎంతో కష్టపడ్డారని, కాంగ్రెస్ పార్టీలో బలమైన నాయకులు ఉన్నారని వారికి అవకాశం కల్పి ంచాలని ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాని డిమాండ్ చేశారు.

# మంత్రి శ్రీధర్‌బాబుపై ఆరోపణలు చేసేస్థాయి మధుకర్‌కు లేదు: కమల్ యోగేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** పెద్దపల్లి జడ్పీచైర్మన్ పుట్టమధు మంత్రిశ్రీధర్ బాబుపై అడ్డగోలు ఆరోపణలు చేసే స్థాయిలేదని ఇకపై నోరు అదుపులో పెట్టుకోవాలని టిపిసిసి అధికార ప్రతినిధి కమల్, యోగేశ్వర్‌రెడ్డిలు సంయుక్తంగా హెచ్చరించారు. గాంధీభవన్‌లో మంగళవారం కమల్ మాట్లాడుతూ పుట్ట మధుకర్ ఒక ఇసుక మాఫియా లీడర్ ఆయన అక్రమాలకు పాల్పడుతున్నారని వాటిపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ చేస్తుందని అన్నారు. శ్రీధర్‌బాబు నిజాయతీ రాజకీయాలు చేస్తాడని ఇకపై ఆయన పై ఆరోపణలు చేస్తే చూస్తూ వూర్కొమని అన్నారు. యోగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పుట్టమధుకర్ ఎమ్మెల్యేగా, జడ్పీచైర్మన్‌గా ఎన్నో అరాచకాలు చేశారని ఆయన హత్యారాజకీయాలు ఏఏ నేరాలు చేశారో రాష్ట్ర ప్రజలకు తెలుసని ఆయన అన్నారు. మచ్చలేని నాయకుడు శ్రీధర్ బాబు పై ఆరోపణలు చేయడంతగదని ఇప్పటికైనా ఆరోపణలు వెనక్కితీసుకోవాలని హితవు చెప్పారు. రాజకీయ ఉనికి కోసం ఆరోపణుల చేయకని యోగేశ్వర్ హెచ్చరించారు. శ్రీధర్‌బాబుపై చేసిన ఆరోపణలు ఎవరూ నమ్మరని ఆయన అన్నారు.

# ధనిక వర్గాల కొమ్ముకాస్తూ రైతులను విస్మరిస్తోన్న మోడీ ప్రభుత్వం: వడ్డే



సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి ఏపి మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వర్‌రావు, చిత్రంలో టి.సాగర్, రవి తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 25, ప్రభాతవార్త:** కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ధనిక వర్గాలకు, కార్పొరేట్‌శక్తులకు మాత్రమే పనిచేస్తున్నదని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వర్ రావు ఆరోపించారు. కేంద్రం మద్దతు ధరల గ్యారంటీ చట్టం తీసుకు రావాలని, రుణ మాఫీకి మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభు త్వాలు లేఖలు రాయాలని కోరారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మంగళ వారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు. ఈ యేడాది కేంద్రం ప్రక టిం చిన ఖరీఫ్ కనీస మద్దతు ధరలపై రైతు నాయకులు స్పం దిస్తూ మోడీ ప్రభుత్వ ఖరీఫ్ ఎంఎస్‌పి ప్రకటనతో రైతులు నిరాశ చెందాం న్నారు. సమావేశంలో పాల్గొన్న సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు సాగ ర్, కన్నెగంటి రవి, జక్కుల వెంకటయ్య, మురళీ ధర్‌రెడ్డి, విస్సా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పైడిమాండ్లపైన జూలై 10న ఢిల్లీలో జరిగే రైతు సంఘాల సమావేశంలో మాట్లాడతామని చెప్పారు.

# కొంపల్లి శ్రీచైతన్య టెక్నో రెసిడెన్షియల్ విద్యార్థి అనుమానాస్పదస్థితిలో మృతి



మల్లికార్జున్ (ఫైల్)

**హైదరాబాద్ (పేట్ బషీరాబాద్), జూన్ 25, ప్రభాత వార్త:** అనుమానాస్పదస్థితిలో ఏడో తరగతి చదువుతున్న ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం జరిగింది. బాధితులు, తోటి విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా అల్లాదుర్గ మండలం చిలువర గ్రామానికి చెందిన వడ్డే బీరప్ప మాధవి దంపతుల పెద్ద కుమారుడు మల్లికార్జున్ (12) కొంపల్లిలోని శ్రీ చైతన్య టెక్నో రెసిడెన్షియల్ పాఠశాలలో గత ఏడాది ఆరవ తరగతిలో చేరాడు. ఏడవ తరగతి అందులోనే ఉంటూ చదువుకుంటున్నాడు. కాగా ఊరి నుండి సోమవారం సాయంత్రం రెసిడెన్షియల్‌కు చేరుకున్నాడు. తనతో పాటు మరో ఐదుగురు విద్యార్థులు పాఠశాలలో కొత్తగా అడ్మిషన్ తీసుకున్నారు. క్యాంపస్ 4లో రూమ్ నెంబర్ 4లో తోటి విద్యార్థులతో భోజనం చేసుకొని పడుకున్నాడని గ్రహించారు. ఉదయం ఐదు గంటలకు వార్డెన్ వచ్చి పిల్లలను లేపగా ఎవరి పనులు వారు చేసుకుంటుండగా కేవలం మల్లికార్జున్ పడుకునే ఉన్నాడు. వార్డెన్ గమనించి లేసే ప్రయత్నం చేయగా లేవకపోవడంతో యాజమాన్యానికి సమాచారం ఇచ్చి హుటాహుటీన సుచిత్రలోని రష్ ఆసుపత్రికి తరలించారు. కాగా అక్కడి వైద్యులు పరీక్షలు చేయగా అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు.

# ఉపాధ్యాయ ఖాళీలను ఈసారి డిఎస్సీలోనే భర్తీ చేయాలి

## పరీక్షలు నెల రోజులపాటు వాయిదా వేయాలి

## రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపట్టిన డిఎస్సీ నిరుద్యోగ అభ్యర్థులు

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగిన ఉపాధ్యాయుల పదోన్నతుల మూలంగా ఏర్పడిన ఖాళీలను కూడా ప్రస్తుతం నిర్వహిస్తున్న డీఎస్సీ-2024 ద్వారానే భర్తీ చేయాలని నిరుద్యోగ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. పదోన్నతుల ద్వారా ఏర్పడిన ఖాళీలను కలిపి మెగా డీఎస్సీని ప్రకటించాలని డీఎస్సీ అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. జులై 17 నుంచి నిర్వహించాలని భావిస్తున్న డీఎస్సీ పరీక్షలను నెల రోజులు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ ద్వారా 25వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని ఎన్నికల ముందు నిరుద్యోగులకు హామీ ఇచ్చి.. గత ప్రభుత్వం జారీ చేసిన 5089 టీచర్ పోస్టులకు మరో 6వేలు మాత్రమే పోస్టులు కలిపి 11,062 పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేశారని నిరుద్యోగులు గుర్తుచేశారు.

కానీ ఇప్పుడు టీచర్ల బదలీలు, పదోన్నతుల ప్రక్రియ ముగింపు దశలో ఉంది కాబట్టి .. కొత్తగా ఏర్పడిన 15వేల టీచర్ పోస్టులు ప్రస్తుత డీఎస్సీలోనే జత చేసి 20 వేల నుంచి 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని.. ఎన్నికలకి ముందు ఇచ్చిన హామీ నెరవేర్చాలని అలాగే డీఎస్సీ పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో రద్దు చేసి ఆఫ్‌లైన్‌లోనే ఆగస్టులో పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్సీ అభ్యర్థులు అన్ని జిల్లాల్లోనూ ఆందోళనలు చేస్తున్నారు. లైబ్రరీలు, స్టడీ హాల్స్ వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రమోషన్ల ద్వారా ఏర్పడిన ఖాళీలను ఈ డీఎస్సీలోనే కలిపి పరీక్షలను నిర్వహించాలని లేకపోతే రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని అభ్యర్థులు హెచ్చరించారు.

# గ్రీన్ ట్రిబ్యునల్ వివాదాలకు సత్వర పరిష్కారం చూపండి

## రోడ్ల విస్తరణతో ప్రమాదాల నివారణ, ప్రాణనష్టానికి అడ్డుకట్ట

## ఎన్‌హెచ్‌ఎఐ చైర్మన్‌తో ఆర్‌అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి సమావేశం

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వివాదాలకు సత్వర పరిష్కారం చూపాలని రాష్ట్రంలో రహదారుల నిర్మాణాన్ని వేగిరతరం చేయాలని ఆర్‌అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం ఢిల్లీలోని నేషనల్‌హైవే అథారిటి ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్‌తో మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి సమావేశమైనారు .రాష్ట్రంలోని పెండింగ్‌లో ఉన్న జాతీయ రహదారులకు వెంటనే అనుమతి ఇవ్వాలని కోరారు. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణ నత్తనడక నడుస్తుండటంతో ప్రమాదాలు సంభవించి అనేకమంది చనిపోతున్నారని ఆయన వివరించారు. కొత్త జాతీయ రహదారుల ప్రతిపాదనలు కూడా ఆయన చేశారు. హైదరాబాద్ -మన్నెగూడ ఎన్‌హెచ్163, హైదరాబాద్ విజయ వాడ ఎన్‌హెచ్ 65 విస్తరణ కోసం జిఎం ఆర్‌సంస్థ వివాదం పరిష్కారం కోసం చూడకుండా చేయా లని కోరారు. ఎన్‌హెచ్ 765 హైదరాబాద్ కల్వకుర్తి నాలుగు లైన్లరోడ్డుగా విస్తరించాలని ఆయన కోరారు. సంతోష్‌కుమార్‌కు రహదారలకు సంబం ధించిన అనే అంశాలు వివరించారు. అదే విధంగా రీజినల్ రింగ్‌రోడ్ కుప్రధాన రహదారులు రేడియల్ రహదారులుగా విస్తరించాలని దానికి ప్రతిపాదనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జాతీయరహదారులలో బ్లాక్‌స్పాట్స్ ఉన్న చోట్ల ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు కారణాలు వాటి పరిష్కరాలను కూడా కొమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. హైదరాబాద్ కల్వకుర్తి డిపిఆర్ తయారీ వేగిరతరం చేయాలని కోరారు.



# కంటోన్మెంట్ల పరిధిలోని సివిల్ ప్రాంతాలను మున్సిపాలిటీల్లో విలీన ప్రక్రియ వేగవంతం చేయండి

## కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి ఎ.గిరిధర్

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** కంటోన్మెంట్‌ల పరిధిలో ఉన్న సివిల్ ప్రాంతాలను మున్సిపాలిటీలలో విలీనం చేసే విధి విధానాలపై కేంద్ర రక్షణ కార్యదర్శి ఎ.గిరిధర్ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పాల్గొన్నారు. బ్రిటీష్ పాల నుంచి నేటి వరకు భారతదేశంలో కొనసాగుతున్న కంటోన్మెంట్ బోర్డులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నందున కంటోన్మెంట్ ఏరియాలలోని సివిల్ ప్రాంతాలను మున్సిపాలిటీలలో విలీనం చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ అధికారులను గిరిధర్ కోరారు. సికిందరాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని సివిల్ ఏరియాలను జిహెచ్ఎంసిలో విలీనం చేయాలనే కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమ్మతిని తెలిపిందని సిఎస్ శాంతికుమారి తెలిపారు. ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉందని తెలిపారు. సివిల్ ఏరియాల తొలగింపు విధివిధానాలను ఖరారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ తమ నివేదికను రాష్ట్ర ప్రభుత్వంతో ఇంకా పంచుకోలేదన్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని తెలిపారు. ఈ విడియో కాన్ఫరెన్సులో పురపాలక శాఖ కార్యదర్శి దానికిషోర్‌తో పాటు మున్సిపల్ కంటోన్మెంట్ అధికారులను పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి దృష్టి ఫిరాయింపుల మీద కాదు..

## పంతుళ్ల సమస్యలు తీర్చడంపై పెట్టాలి

## బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి పార్టీ ఫిరాయింపుల మీద కాకుండా బడి పంతుళ్ల సమస్యల మీద దృష్టిసారించాలని బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 1975 జూన్ 25న నాటి ప్రధాని ఇందిరాగాంధీ భారత దేశ పౌరుల హక్కులను కాలరాసేలా ఎమర్జెన్సీ విధించిన రోజు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే నేటి కాంగ్రెస్ ప్రబుత్వం ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగుల హక్కులను కాలరాస్తోందన్నారు. ఇందిరాగాంధీ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు లెక్కలేనట్లుగా భావిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, 13 హామీలు మొత్తం 400 హామీల పేరుతో అధికారంలోకి వచ్చి, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దగా చేసి జనం నెత్తిన గాడిదగుడ్డు మోపిందన్నారు. ఆరు నెలలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి కార్యాలయం చుట్టూ తిరుగుతున్న సిఎం కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వఉద్యోగుల సమస్యలు చెప్పుకునేందుకు కనీసం విద్యాశాఖ మంత్రి కూడా లేని దుస్థితి ఏర్పడిందన్నారు. విద్యాశాఖను గుప్పిట్లో పెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టించుకోని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం ఎస్జీటిలుగా నియమింపబడిన వారికి ప్రమోషన్లు ఇవ్వకుండా వేధిస్తోందన్నారు. రాష్ట్రంలో ఉన్న 6500 మంది ఎస్‌జిటి కేటగిరి ఉపా ధ్యాయులకు ప్రమోషన్స్‌లో సమన్యాయం చే యాలన్నారు. రాష్ట్రంలో ఎస్జీటి ఉపాధ్యాయు లకు పదోన్నతులు కల్పించి న్యాయంచేయాలని, వారి హక్కులు కాపాడాలన్నారు.

# సామాజిక రిజర్వేషన్లపై స్పష్టమైన విధాన ప్రకటన చేయాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్ (ముషీరాబాద్), జూన్ 25, ప్రభాత వార్త:** పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో సామాజిక రిజర్వేషన్లపై ప్రధాని మోడీ స్పష్టమైన విధాన ప్రకటన చేయా లని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మాజీ ప్రధాని వి.పి. సింగ్ 93వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో మండల్ కమిషన్ సిఫార్సులను మొట్టమొదటి సారిగా అమలుచేసి, ఓబీసీలకు ఉద్యోగరంగంలో 27శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత వీ.పీ.సింగ్‌దేనని గుర్తుచేశారు. వీపీ సింగ్ ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తే, ఓబీసీ అని చెప్పుకుంటున్న మోడీ మాత్రం రాజ్యాంగానికి వ్యతిరేకంగా అగ్రవర్ణాలకు 10శాతం రిజర్వేషన్లు పెట్టి బీసీల నోట్లో మట్టి కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేపట్టి, జనాభా దామాషా ప్రకారం బీసీలకు 50శాతం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. బీసీలకు తక్షణమే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించక పోతే దేశవ్యాప్తంగా గల్లి నుండి ఢిల్లీ వరకు మరో మహా మండల్ ఉద్యమాన్ని పెద్ద ఎత్తున చేపడతామని హెచ్చరించారు.



మాజీ ప్రధాని విపి సింగ్‌కు నివాళులర్పిస్తున్న బిసి నేతలు

# పాఠశాల విద్య కమిషనర్‌గా శ్రీదేవసేన మరికొంతకాలం కొనసాగింపు

## ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థన మేరకు బదలీ నిలుపుదల

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం బదలీ అయిన పాఠశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన మరికొంత కాలంపాటు పాఠశాల విద్య కమిషనర్‌గా బాధ్యతలు కొనసాగించనున్నారు. ఈ నెల 8 నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతుల ప్రక్రియ ప్రారంభమైంది.

ఈ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 30 వరకు ఈ ప్రక్రియ ముగియనుంది. ఇప్పటికే మల్టీజోన్-1లో పదోన్నతుల ప్రక్రియ ముగియగా.. బదలీల ప్రక్రియ కొనసాగుతోంది. మల్టీజోన్-2లో పదోన్నతుల ప్రక్రియ కొనసాగుతోంది. ఒకటి, రెండు రోజుల్లో పదోన్నతుల క్రియ ముగియనుంది. ఈ నెలాఖరు వరకు బదలీల ప్రక్రియ కూడా ముగియనుంది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ సంఘాలు .. బదలీలు, పదోన్నతుల ప్రక్రియ కొనసాగుతోందని.. ఈ సమయంలో పాఠశాల విద్య కమిషనర్‌ను బదలీపై వెళితే ఇబ్బంది కలుగుతుందని ఉపాధ్యాయ సంఘాలు ముఖ్యమంత్రి కార్యాలయంలో విజ్ఞప్తి చేశాయి. ఈ నేపథ్యంలో సోమవారం పాఠశాల విద్య కమిషనర్ నుంచి బదలీ అయిన శ్రీదేవసేన కళాశాల, సాంకేతిక విద్య కమిషనర్‌గా బదలీ అయినప్పటికీ.. పాఠశాల విద్య కమిషనర్‌గా మరికొంత కాలం కొనసాగే అవకాశం ఉంది. రాష్ట్రంలో 44 మంది ఐఏఎస్‌లను బదలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం జీవో ఆర్‌టీ నంబర్ 876ను జారీ చేశారు. పాఠశాల విద్య కమిషనర్‌గా కొనసాగుతున్న 2008 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన శ్రీదేవసేనను కళాశాల, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్‌గా బదలీ చేసిన విషయం తెలిసిందే. పాఠశాల విద్య డైరక్టర్‌గా ఇప్పటి వరకు గిరిజన సంక్షేమ శాఖ డైరక్టర్‌గా కొనసాగుతున్న ఈవీ నరసింహారెడ్డిని బదలీ చేశారు. 2017 బ్యాచ్‌కి చెందిన ఐఏఎస్ అధికారి అయిన ఈవీ నరసింహారెడ్డి సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైక్టర్‌గా, టీజీఈడబ్ల్యూఐడీసీ ఎండీ బాధ్యతలను కొనసాగిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్న విషయం తెలిసిందే.

# బంగ్లాదేశ్‌పై థ్రిల్లింగ్ విక్టరీ





ఉత్కంఠ పోరులో సెమీస్‌లో అఫ్ఘానిస్థాన్

## టి 20 నుండి బంగ్లాతో పాటు, ఆస్ట్రేలియా ఔట్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్‌కౌన్సిల్ (ఐసీసీ)టీ 20వరల్డ్ కప్-2024లో ఆఫ్ఘనిస్థాన్ సంచలనం సృష్టించింది. ఈ టోర్నీలో ఇప్పటి వరకూ న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలకు షాకిచ్చిన ఆఫ్గన్లు తాజాగా బంగ్లాదేశ్‌ను ఖంగుతినిపించారు. కింగ్స్‌టౌన్‌లో మంగళవారం జరిగిన ఈ సూపర్-8 మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై ఆఫ్ఘనిస్థాన్ అపూర్వ విజయం సాధించింది. చివరి బంతి వరకూ హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్ వర్షం కారణంగా డక్‌వర్త్ లూయిస్‌పద్ధతిలో 8 పరుగుల తేడాతో బంగ్లాపై థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. టాస్ గెలిసి తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ నిర్ణత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసింది. ఆఫ్గన్ బ్యాటర్లలో గుర్బాజ్ అత్యధికంగా 43 పరుగులు చేసి ఒక్కడే రాణించాడు. ఇబ్రహీం జరదాన్ 29 బంతుల్లో 18 పరుగులు, అజ్మతుల్లా 12 బంతుల్లో 10 పరుగులు, గుల్బదిన్ 3 బంతుల్లో 4 పరుగులు, నబీ 5 బంతుల్లో 1 పరుగుతో తక్కువ స్కోర్లకే పెవిలియన్‌కు చేరారు. ఆఖర్లో రషీద్ ఖాన్ 3 సిక్సర్లు కొట్టడంతో 10 బంతుల్లో 19 పరుగులు చేయడంతో ఆఫ్ఘనిస్థాన్ ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది. బంగ్లా బౌలర్లలో రషీద్ హోసెన్ (4-0-26-3), తస్కిన్ అహ్మద్ (4-1-12-1), ముస్తాఫిజుర్ (4-0-17-1), షకీబ్ (4-0-19-0)తో అద్భుతంగా బౌలింగ్ చేశారు. అనంతరం స్వల్పంగా 116 లక్ష్య చేదనలో బరిలోకి దిగిన బంగ్లాదేశ్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. ఆరంభంలోనే వరుసగా వికెట్లను కోల్పోయింది. పేసర్లు ఫజల్ ఫారూఖీ, నవీన్ ఉల్ హక్ విజృంభించడం వల్ల 23 పరుగులకే 3 వికెట్లను కోల్పోయింది. ఈ దశలో సౌమ్య సర్కార్, లిటన్ దాస్ జట్టును కాస్త ఆదుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే స్వల్ప భాగస్వామ్యం నెలకొల్పిన తర్వాత సౌమ్య సర్కార్ పెవిలియన్ చేరాడు ఓ వైపు వికెట్లు పడుతున్నా మరోవైపు లిటన్ దాస్ 54 పరుగులతో క్రీజ్‌లో పాతుకు పోయి ఆడాడు. అర్ధ శతకం బాది చివరి వరకూ క్రీజులో ఉన్నా జట్టుకు విజయాన్ని అందించ లేకపోయాడు. దీంతో లక్ష్య ఛేదనలో 105 పరుగులకే పరిమితమైంది. దీంతో బంగ్లాదేశ్ సూపర్'8లో ఒక్క మ్యాచ్ గెలవకపోయినా, సెమీస్‌కు చేరే సువర్ణావకాశాన్ని చేజార్చుకుంది. ఆఫ్ఘనిస్థాన్ నిర్ధేశించిన 116 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి ఉంటే సెమీస్‌కు చేరి ఉండేది. అయితే ఇలా జరుగకపోగా చిత్తుగా ఓడి టోర్నీ నుండి నిష్క్రమించింది. కాగా ఈ అద్భుత విజయంతో తొలిసారి ఆఫ్గన్ నేరుగా గ్రూప్1 నుండి సెమీ ఫైనల్స్‌లో అడుగుపెట్టింది. అయితే ఆఫ్గన్ విజయంతో బంగ్లాదేశ్‌తో పాటు, ఆస్ట్రేలియా కూడా టీ 20 ప్రపంచకప్ నుండి వైదొలగి ఇంటిదారి పట్టింది.

**ఈ నెల 27న సెమీ ఫైనల్స్**

టీ 20 వరల్డ్ కప్ టోర్నీ భాగంగా ఈ నెల 27వ తేదీ ఉదయం జరగబోయే సెమీ ఫైనల్స్‌లో ఆఫ్గనిస్థాన్ దక్షిణాఫ్రికాతో తలపడనుంది. సెమీస్ వరకూ సంచలన విజయాలతో దూసుకొచ్చిన ఆఫ్గనిస్తాన్ జట్టు దక్షిణాఫ్రికాపై ఏం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఈ ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా లాంటి హాట్ ఫేవరెట్స్‌కు షాకిచ్చిన ఆఫ్గన్ జట్టును సఫారీలు అంత తేలిగ్గా తీసుకునే అవకాశం లేదు.

ఆట



## పారిస్ ఒలింపిక్స్‌కు అదితి, దీక్ష

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ యువ గోల్ఫర్లు అదితి అశోక్, దీక్షా దాగర్ అర్హత సాధించారు ప్రస్తుత ప్రపంచ ర్యాంకింగ్స్‌ను పరిగణలోకి తీసుకుంటూ విశ్వక్రీడలకు బెర్తులు ప్రకటించారు. ఇందులో అతిది, దీక్ష ఉండడ విశేషం. నిలకడగా రాణిస్తున అదితికి ఇది మోడో ఒలింపిక్స్ కాగా, దీక్షకు ఇది రెండోది. టోక్యోలో జరిగిన గత ఒలింపిక్స్‌లో అదితి నాలుగో స్థానంలో నిలిచి తృటిలో పతక అవకాశాన్ని చేజార్చుకుంది. మరోవైపు పురుషుల విభాగంలో భారత్ నుండి శుభాంకర్ శర్మ, గగన్‌జిత్ భుల్లార్ ఇప్పటికే పారిస్ ఒలింపిక్స్‌కు బెర్తులు దక్కించుకున్నారు.

## బ్రిక్స్ గేమ్స్‌లో భారత్‌కు 29 పతకాలు

**ఢిల్లీ:** రష్యా వేదికగా జరిగిన ప్రతిష్టాత్మక బ్రిక్స్ గేమ్స్‌లో భారత్ అథ్లెట్లు సత్తా చాటారు. 29 పతకాలతో భారత్ 8వ స్థానంలో నిలిచింది. ?ఇందులో 3 స్వర్ణాలు, 6 రజతాలు, 20 కాంస్య పతకాలు ఉన్నాయి. బాక్సింగ్‌లో అత్యధికంగా 10 పతకాలు దక్కాయి. 48 కేజీల మహిళల విభాగంలో మీనాక్షి, మహిళ 50 కేజీల విభాగంలో అనామిక దాస్ గెలుచుకున్నారు. రెండు స్వర్ణాలతో పాటు, మూడు రజతాలు, ఐదు కాంస్యాలు భారత్ ఖాతాలో చేరాయి. ఇక వుషులో సాండా 48 కేజీల కేటగిరీలో అపర్ణ స్వర్ణ పతకంతో మెరవగా, అదే క్రీడలో మరో మూడు రజత పతకాలు దక్కాయి. ఫెన్సింగ్‌లో మూడు, అథ్లెటిక్స్‌లో మూడు, టేబుల్ టెన్నిస్‌లో రెండు, టెన్నిస్‌లో రెండు, రోయింగ్‌లో ఒకటి బ్రాంజ్ మెడల్స్ గెలుచుకున్నారు.

## అంతర్జాతీయ క్రికెట్‌కు ఆసిస్ స్టార్ వార్నర్ గుడ్ బై



**ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్-2024లో భాగంగా భారత్‌తో ఆస్ట్రేలియా మ్యాచ్ ఓడిపోవడంతో వార్నర్ అంతర్జాతీయ కెరియర్ ముగిసింది. టీమిండియా చేతిలో ఓటమిని చవి చూసిన ఆస్ట్రేలియా జట్టు దీన్ని జీర్ణించుకోలేకపోతోంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇప్పటికే టెస్ట్, వన్డేలకు ఈ ఆసిస్ ఓపెనర్ గుడ్ బై చెప్పాడు. తాజాగా ఇంటర్నేషనల్ మ్యాచ్‌లకు కూడా ముగింపు పలికాడు. వరల్డ్ కప్‌లో భాగంగా ఈ నెల 24న ఆస్ట్రేలియా టీమిండియాతో మ్యాచ్ ఓడిపోయింది. దీంతో సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఇదే సమయంలో ఆస్ట్రేలియాకు మరో ఎదురు దెబ్బ తగిలింది. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై ఆఫ్గనిస్తాన్ విజయం సాధించడంతో ఆస్ట్రేలియా సూపర్-8లోనే ఇంటిదారి పట్టక తప్ప లేదు. దీంతో ఈ టీ20 ప్రపంచ కప్ టోర్నీలో ఆడే అవకాశం లేకుండా పోయింది. తన చివరి మ్యాచ్‌లో వార్నర్ 6 పరుగులే చేసి అర్షదీప్ సింగ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. వరల్డ్ కప్ టైటిల్‌తో ఆస్ట్రేలియాకు వీడ్కోలు చెబుదామనుకున్న వార్నర్‌కు నిరాశ తప్ప లేదు. మ్యాచ్ తర్వాత ఈ ఆసిస్ ఓపెనర్‌కు స్టాండింగ్ ఒవేషన్ కూడా లేదు. దీంతో బాధతోనే తన అంతర్జాతీయ క్రికెట్ నుండి వైదాల్సి వచ్చింది. కాగా ఈ ఏడాది జనవరి 6న టెస్ట్ ఫార్మాట్‌లకు వీడ్కోలు పలికిన వార్నర్ వన్డేలకు గుడ్ బై చెప్పాడు. అయితే తన సేవలు క్రికెట్ ఆస్ట్రేలియాకు కావాలనుకుంటే వచ్చే ఏడాది పాక్ వేదికగా జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడతానని అతను చెప్పినప్పటికీ దానిపై నమ్మకం లేదు. కాగా 2011లో ఆస్ట్రేలియా తరపున టెస్ట్ అరంగ్రేటం చేసిన వార్నర్ తన కెరీర్ మొత్తంలో 112 టెస్టులు ఆడాడు. 205 ఇన్నింగ్స్‌లో 8,786 పరుగులు చేశాడు. ఇందులో 3 డబుల్ సెంచరీలు, 26 సెంచరీలు, 36 అర్థ సెంచరీలు ఉన్నాయి. హైయస్ట్ స్కోర్ 335 కాగా, సగటు 44.60గా ఉంది. ఇక 161 వన్డేల్లో 6,934 పరుగులు చేయగా, ఇందులో 22 సెంచరీలు, 33 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే 110 టీ 20ల్లో ఓ సెంచరీతో 3,277 పరుగులు చేశాడు.

## టి 20 వరల్డ్ కప్ సెమీస్ బెర్తులు ఖరారు

27న సెమీ ఫైనల్స్




**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్, షెడ్యూల్ 9 టోర్నీ సూపర్-8, స్టేజీ 2 సంచలనాలతో విజయవంతంగా ముగిసింది. దీంతో సెమీస్ బెర్తులు ఖరారయ్యాయి. సెమీ ఫైనల్స్‌కు చేరే జట్లు ఏవనేది ఫైనల్ అయింది. గ్రూప్-1 నుండి భారత్, ఆఫ్గనిస్థాన్ జట్లు, గ్రూప్-2 నుండి దక్షిణాఫ్రికా ఇంగ్లండ్ జట్లు సెమీస్‌కు అర్హత సాధించాయి. స్టేజ్ 3లో భాగంగా ఈ నెల27నఉదయం సెమీఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ ఫస్ట్ సెమీఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాతో ఆఫ్గనిస్థాన్ తలపడనుంది. అదే రోజు రాత్రి జరిగే రెండో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా, ఇంగ్లండ్ మధ్య జరగనుంది. తొలి సెమీ ఫైనల్‌కు ట్రినిడాడ్‌లోని బ్రెయిన్ లారా స్టేడియం వేదిక కానుండగా, రెండో సెమీస్‌కు గయానాలోని ప్రావిడెన్స్ స్టేడియం వేదికగా జరుగుతుంది. ఈ టీ 20 వరల్డ్ కప్ టోర్నీ భాగంగా ఈ నెల 27వ తేదీ ఉదయం 6 గంటలకు జరగబోయే సెమీ ఫైనల్స్ పోరులో అనూహ్య పరిణామాలతో దూసుకొచ్చిన ఆఫ్గనిస్థాన్ దక్షిణాఫ్రికాను ఢీ కొట్టనుంది. సెమీస్ వరకూ సంచలన విజయాలను మూటగట్టిన ఆఫ్గనిస్తాన్ జట్టు దక్షిణాఫ్రికాపై ఏం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఈ ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా లాంటి హాట్ ఫేవరెట్స్‌కు షాకిచ్చిన ఆఫ్గన్ జట్టును సఫారీలు అంత తేలిగ్గా తీసుకునే అవకాశం లేదు.

## ఐటి సంస్థల డిజిటల్ వ్యయం రూ.2 లక్షల కోట్లు!

**న్యూఢిల్లీ, జూన్ 25:** క్లయింట్ల అవసరాలు, ఆప్టిమైజేషన్ ప్రాజెక్ట్‌ల ప్రాధాన్యత కారణంగా ఐటి కంపెనీలు డిజిటల్ వినియోగంపై చేస్తున్న ఖర్చు భారీగా పెరుగుతుంది. ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం, 2024లో ఐటి కంపెనీల డిజిటల్ వ్యం 13 శాతం పెరిగి రూ.2 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా. ఇది మునుపటి సంవత్సరంలో కేవలం 5శాతం వృద్ధితో 22.9 బిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రస్తుతం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కంపెనీలు డిజిటల్ వ్యయంలో ఊహించిన దాని కంటే ఎక్కువ వ్యయాన్ని చేస్తున్నాయి. క్లయింట్లకు వేగంగా సేవలు అందించడానికి, అలాగే ప్రాజెక్ట్ అవసరాలకు అనుగుణంగా డిజిటల్ రంగం డిమాండ్ పెరుగుతుంది. ముఖ్యంగా ఏఐను ఐటి రంగం ఎక్కువగా స్వీకరిస్తుందని బిజినెస్ హెడ్ ఐటి స్టాఫింగ్ కృష్ణ విజ్ అన్నారు. పర్యాటకం, ప్రయాణం, రిటైల్, ఇ-కామర్స్, ఆటోమేటివ్ వంటి రంగాల్లోని వ్యాపారాల సామర్థ్యాన్ని పెంచడానికి, ఆప్టిమైజ్ చేయడానికి డిజిటల్ టెక్నాలజీలలో ఏఐ, క్లౌడ్-ఆధారిత పరిష్కారాలపై ఎక్కువగా పెట్టుబడులు ఉంటున్నాయి. ఒకవైపు మేము ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాము. జాబ్ మార్కెట్లో మరిన్ని అవకాశాలను సృష్టిస్తున్నాము. దీనికి అనుగుణంగా సాంకేతిక జోక్యాన్ని కూడా తీసుకువస్తున్నారు. దీంతో అన్ని పనుల్లో ఆటోమేషన్ పెరిగిపోతుందని విజ్ చెప్పారు. ఐటి కంపెనీల చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు జనరేటివ్ ఏఐను మరింత వేగవంతం చేస్తున్నారని నివేదిక అభిప్రాయపడింది. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ వైపు మళ్లడం అనేది కేవలం కొత్త టెక్నాలజీలను అవలంబించడం మాత్రమేకాదు, నైపుణ్యం కలిగిన నిపుణుల కొరతను కూడా తీర్చాల్సిన అవసరం ఉందని, పరిశ్రమకు దాదాపు 6 లక్షల మంది నిపుణులు అవసరం కాగా, ప్రస్తుతం 4 లక్షల మంది ఉన్నారని, ఇది ఏఐ నిపుణులకు 51శాతం డిమాండ్-సప్లై గ్యాప్‌ని సూచిస్తుందని డబ్లిన్-ప్రధాన కార్యాలయ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అన్నారు.





## జీవితకాల గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, జూన్ 25:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సరికొత్త రికార్డును నెలకొల్పాయి. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐబ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో ఇంట్రాడేలో సెన్సెక్నస 78,164.71 పాయింట్ల వద్ద, నిఫ్టీ 23,754.15పాయింట్ల వద్ద ఆల్‌టైమ్ గరిష్టాలను నమోదు చేశాయి. చివరికి సెన్సెక్స్ 712.44 పాయింట్లు పెరిగి 78,053.52 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 183.45 పాయింట్లు పెరిగి 23,721.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.44గా ఉంది. యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టెక్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు లాభపడ్డాయి. పవర్ గిడ్ కార్పొరేషన్, ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్, మారుతి సుజుకి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు నష్టపోయాయి. గత ఆర్థికసంవత్సరం జనవరి-మార్చి త్రైమాసికంలో మన దేశ కరెంట్ ఖాతా మిగులు 5.7 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇది జిడిపిలో 0.6శాతానికి సమానమని ఆర్‌బిఐ తెలిపింది. దీన్ని పాజిటివ్ సంకేతంగా మార్కెట్‌భావించిందని కూడా వెల్లడైంది. ఫెడ్ వడ్డీ రేట్ల గురించి స్పష్టత వచ్చాక మన మార్కెట్లోకి ఎఫ్‌ఐఐల పెట్టుబడులు పెరిగేందుకు, రూపాయిపైఒత్తిడి తగ్గించేందుకు ఇది దోహదం చేస్తుందని తెలిపారు. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ చమురుధర 85.61 డాలర్ల వద్ద, బంగారం ఔన్స్ 2345 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.




## కోల్‌కతాలో బ్రిటానియా ఫ్యాక్టరీ క్లోజ్..

**కోల్‌కతా, జూన్ 25:** దేశంలోని అత్యంత పురాతన వ్యాపార సంస్థల్లో బ్రిటానియా ఇండస్ట్రీస్ కూడా ఒకటి. అయితే కంపెనీ తాజాగా తన ఫ్యాక్టరీని క్లోజ్ చేయాలని తీసుకున్న నిర్ణయం రాజకీయ పార్టీలమధ్య మాటల యుద్ధానికి దారితీసింది. బ్రిటానియా బిస్కెట్స్ దేశంలోని ప్రజలకు పరిచయం అవసరం లేని ఉత్పత్తులు. స్వాతంత్ర్యానికి ముందు నుంచి వ్యాపారం చేస్తున్న ఈ పెద్ద కంపెనీ తాజాగా తన కోల్‌కతా యూనిట్‌ను మూసివేయబోతున్నట్లు వెల్లడైంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులకు కంపెనీ కూడా సమాచారం అందించింది. అయితే ఈ వ్యవహారం పశ్చిమ బెంగాల్‌లో బిజెపి-టిఎంసిల మధ్య రాజకీయంగా మాటల యుద్ధానికి కారణమైంది. రాష్ట్రంలోని తారాటాలా ప్రాంతంలో బ్రిటానియా ఇండస్ట్రీస్‌కి పురాతన కర్మాగారం మూతపడడం చరిత్రలో పెద్ద శకానికి ముగింపుగా నిలవనుంది. ప్రస్తుతం వేల కోట్లు విలువైన బ్రిటానియా ఇండస్ట్రీస్ 1892లో కేవలం రూ.295 పెట్టుబడితో వ్యాపారాన్ని ప్రారంభించింది. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో కంపెనీ వ్యాపారం వేగంగా వృద్ధిని సాధించింది. అయితే తర్వాత దీనిని బ్రిటీషన వ్యాపారవేత్తల నుంచి వాడియా కుటుంబం కొనుగోలు చేసింది. వీరు బ్రిటానియా బిస్కెట్లను మరింత ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో 1910లో ఎలక్ట్రిక్ మిషన్ సహాయంతో బిస్కెట్లను తయారు చేయడం ప్రారంభించారు. ఆ తర్వాత 1921లో ఉత్పత్తిని పెంచడానికి కంపెనీ ఇండస్ట్రియల్ గ్యాస్ ఓవెన్‌లను దిగుమతి చేసుకోవడం ప్రారంభించింది. వ్యాపారం దినదినాభివృద్ధి చెందడంతో 1924లో కంపెనీ ముంబైలో కొత్త ఫ్యాక్టరీని నెలకొల్పింది. ప్రస్తుతం దేశంలో 13 తయారీ ఫ్యాక్టరీలను కలిగి ఉన్న కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా 60కిపైగా దేశాల్లో ఉత్పత్తులను విక్రయిస్తూ వార్షికంగా రూ.9వేల కోట్ల ఆదాయాన్ని సంపాదిస్తోంది. కోల్‌కతా నుంచి ప్రారం భమైన ఈ సంస్థ తారాటాలలో ఉన్న చారిత్రాత్మక కర్మాగారాన్ని మూసివేయడం నగర ఆర్థిక చరిత్రకే కాకుండా అందులో పని చేస్తున్న ఉద్యోగులకు కూడా పెద్ద ఎదురుదెబ్బ. గత యేడాది మే నుంచి కంపెనీ ఇక్కడ ఉత్పత్తిని నిలిపి వేసింది.




## తన ఫేక్ విడియోలపై 'రాజన్' స్పందన

**న్యూఢిల్లీ, జూన్ 25:** రోజురోజుకూ సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్న ఈ సమయంలో మోసాలు కూడా అదే స్థాయిలో పెరిగిపోతున్నాయి. ఇన్వెస్ట్‌మెంట్ సలహాల పేరిట ఈ తరహా నకిలీ విడియోల ద్వారా పెట్టుబడిదారులను పలువురు మోసగాళ్లు నట్టేట ముంచుతున్నారు. రిజర్వ్ బ్యాంకుఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ గతంలో సేవలందించారు. ప్రస్తుతం యూనివర్సిటీ ఆఫ్ చికాగో బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆయన పేరిట నకిలీ విడియోలను క్రియేట్ చేసి పెట్టుబడి సలహాలు ఇచ్చినట్లు తప్పుగా పేర్కొంటున్నట్లు రాజన్ వెల్లడించారు. అవి అనేక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో చెలామణి అవుతున్నాయన్నారు. ఈ మేరకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించినట్లు నివేదికలు వెలువడ్డాయి. తాను ఎప్పుడూ ప్రజలకు పెట్టుబడి సలహాలు ఇవ్వనని, వ్యక్తిగతస్టాక్స్‌ను ప్రచారం చేయలేదని రాజన్ తెలిపారు. ప్రతివ్యక్తికి వారిస్వంత ఆర్థిక అవసరాలు, రిస్క్ ఆకలి ఉన్నాయన్నారాయన. అయినప్పటికీ, కొన్ని ఫేక్ విడియోలు హల్‌చల్ చేస్తున్నట్లు తన లింక్డ్ఇన్ పోస్ట్‌లో వెల్లడించారు. అవి నకిలీవని, ఇందుకు పాల్పడిన వారిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని చూస్తున్నట్లు చెప్పారు. 'పెట్టుబడిదారులు వ్యక్తిగత స్టాక్‌లు, స్టాక్ ఆప్షన్‌లను కొనుగోలు చేయడం కంటే బ్యాంకు డిపాజిట్లు, బాండ్‌లు, మ్యూచువల్ ఫండ్స్ ద్వారా వైవిధ్యభరితమైన పోర్ట్ ఫోలియోలను కలిగి ఉండడం ఉత్తమం.



## వాణిజ్యం

## పెరగనున్న యాక్సెంచర్ లాభాలు!

**ముంబై, జూన్ 25:** యాక్సెంచర్ ఐర్లాండ్‌లోని డబ్లిన్ ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న గ్లోబల్ ఐటి సేవల సంస్థ. కంపెనీ తాజాగా తన మూడో త్రైమాసిక కోసం సూచనను ప్రచురించింది. ఈ అంచనాలు రాబోయే త్రైమాసికాల్లో భారతీయ ఐటి సేవల పరిశ్రమకు సంబంధించిన వ్యాపార అవకాశాలపై ముందస్తు పరిశీలనను అందిస్తాయి. ప్రస్తుతం యాక్సెంచర్ ఫలితాలు ఆశాజనకంగా ఉండడం ఐటి కంపెనీల షేర్లపై ఇన్వెస్టర్లకు నమ్మకాన్ని పెంచుతున్నాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఇండియన్ ఐటి కంపెనీల వ్యాపారంలో 90-95శాతం విదేశాల్లోనే జరుగుతున్నాయి. అందువల్ల వ్యాపార పోకడలకు సంబంధించిన అవగాహన పొందడానికి యాక్సెంచర్ రిపోర్ట్ పనికొస్తుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే యాక్సెంచర్ భారత దేశంలోని టాప్ పెర్ఫార్మింగ్ ఐటి దిగ్గజాల్లో ఒకటిగా ఉంది. యాక్సెంచర్ తన మూడవ త్రైమాసిక పనితీరు అంచనాలను విడుదల చేసింది. ఈ క్రమంలో సంస్థ మేనేజ్డ్ సర్వీసెస్ విభాగం బాగా పనిచేస్తుందని ప్రకటించింది. వాస్తవానికి భారతీయ ఐటి కంపెనీలకు కూడా ఈ విభాగం ప్రధాన బలం. మూడవ త్రైమాసికంలో యాక్సెంచర్ మేనేజ్డ్ సేవల ఆదాయం 2 శాతం పెరిగి 8.01 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని అంచనా వేయబడింది. ఇదే క్రమంలో పెద్ద డీల్స్ పొందేందుకు అగ్ర టెక్ కంపెనీల మధ్య కొనసాగుతున్న పోరు కారణంగా పోటీలో మధ్యతరగతి ఐటి కంపెనీలు నష్టపోవచ్చని మార్కెట్ నిపుణులు అంటున్నారు. యాక్సెంచర్ 2024 ఆర్థిక సంవత్సరానికి తన ఆదాయ అంచనాలను తగ్గించింది. ముందుగా 1-3 శాతం వృద్ధిని అంచనా వేయగా, దానిని ప్రస్తుతం 1.5-2.5శాతానికి సవరించింది. గత సంవత్సరంతో పోలిస్తే త్రైమాసికంలో యాక్సెంచర్ ఆదాయం ఒకశాతం తగ్గి16.5 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని అంచనా వేస్తోంది. కంపెనీ వర్క్‌ఫోర్స్‌లో దాదాపు 55 వేల మంది నైపుణ్యం కలిగిన డేటాఅండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిపుణులు ఉన్నారని సిఇఒ జూలీ స్వీట్ వెల్లడించారు.




## అమర రాజా షేర్ల ర్యాలీ

**ముంబై, జూన్ 25:** అమర రాజా షేర్లు స్టాక్ మార్కెట్లలో దూసుకుపోతున్నాయి. ఈక్రమంలో మంగళవారం ఇంట్రాడేలో అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ షేర్లు 19శాతం పెరిగి రూ.1,655.20మార్కును అందుకున్నాయి. దీంతో మంగళవారం స్టాక్ కొత్త గరిష్టాలకు చేరింది. అయితే దీనికి కంపెనీ కుదుర్చుకున్న పెద్ద డీల్ కారణంగా తెలుస్తోంది. అమర రాజా తన పూర్తి యాజమాన్యంలోని సంస్థ అమర రాజా అడ్వాన్స్‌డ్ సెల్ టెక్నా లజీస్ ప్రైవేట్ లిమిటెడ్ లిథియం-అయాన్ సెల్స్ టెక్నాలజీ కోసం జిఐబి ఎనర్జీ ఎక్స్ స్లోవేకియాతో లైసెన్సింగ్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు వెల్లడైంది. అమరరాజా ఒప్పందం ప్రకారం ప్రపంచ స్థాయి ఎల్‌ఎఫ్‌పి సెల్స్ తయారు చేయడంలో సహాయపడుతుందని కంపెనీ వెల్లడించింది. గత ఆరు ట్రేడింగ్ సెషన్లలో ఐదింటిలో స్టాక్ లాభపడింది. 2014 తర్వాత అమర రాజాకి ఇది అత్యుత్తమ క్యాలెండర్ ఇయర్ పనితీరుగా నిలిచింది. ఒప్పందంలో భాగంగా జిఐబి ఎనర్జీ ఎక్స్ లిథియం-అయాన్ కణాల కోసం గోషన్ ప్రపంచ స్థాయి ఎల్‌ఎఫ్‌పి సాంకేతికతను అమర రాజా సంస్థకు లైసెన్స్ చేస్తుంది. లైసెన్సింగ్ పరిధిలో సెల్ టెక్నాలజీ ఐపికి యాక్సెస్, న్యూ ఏజ్ సాంకేతికతలకు అనుగుణంగా గిగాఫ్యాక్టరీ సౌకర్యాలను ఏర్పాటుచేయడంలో మద్దతు వంటి అంశాలు ఉన్నాయి. అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ షేర్లలో కేవలం 6 నెలల్లోనే ఇన్వెస్టర్ల సొమ్మును రెండింతలు చేసింది.

AMARA RAJA
Gotta be a better way

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.